శ్రీ

# కన్యకాపరమేశ్వరీవిలాసము.

ఇది

గోదావరిజిల్లా, కాకినాడ పిఠాపురం రాజాగారి కాలేజిలో టీచరగు

లేటు కాళ్లకూరి - సాంబశివరావుగారిచే

రచియింపఁబడి

రాజమండ్రి బుక్కుసెల్లరు

కర్రా అచ్చయ్య & సన్సు వారిచే

ప్రచురింపఁబడెను.

రెండవకూర్పు 1,000 కాపీలు.

కాకినాడ:

సు కో., ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.

1920.

 [వెల రు. 1-0-0.

# పీఠిక.

విబుధులారా! ఈదేవిచరిత్ర వైశ్యపురాణమునం దిమిడి యున్నది. గాని సర్వజనులకు సులభముగఁ దన్మాహాత్మ్యము తెలియునటుల లేదు. ఈసంగతి గ్రహించియే డిస్ట్రిక్టుమునసబుగానుండి పించను దీసికొన్న లేటు ఆత్మకూరి లక్ష్మీనరసింహ దీక్షితులుగా రిద్దేవియుదంతంబును దృశ్యప్రబంధముగ రచియించినఁ బండితపామరుల కవితానందంబు సంధిల్లునని యెంచి కాకినాడలో పీ. ఆర్. కాలేజీ యుపాధ్యాయులగు లేటు కాళకూరి సాంబశివరావుగారిని ప్రేరేపించినకతంబున యీగ్రంథరచనకుఁ దొడంగి రచియించినారు. గ్రంథమును గ్రంథకర్తగారు శ్రీకన్యకాపరమేశ్వరికి కృతినొసంగినారు. దశవిధరూపకముల నీయితివృత్తానుక్రమణిక కొంచెమించుమించుగఁ బ్రకరణమును బోలిన కారణంబున సాధ్యమగునంతవఱకు లక్షణమునే యనుసరించినారు. ఇటీవలఁ జెన్నపురియందుఁగల శ్రీకన్యకాపరమేశ్వరీ దేవస్థాన పరిపాలనాసంఘమువార లాదేవియందుఁగల భక్తివిశ్వాసములచేఁ దద్దేవీద్రవ్యమూలముగ మొదటికూర్పు నచ్చొత్తించి యశంబుగాంచిరి. ఇద్దేవిని వైశ్యకులజు లనవరతముఁ గసుభక్తితాత్పర్యములచే భజింపుచుందురనుటకు నద్దేవియు వారిపై నవారితముగఁ గృప వెదఁజల్లుచుండుననుటకు వైశ్యకులమునందు సర్వసామాన్యముగ మనకు గోచరమగు నైశ్వర్యమేసాక్షి. అట్టిదేవియందు వారికి భక్తితాత్పర్యము లుండకపోవునా? ఆమెయిచ్చిన శాపకారణంబునఁ గొందఱికిమాత్రమీయారోగ్యతలభింపక వేదబాహ్యులై, మత్స్యభుక్కులై, భేరీగండేత్యాదిభిన్న

శాఖల న్యూనతరగౌరవంబుఁ గాంచిరి. రసభరితకావ్య పరిశీలనాచణు లగు బుధప్రవరులకీకావ్యగుణాగుణ విమర్శనము గ్రంథకర్తగారిచే వదలివేయబడినది. మార్పులు వలయుచోట్ల సుగుణాగ్రగణ్యులు దయతోఁ దెల్పినఁ గృతజ్ఞతాపూర్వకముగా మూడవకూర్పునందు సవరించుకొనుచున్నాఁడను. యీగ్రంథముయొక్క సంపూర్ణమైన శాశ్వత హక్కును లేటు కాళకూరి సాంబశివరావుగారి భార్య వెంకటరత్నమ్మ గారివలన క్రియరూపకమున మేము పొందినాము.

కర్రా అచ్చయ్య అండ్ సన్సు,
బుక్కుసెల్లర్సు, రాజమండ్రి.

# ఈ రూపకమునవచ్చు పాత్రములు.

సూత్రధారుఁడు.

నటి.

సుమతి.
సుబుద్ధి. } తపస్సు చేసిన వైశ్యులు.
సుశీలుఁడు,
సునీతి.

బ్రహ్మ
శివుఁడు
ఇంద్రుఁడు } దేవతలు.
కుబేరుఁడు
యముఁడు

వశిష్ఠుఁడు
నారదుఁడు } ఋషులు.
శాలంకాయనుఁడు

ఋషికుమారుఁడు

విశ్వకర్మ-దేవశిల్పి.

భాస్కరాచార్యులు-వైశ్యగురువు

సూరావధానులు } వైదికులు.
అగ్నిహోత్రశాస్త్రి

సోమకాంతుఁడు-కైలాసవాసుఁడగు పెద్దసెట్టి.

చిత్రకంఠుఁడు-కైలాసవాసుఁడగు గంధర్వరాజు.

కుసుమసెట్టి-(సోమకాంతుఁడు)-పెద్దసెట్టి.

విరూపాక్షసెట్టి-పెద్దసెట్టికొడుకు.

వరదసెట్టి
సమాధిసెట్టి
గంగిసెట్టి } పెద్దసెట్టి బంధుమిత్రవర్గము
సోమిసెట్టి
వీరిసెట్టి
వైశ్యబాలురు.

విష్ణువర్ధనమహారాజు-(చిత్రకంఠుఁడు) రాజమహేంద్రవరము నేలెడు రాజు.

మంత్రి.

వైద్యాధ్యక్షుఁడు

భీమయ్య<br>
రామయ్య } సాకర్లు.

శచి-ఇంద్రుని సతి

ఊర్వశి-దేవవారాంగన.

సుశీల-సోమకాంతుని భార్య

వాసవాంబ-సోమకాంతుని కూతురు

కుసుమాంబ-(సుశీల) కుసుమసెట్టి భార్య

కన్యకాంబ-(వాసవాంబ) కుసుమసెట్టి కూతురు

ఇందువదన<br>
చంద్రవదన } కన్యకాంబ చెలికత్తెలు.<br>
కళావతి

సాకర్లు మొదలగువారు.

ఈ నాటకమునందుఁ జూపింపవలసిన ముఖ్యమగు

## సీన్సు (Scenes)

1 నైమిశారణ్యము.<br>
2 ఋషివాటిక.<br>
3 ఊర్వశి నృత్యము-గానము.<br>
4 కైలాసము.<br>
5 బ్రహ్మలోకము.<br>
6 ఇంద్రలోకము.<br>
7 పెనుగొండ.<br>
8 ఉద్యానవనము-వనవిహారము.<br>
9 శివాలయము.<br>
10 కన్యకాంబ నిజరూపముఁ దాల్చుట.<br>
11 అగ్నిగుండము.<br>
12 ఆకాశగమనము.<br>
13 అమ్మవారిగుడి.

శ్రీరస్తు.

# శ్రీకన్యకా పరమేశ్వరీ విలాసము.

## ప్రథమాంకము.

### నాంది.

సీ. శ్రీ మీఱునేదేవి త్రిగుణాత్మకాది శక్త్యపరావతారమై యలరెభువిని
వైశ్యాన్వవాయ సత్ప్రకటభక్తనిధానమై యొప్పెవిధరణివెలసె
నేదేవిలోకోత్తరేద్య పవిత్రచారిత్ర ఘనలతాలవిత్రమయ్యె
నాశ్రితనుజనభక్తాభీష్ట దాత్రియై చెలువొందు నేదేవి పెన్నపురిని

తే. శాశ్వతమహాప్రతిష్ఠ నే విశ్వరూప
పొందఁగన్నార్యావర్తమందనేక
మాన్యపురముల నట్టి శ్రీకన్యకాంబ
సిరులనొసఁగుచు మిమ్ము రక్షించుఁగాఁత.

[నాంద్యంతమున.]

సూత్ర—నటీ! మనమిచ్చోటఁ గూడియుండుటకుఁ గారణమారసితివా?

నటి—ఆర్యపుత్రా! మీరప్పుడప్పుడపూర్వరూపకంబులఁబ్రదర్శింపనిటఁగూడి యుండుటఁగలదు. అదేకారణముఁగానోపు?

సూత్ర—చక్కఁగా నాలోచించితివి. బుద్ధిమంతులు సమయమునుబట్టి సందర్భముల గ్రహించెదరు.

నటి—నీబుద్ధినైశిత్యంబవేద్యంబు. నీయుద్యమంబునకు నామనంబు కరంబు రంజిల్లెడు. విద్వాంసుండవగు నీవిద్యావ్యాసంగంబువలన సభ్యులకును గడుజ్ఞానంబొదవు ననుటకు సంశయంబులేదు.

సూత్ర—'విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమం। నహివంధ్యా విజానాతి గుర్వీంప్రసవవేదనామ్' అన్నట్లు విద్వాంసులగువారికే విద్వద్విశేషంబులు గరతలామలకంబు

లుగఁ దేటపడును గాని విద్యాగంధం బెఱుంగని మూఢమానవులకుఁ దెలియవుఁగదా తెలియకున్న నూరకుందురా ?

**నటి**—తెలియని వారూరకుండ కేమిసేయఁగలరు ?

**సూత్రి**—"మౌనమే భూషణము మూఢమానవుల" కన్నట్లూరకుండుటయుఁ దెలివిగల వారి లక్షణమే. అట్లుగాక తమ కించిద్జ్ఞానంబు నుపయోగించి గ్రంథంబుల నన్వేషింప యోజింతురు.

గీ. గంధ చందనములు మేనఁగట్టియున్న
నగరుపన్నీరు లెంతయు నలమికొన్న
వ్రణముగ్గినతావునే పరఁగ మక్షి
కంబు వెదకును గాదె యాకాంక్ష సేసి.

**నటి**—ఆర్యసుతా ! నీవనుడివినది నిజమే. అట్టివారికి మనోవిశ్రాంతియుండునా ?

**సూత్రి**—నటీ! ఉండనేరదు.

గీ. జరుగుమోదము సువిచారజనులకు, గుపి
చారులకుఁగల్గువేదన చాల, విష్ణు
వర్ధనాభిఖ్యబాహుజాన్వయుఁడు గన్య
కాంబఁ బెండిలిగాఁగోరి యాగడువడఁడె.

అట్టివారుఁగాక యియ్యెడఁగూడియున్న వారందఱు బహుసరసులు. విద్యా పారగులుసుమా.

**నటి**—వేలగు.

గీ. షట్పదంబులు వ్రాలుఁ బుష్పంబుమీఁద
మధువుఁగ్రోలంగమోదమున, మక్షికములు
సేరనేర్చునె? సరములఁ జేరు రాజ
హంసనిచయంబుఁ గాదె సుధాంశుమూర్తి.

**సూత్ర**—నటీ! నా యుద్యమంబున కొక్కించుకఁ దోడ్పడియెదె?

**నటి**—ఏమి మీయుద్యమము?

**సూత్రి**—నీవు నిజముగ నెఱుఁగనేరవెఱుఁగవా? శ్రీ కన్యకాపరమేశ్వరీ విలాసమను ప్రకరణమును బ్రదర్శింపనుంటి.

**నటి**—ఇది యపూర్వమైనదే. బహుసంతసంబయ్యె. కన్యకాపరమేశ్వరి వైశ్యులకుల దేవతయనుట మాత్రి మెఱుంగుదును గాని యద్దేవీ యుదంతంబు సాద్యంతంబు నెఱుంగ.

అఘౌఘారణ్య కుఠారంబును బుణ్యాలవాలంబును దైన్యలతాలవిత్రంబును లక్ష్మీప్రదంబు నైహికాముష్మిక సాధనంబును బౌనఃపున్యజన్మరాహిత్యకారణంబునగు నీవిచిత్రచారిత్రంబు నీను దాఁక నామనంబత్యాతురతం జెందెడిసరే గానియీచెన్నపురంగల కన్యకాంబాలయ మిట్టి యపూర్వపరిఖ్యాతి గన్నదెట్లయ్యె?

సూత్ర—నటీ! మంచిప్రశ్న చేసితివి. ఇట్టిసంవత్సరమున వర్షీయులయు పునరుద్ధారకుల స్మరింపకున్న మిగులఁ గృతఘ్నుఁడ నౌదును. అందువలనఁ గ్రొత్తదు వృజినంబును జెందకుండ సమయమునకు స్మరణకుఁ దెచ్చి పుణ్యముగట్టుకొన్న నీబుద్ధి గడుఁ బ్రశంసనీయము. సతీమణీ! ఇద్దేవ్యాలయమునీ చెన్నపురీనివాసులును వైశ్యాన్వయ శిఖామణులును సకలకలావిశారదులును దైవబ్రాహ్మణభక్తధురంధరులును శ్రీ కన్యకాపరమేశ్వరీ చరణకమల సేవాపరతంత్రులునుదిగంతవిశ్రాంత కీర్తియుక్తులునగు శ్రీ వసుమర్తి కృష్ణస్వామి శ్రేష్ఠిప్రముఖ ఋషివర్య సంఖ్యాక వైశ్యకుల ప్రదీపకు లొకసంఘముగఁగూడి పరిపాలనము సేయ నారంభించిరి.

నటి—అంతేనా వారుసేసినపని?

సూత్ర—వారద్దేవీవిషయమై యొనర్చిన పని పడినవ్యయప్రయాసములవాఙ్మనసగోచరంబులు. ఎంతని నేనిప్పుడె వాక్రువ్వఁగల్గుదు. మూలధనంబు వలయునంత సేకరించినిత్యనైమిత్తికోత్సవములకుఁ గొరంతయుఁగొఱంతయుఁ గాకుండునట్లు శాశ్వతమైన యేర్పాట్లు సేసిరి.

నటి—ఆహా! ఏమి వీరిపుణ్యము. ఏమి వీరిభాగ్యము.

సూత్రి—నటీ! వీరొనరించిన పనులన్నియుఁ జెప్పిన నెంతసంతసముపడుదువో. అద్దేవికై వీరేర్పాటుచేసిన మూలధనంబుపైవచ్చువృద్ధి తద్దేవీకైంకర్యోత్సవాదులకు వినియోగపడ నపరిమితముగ నిలువయగుచున్నది.

నటి—అంతసొమ్ముసంపాదించిరేమి? ఆసొమ్మెట్లు వినియోగపఱచెదరో!

సూత్ర—ఆద్రవ్యముతో జనోపయోగములకు ఘనసత్కార్యంబు లనేకములు సేయుచున్నారు.

నటి—ఆహా! ఏమి వీరిపారమార్థికత. అందువలననే దేవద్రవ్యము సజ్జనుల కడనుంచుమని పెద్దలందురు.

ఉ. స్వామిధనంబునేసెదరు స్వార్జితవిత్తచయంబు నుత్తముల్
స్వామికినీరు స్వామిదరవంతయు ముట్టరు భీతిమద్ధ్యముల్

స్వామిధనంబు మిచ్చిలెదు వారధముల్ దలపంగవృద్ధికై
స్వామిధనంబు నుత్తముల వద్దను దాఁచఁగ మేలుగల్గెడిన్.

సూత్ర—నటీ! నీవన్నట్లు వీరుత్తములే యౌదురు. స్వార్జితవిత్తంబును దేవీకైంకర్యముల కపారముగ వినియోగపఱచుచుందురు. అంతియగాక బహుజనోపయోగిసత్కార్యములను సదుద్దేశ్యముతో భగవదర్పితముగఁజేసి లోకైకవిఖ్యాతిఁగాంచిరి.

నటి—దేవీధనం బెట్టితర సత్కార్యములకు వినియోగించు చుందురు ?

సూత్ర—నటీ! ఈ దేవీధనము కైంకర్యోత్సవములకును దేవీ నవరాత్రిదిక మహా పుణ్య దినంబుల సహో రాత్రాన్న దాన ధనదానాది క్రియలకే గాక సర్వజనోప యోగియగు నాయుర్వేద వైద్యశాల నొండు చెన్నపురిని స్థాపించి రుజాపీడితా సంఖ్యాక దీన జనావన సత్కార్యంబు సల్పు చున్నారు.

నటి—వీరిజన్మములు పవిత్రములయ్యె. వృజినతూలౌఘములు వీరి నామస్మరణా నిలంబునఁ బటాపంచలైపోవు.

సూత్ర—అంతేగాదు పూర్వాణభాషా ప్రాముఖ్యతచే నానాటికంతరించుచున్న గీర్వాణభాషను వేదవిద్యలను మఱల దృఢ పఱుప నెంచి చెన్నపురి నొక వేదపాఠశాలను స్థాపించి తద్విద్యాభ్యాసోల్లాస నిఖిల దేశాగత ద్విజ బాలక నికర పోషణార్థ మన్న పానీయ సత్రశాలాదికములను నిర్మించిరి. పండిత కవీశ్వర సత్కారంబులకు నేతాదృశానేక లోకోత్తర పుణ్యకార్యములందుఁ దద్దేవీ ధనంబుఁ బాత్ర మెఱింగి సద్వినియోగంబుసేయుచుఁ జెన్నపట్టణమున నెలకొన్న శ్రీకన్యకాపరమేశ్వరీ ప్రసిద్ధి దిగంత విశ్రాంతంబగు నట్లు చేయుట యే గాక తాము నఖండ యశంబుఁ గాంచిరి.

నటి—ఈసంఘమువారు లోకోత్తరవృత్తముగల మనుజులట్లున్నారు.

సూత్ర—ఏల నట్లంటిరి ?

నటి—సర్వజనోప యుక్త కార్యములని చెప్పెడి సర్వకార్యముల విషయమై యేదైన నొండు స్వప్రయోజన పరత్వంబు లేక కేవలము జనులకై దైవమునకై పాటు పడు వారరుదుగదా! కేవలము పారమార్థికము నుద్దేశించియే సదా పాటుపడు మహాపుణ్య భాగులగు నీ దేవీకార్య నిర్వాహక సంఘమువారు లోకోత్తరవృత్తముగలవారు గారా ?

సూత్ర—నిజమే. ఆసంఘమువారి సనిశంబును శ్రీ కన్యకా పరమేశ్వరి యాయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్ర ధన కనకవస్తువాహన సమృద్ధులను నిరంతర నిజ సేవా

పర తంత్రితయు నైన బ్రాహ్మణభక్తియుఁ గవి జనాశీర్వచనంబున నొసంగి
యనిశంబు రక్షించుఁ గాఁత.

నటి—మీరా సంఘమువారి సుగుణ గణశ్లాఘనముతో నై మఱచి వచ్చిన పని
మఱచి పోతిరని తలంతు నిజమేనా ?

సూత్రి—నిజమే.

గీ. ఐహికంబగు వ్యాపారమందుఁ గోఁత
గల్గి బ్రహ్మను వేఁడఁగాఁ గరుణ తోడఁ
దగిన వెరవును జూప సంతసము నొంది
మైమఱచు వైశ్యులట్లు నేమఱితిసఖియ.

నటి—సరేగాని దీనిరచించిన కవీశ్వరు లెవ్వరు ?

సూత్రి—సీ. సర్వశాస్త్రాగమ సార సంవేది యాచిన యచ్చనాఖ్యుఁడే ఘనునితాత
యాంధ్రగీర్వాణ భాషా ఖండపాండిత్య ధృతి భోగరాట్కవి యెవనితండ్రి
యఖిల సద్గుణ కదంబాలంబ పాపాంబ సాధ్వీమ తల్లియే సచివు తల్లి
పరమ పాతివ్రత్య భరిత వేంకటరత్నమాంబ శ్రీరత్నమేయనఘుపత్ని
రమ్యగుణధామ వేంకయ రామహనుమ
చ్ఛాస్త్రితాఖ్యులు ముగ్గురే విమలు తమ్ము
లట్టి కాశ్యపగోత్ర న్యవాయజుఁడు సుకృతి
సాంబశివరాయకవి దీని సవిరచించె.

వ. వెనుకజరిగిన బొబ్బిలి యుద్ధకథను సమవాకారంబుగ నొనర్చిన కవియు
నీతండె సుమా.

నటి—బహు సంతసంబయ్యె. ఇప్పు డే నొనర్పవలసిన దేమి ?

సూత్రి—నటీ! వసంతర్తు వర్ణనం బొనర్చి సభ్యుల నానంద కందళిత హృదయారవిం
దులనుగ నొనర్పుము ?

నటి—అట్లనే యొనర్తును.

ఉ. పూవు లతావి నాసికకుఁ బూర్ణసుఖంబు నొసంగ నెల్లెడం
దీవెలు మాఁకులం జివురు దేరొ్కని కన్నుల పండువై తగం
బావన మందమారుతముఁబర్వి శరీరముఁ జల్లఁజేయ ది
వ్యావృత కోకిల స్వరము లానుని వీనుల విందొనర్చెడిన్.

సూత్రి—నీ గానామృతము సభ్యుల వీనుల విం దొనర్చినది.

నటి—ఎట్లు గ్రహించితివి?

సూత్రి—గీ. నీదు మృదుగానమున కెంతొ నెమ్మనముల
నలరి మోములు వికసింపఁ దలలనూచు
క్రమము గను మింతి నాగస్వరంబు చేఁ
బడగలను విప్పియాడు సర్పంబులట్లు.

నటి—సరే. ఆవచ్చువా రెవ్వరో!

సూత్రి—వారు వైశ్యులవలెనున్నారు. తపః కాంక్షచే నరణ్యంబుల కేగుచున్నట్లున్నది. వారిప్రయత్నం బవిఘ్నము నగుఁగాక. పద.

(నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

శ్రీరస్తు.

# శ్రీ కన్యకాపరమేశ్వరీవిలాసము.

## ప్రథమాంకము.

రంగము:—నైమిశారణ్యము.

[సుమతి, సుబుద్ధి, సుశీలుఁడు అను వైశ్యులు ప్రవేశించుచున్నారు.]

సుమతి—అహో! మనవాంఛితంబు సమకూరెఁగదా. భారతీనాథుండు మంచిసాధనంబు సమకూర్చె.

సుబుద్ధి—సంసారబాధా పీడితులమగుమనకు జలజసంభవు వాక్యంబు లమృతసారంబులై కనవచ్చినవి. ఇచ్చటి మునులనువేడి వారియనుగ్రహంబువడసి తపం బొనరింపవలసియున్నది. వారెవ్వరిందుఁ గాన్పింపరు. కారణంబేమో!

సుశీలు—అల్లనియెడ వేమి? చెవియొగ్గి వినుము.

చ. సమిధలఁ జాలఁ దెమ్మనుచు సారెకుశిష్యుల నాజ్ఞవెట్టు సం
యమినుడువుల్ వినంబడెడి నర్యకులాంచిత జన్మలార! య
జ్ఞమహిత వేదవాక్కులవె వాఙ్ఞిరిగా శ్రితమయ్యెడి న్మహా
స్త్వములను కాంతులీన ఋషివర్యుల దర్శన మింక నౌఁగావే.

సుమతి—(శ్రవణమభినయించుచు) సుశీలుఁడా! నీవు చెప్పినది నిజము. ఇది ఋషివాటికయే.

గీ. ఎచటఁ జూచిన శతపత్రనిచయయోగ్య
సరసులెటఁ జూడ ఫలపుష్పజాలమహిత
భూరుహంబులు కుశలేఖ పోతములును
గనులపండువు సేయును గడువయస్య.

సుబుద్ధి—చ. తప మొనరించి శంభుని సదాశివుఁ బ్రీతునిఁ జేసి యంగము
దపచితి లేని వాసమునసంచిత నావేలితివ్వఁ జేరి న
ల్లపరమితానుమోదమెడ నంకురితంబగు మిత్రులార! యీ
తపసులకానసంబుఁగనఁ దద్దయుఁ హృద్యము చోద్యమయ్యెడిన్.

(నలుదిక్కులుఁ బరికించి) చూచితిరా?

గీ. మేదురంబుగఁబూతిని మేననలమి
పుట్టగోచియుఁ జందెంబు మొదముమీఱఁ
దాల్చిపూసజ్జచేత నందంబుగొల్పఁ
బరుగిడుచు నిట్లువచ్చునాపటువెవండొ.

సుశీల—ఋషికుమారుఁడు సుమీ. ఋషులజాడ నీవడుగు నడుగుదము.

(మునిపుత్త్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

వైశ్యులు—దండము మునికుమారా!
ఋషి—నారాయణ నారాయణ.
సుబుద్ధి—మునికుమారా! మీయాశ్రమం బెచ్చట నున్నది?
ఋషి—ఈ యెడకనతిదూరంబున. మీ రెందుల కిందులకు వచ్చితిరి?
వైశ్యులు—తపోనిధీ! మే మయోధ్యనుండు జడదారి ప్రోడలఁ జూడ వేడుకపడి వచ్చినారము. వా రిందుల కెప్పుడు వత్తురు?
ఋషి—నైమిశారణ్యవాసులగు సన్న్యాసు లందఱీ వాటికనే యున్నారు. అచిరకాలంబున నిటకు స్నానార్థం బరుదేరఁ గలరు. జాగయ్యెడు. పోయివత్తును.
వైశ్యులు—చిత్తము ఋషివర్యా. (ఋషికుమారుఁ డేగుచున్నాఁడు.)
సుశీలుఁడు—శా. మార్గంబెంతయు గుల్మకంటక శిలా మాలాభియోగ్యంబునై
దుర్గమ్యం బగుటన్ శరీర మలసెన్ దుర్ధగ్తృష్ణాదులన్
భగ్నం బేమన కింకసద్గతిఁ గదా! వాచంయమివ్రాతమీ
మార్గంబందిఁక దృశ్యమౌ నటకు సంభావింపఁ గూర్చుందమా.
అందఱు—అట్లనే సేయుదము. (ఆసీనులగుచున్నారు.)

[శాలంకాయన ఋషి ప్రవేశించుచున్నాఁడు.]

వైశ్య—(లేచి యెదురేగి) దండము తాపసోత్తమా!
శాలం—నారాయణా.
వైశ్య—అయ్యా!

గీ. అధిక ధనరాశి నిరుపేద యందినట్లు
లమిత తృష్ణాతురుండు శీతాంబువులను
గనిన రీతిని మిముఁజూడ మునివరేణ్య
యుత్సరిత్ప్రతి మామనంబులు మునింగె.

శాలం.—మీరెవ్వరు? ఇటకు రాఁగతంబేమి? జటీంద్రులుండు నీ వాటవీబోఁట్లు మెలంగుటఁజూడ వారు కటకటం పడుదురు. ఓటమి వాటిల్లకుండ నెలకొని యేగుట వాటంబగు వారల కలుక పుట్టింపరాదు.

వైశ్యులు—సత్యవచస్కా! మామనవి చిత్తగింపుము.

చం. మునికులసార్వభౌమ! నీవు మూఁడవవ్వమునందు ఘాతము
మ్మనఘు సృజించి భూతలమునందొగి నిల్పెను గాని యింకధా
రుణీవసియింప నెమ్మనని రోఁతజనించిన వయ్య మాకు నీ
యనుపమ సత్యపాలితయ మాశ్రయ మార్గన మార్గమానిఁకన్.

శాలం—మీయుదంతం బించుక వినవనే కడు నాశ్చర్యంబు వొడమెడిని. ఆద్యంతంబు విన్నవింపుఁడు. (అని కూర్చుండుమన్నాఁడు.)

వైశ్యులు—మునివరా!

గీ. ధరణిఁ బుట్టి కలంచుము ధనము కొఱకుఁ
గడుప్రయాసంబులను బొంది కరము కుంది
సత్యమేదియుఁ బాపమే నిత్యవ్రతము
గాఁగ గడిపితిమయ్య మా కాలమెల్ల.

ఇంతియ గాక వృష్టిచె సత్యమార్గంబునకు దూరులమై యనేకవిధంబులఁ బరికించి చూడ మోక్షమార్గంబునకు సాటియగు దానిం గానక తుదకు బ్రహ్మకడ కేగితిమి.

శాలం—అబ్బా! కోమట్లకింత తెంపు గల్గినది! తర్వాత నేమైనది?

సుబుద్ధి—గీ. బ్రహ్మసల్పెను శిష్టుఁగూర్చి పరమ నిష్ఠఁ
దాల్చి యిందిరియజయము చేఁదపము సల్పి
వామదేవుని మెప్పించి వరము వడసి
సౌఖ్యమొందుఁడి యంచును సంయమీంద్ర.

ఆకతంబున నీతో తపంబు లనకఁ దపంబు సేయఁగోరి శ్రీములకు లోనై మీ సందర్శన కుతూహలాయత్తచిత్తులమై వచ్చి తుదకీ యెడ మిమ్ముఁ బొడఁగాంచితిమి.

గీ. కోర్కెలీడేర మనములఁ గూర్మిగదిరె
శ్రీములువాసెను బుణ్యముల్ పొడగనయ్యెఁ
బూర్వకర్మముల్ సత్ఫలంబుల నొసంగెఁ
ద్వత్పదాంభోజ దర్శనపాటవమున.

గాలం—వైశ్యులారా! మీయభీష్టంబీడేరు. బ్రహ్మవాక్కులమృషలగు నాకిహారవరంబున మీకుఁదపస్సిద్ధియగును. ఏలనన శంభుండబ్బులలింగఁడు. వేఁడినవారికేదైన నిచ్చుటకు వెనుకదీయఁడు. సకలచరాచరాధీశ్వరుండు నాదిమధ్యాంతరహితుండును, పార్వతీ సుమనఃకంజాత మధులిట్సంకాశుండును, భక్తజనభుజంగభుగంబు ముక్రప్రతీపుఁడునగు నావలిమలయుల్లుండు సల్లలితాంతరంగుండగుచుఁ గోరిన వరంబులఁదప్పకయిచ్చు. మీకుపదేశంబునిత్తు.

వైశ్యులు—మునీంద్రా! అదియె మాకుఁ గావలసినది.

ఋషి—మీయుపరితులగు కందమూలాదులచే బుభుక్షఁదీర్చుకొనుచు యోగిజనమానసరంగుండగు నాకాశోదరభూషణుఁడెదఁ దలంచుచు మోక్షంబు సాధింపవలె. కాంధాలాపంబులు గావుసుమా.

సుమతి—అట్లనేయొనర్తుము. మహాత్మా! మాతపోనిష్ఠాగరిష్ఠతఁ బరికింతువు గాఁక.

గాలం—మీరేగిస్నాతులైరండు. (ఏగుచున్నారు) (తనలో) వీరు తపంబొనర్చుటకు నిశ్చయమనన్యులై యున్నారు. ద్విజులేగాదనుపదేశార్హులే. ఏజాతివారైననేమి? దైవధ్యాన తత్పరులకేజాతీయాజాతి యననేల? దైవానుగ్రహంబున కందఱు సమానులే.

వైశ్య—(స్నానముచేసి వచ్చుచున్నారు.)

గాలం—(మంత్రంబుపదేశించుచున్నాఁడు.)

వైశ్య—మహాత్మా! మీకారుణ్యంబున మాకుఁ బుణ్యలోకంబులు లభింపనుండె.

గాలం—మీరుతపంబొనరింపుఁడు. నేనుంబోయివత్తు.

వైశ్య—మంచిది. మహానుభావా. (గాలంకాయనుఁడేగుచున్నాఁడు)

వైశ్యులచ్చటచ్చటఁగూర్చుండి తపంబొనర్చుచున్నారు.

[కుబేర సహితుఁడై శివుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

శివు—పుణ్యజనేశ్వరా!

గీ. కమలజాండంబు భీతిల్లుకారణం బ
వశ్యమిది నమ్ము భూమినీవైశ్యవితతి
యుగ్రతపమును నమఁగూర్చి యొనరఁజేయు
చెట్టులుండిరో చూడుమీయిటవయస్య.

కుబే—మహేశ్వరా! మనమీయరణ్యమున విహరింపఁదొడంగిన దాదిగా వేడిగాడ్పులు శరీరంబు నాకులపఱచినవి సుమా.

శివు—సఖా! నాకున్నట్లే పొడసూపినది. కారణమే నెఱింగియే వచ్చితిని.

కుబే—నిజముగ వీరు నిష్ఠుర తపోధ్యానంబున నున్నవారు.

శివు—ఈకోమటులకింత బ్రహ్మనిష్ఠ యెట్లుగలిగినది? నే నతికాలంబునఁ బ్రసన్నుండ నుగాని కతంబునఁ బంచాగ్నిమధ్యంబున నిరాహారులు నిర్జితేంద్రియులు నగుచు నతిఘోరతపం బాచరించుచుండుటం జేసి నిష్ఠురంబగు నగ్నివొడమిలోకాళిదాహంబుఁగావింప సమకట్టినది.

కుబే—నెచ్చెలీ! మీకుఁజేయరానిదద్ది? సకలలోకారాధ్యుండవు సమస్తభక్తాభీష్టదాయకుండవగు నీచేఁగానిదద్ది? నిన్నుఁబ్రార్థించినవారికి శుభంబులు కరతలామలకంబులుగావే. భక్తజనసులభుండవగు దేవమీవేయని చతుర్దశభువనములవారు ప్రత్యహంబును జేజేలువెట్టనిన్నెలుచుచున్నారని పల్కుట ముఖప్రీతిగాదు. ఇప్పట్టు నీయూరుజోత్తమ బ్రహ్మాగ్ని నెట్లయిన నడఁపవలెను.

శివు—వీరి మనోదార్ఢ్యంబించుక పరిశీలించి చలింపకున్న సఫలమనోరథులనుగ నొనర్చెద.

కుబే—అది బాగున్నది. నేను ముందేగి తద్వారకాంతా సంతానంబునిటకనుతు.

శివు—ఊర్వశినిటకనుపుము.

కుబే—అట్లనేసేతు. (పోవుచున్నాఁడు.)

శివు—దూరంబుననుండి వీరినిశ్చలత్వంబును బరికింతుఁగాక. (అట్లు చేయుచున్నాఁడు.)

[ఊర్వశి ప్రవేశించుచున్నది.]

ఊర్వశి—మహాప్రభూ! జగత్త్రాణతత్పరా! సదాశివా! భవత్సేవకురాలగునూర్వశీనామ దేవవారాంగన యిదె జోహారుగావించుచున్నది.

శివు—కల్యాణమస్తు,

ఊర్వ—జగధీశా! దేవరవారు నన్ను స్మరించిన కారణము సెలవిచ్చిన వెంటనే శిరసావహింతును.

శివు—సుందరీతిలకమా! నీ వేగియా చెంతఁ దపంబొనరించుచున్న వా[illegible] గల్పించిరమ్ము.

ఊర్వ—సర్వేశా! తమసెలవైన నదెంతపని. అఖండమహాతపోధనులగు నరనారాయణు ద్వ్యవతారపురుషులు, బ్రహ్మసృష్టినిధిక్కరించి ప్రతిసృష్టింజేసిత్రిశంకుమహారాజా

నకు స్వర్గంబుగల్పించిన మహామునీశ్వరుండగు విశ్వామిత్రాది ఋషివర్యులఁ దక్క నెవ్వారా? నా యెదుట వారి తపంబేమైనది? క్రోధావేశరూక్షవీక్షణ లేశంబుచే ననంఖ్యాకంబగు చరాచరసంయుక్త చతుర్దశమహాభువనంబుల భస్మీభూతంబు గావింపఁజాలిన యట్టివారి తపంబే నన్జూచిన తత్క్షణంబ భస్మసాత్మ్యంబై పోవ వీరన నెంత? వీరితపస్సన నెంతటిది? నా ప్రాగల్భ్యముం జెప్పుకోనేల? దేవరవారెఱుఁగనిదియేయునులేదు. 'ఇనుపకచ్చడాల్ గట్టుకొను మునిముచ్చులెల్లఁ దామరసనేత్రలింపులబందాలుగారె?' పురుషునిమనస్సు సెగపొంతవెన్నవలెశృంగారవతుల చెంతఁగరంగుట స్వభావసిద్ధము. ఇంతేటికి. నేనుపోయివత్తు.

శివుడు—పొమ్ము.

ఊర్వ—(పోయిశృంగార రసంబుప్పతిల్ల నాట్యంబును గానంబును గావించుచున్నది.) (తనలో) నన్నుఁజూచినలోకంబుల నేరైనవిరాళి నొందకుండరనిప్రతీతి. అందులకు భంగంబువాటిల్లె. కన్నెత్తిచూడనైనఁ జూడరు. గానంబునకువీనులొగ్గరు. ఇంతకువీరు పరమశివుకృపాపాత్రులుగాననే నాశక్తివమ్మైనది. నాప్రగల్భవాక్యంబులన్నియు మృషలైనవి. ఈపట్ల నాకుఁబరాభవంబు వాటిల్లినది. వీరిపుణ్యముబాగున్నది. నేనింతటితోమరలి యీవృత్తాంతంబు పార్వతీకాంతునితో నాంతంబుగాఁ జెప్పి నిజమార్గంబు పట్టిపోయెదనుగాక. (శివునిఁజేరుచున్నది.)

శివు—ఏమైనది? తపోవిఘ్నంబొనరింపఁ గల్గితివా?

ఊర్వ—మహాత్మా! వారిమీదయకుఁబాతుర్లఁ. నేననేకవిధంబుల జంత్రంబునగాత్రంబున వారికర్ణపుటంబులఁజేరి రొదపెట్టితినిగానినిష్ఫలంబయ్యె. వారినిశ్చలత్వంబ నిర్వాచ్యంబు. ఇదియసమాచారము.

శివు—ఇఁకనీవేగుము. (ఊర్వశినిష్క్రమించుచున్నది)

(మెల్లగఁదాపసులలోఁజేరుచున్నాఁడు.) (తనలో) వీరుగ్రతపోనిష్ఠాగరిష్ఠులైయున్నారు. వీరికిఁకఁబ్రత్యక్షంబయ్యెదఁగాక (వారిపైఁజేయిడిసరుచున్నాఁడు.)

వైశ్య—(కనులువిచ్చి చూచుచున్నారు.)

శివు—ఏశివుండ. మీతపంబునకు మెచ్చిమీయభీష్టంబు లొసంగవచ్చితి. ఇఁక మీ తపంబు చాలించిలెండు.

వైశ్య—లేచి పాదాక్రాంతులగుచున్నారు.

శివు—లేవనెత్తుచున్నాఁడు.

వైశ్య—స్తుతించుచున్నారు.

దండకము:— శ్రీమన్మహాదేవ, శ్రీశైలరాట్కన్యకోరస్థసకస్తూరికాగంధసారాది సద్వర్ణకాభోగ సాంద్రాలంబకోలంబ లీలాకృతేచ్ఛాసమాసక్త, హేరంబషాణ్మాతురాపత్య నైసర్గికోల్లాసమోహాగ రత్నాకరోన్మగ్న చేతోరవిందాభిరామా, హిమాహార్యశృంగాగ్ర సంజాత సన్మార్గధీసక్తులా మాధవీమృద్వికా నాగవల్లీత్రుటీ నామవల్లీసమాకీర్ణ పున్నాగగోనందినీపాటలాశోక మందారకుందాలచూతాది నానావిధానోకహస్కంధ శాఖాగ్రసంకూజితానేక కేకీపికక్రౌంచ శౌకాదినీశోభివాక్యక్త మాధుర్యగానామృతాస్వాద వానందసంతోషితస్వాంత, జూటాంతరాళాంతరాచ్ఛంచలాదభ్రభాగీరథీతుంగకల్లోల సంఘట్టనావిర్భవాంభఃకణాసార సంసక్తసచ్ఛీతలస్పర్శనవాసిత సంవాసితాశేషగౌరీ వృషస్యంతికా ఫాలభాగస్థఘర్మాంబువానిప్రభా సంచితోల్లాస, భృంగీశలాస్యక్రియామాధురీధుర్యనిక్వాణ సంపూరితాశేష హైమాద్రిరాట్గహ్వరవాసిత తారప్రతిధ్వాన శ్రావావరోధక్రియా సంచలత్పార్వతీ ప్రేమ యుగ్మాగ్రహాస్య సంభాషణాస్పష్ట గాఢప్రేరితామేయ గౌరీలతాంగీ పరిష్వంగసంజాత గాఢాతిమోహాంజితానందరూపా, మహాభైరవీ రాభ్రజంఝానిలా, భక్తసంమోహసచ్చింతనా సస్యసంవృద్ధికృద్వారివాహా, భవానీ కుచోద్దిష్టపాషిష్ఠ మానుష్యకార్దఘోరాఘగాఢాంధకారచ్ఛటాచ్ఛేదన ప్రక్రియాదక్ష సంపూర్ణచంద్రా, బృహద్భానుశుభ్రాంశుమార్తండ నేత్రా, త్రిశూలాయుధైశాన్యక భ్రాజితాఖండదోఃకాండ, జంభారికుంభీంద్ర దంభోళిధారాగ్ర్యతారాహిరాట్సార కుందేందుహాసాణకల్హార హైమాద్రి డిండీరహీరాభ్రగంగాఝరీ చంద్రికాక్షీరవారాశి కంఠీరవేంద్రాభ్ర సంకాశ దేహా, విరాజన్మునీంద్రాది హృద్వేశ్మసంవాస, సత్ఫాలనేత్రాగ్ని సంఘాత భస్మీకృతానేకరక్షఃపురానీక, నుశ్చింతకారణ్యదావానలా, శేలిహానేకభూషా, మునీంద్రాదివేషా, మహాదీనపోషాపరంధామ, లోకాభిరామా, జగన్మాన్యసంపూజ్యనామా హృతారీనకామా, కృపంజూడుమా హేశ్వరా, మందరాగంబురాగంబుతోఁ గవ్వముగ్ మారుతాశినునిన్ రజ్జుగాఁజేసి క్షీరాబ్ధిలోనుండి త్రచ్చంగ లోకాళి దాహంబుగావించుహాలాహలంబుద్భవింపంగ గంఠంబునందాల్చి దేవాసురానీకముం బ్రోవవా, బాణరాట్త్రించరాధీశుఁబ్రోవంగ నైకుంఠుతోఁబోరి తద్దైత్యవాసాంగణంబుకు శూలివై కావవద్దింపవా సత్కృపాలోకహారిణ నిన్నేమదిన్నమ్మి యీ యువ్వండు సద్భక్తితో నొక్కటింగొంచు రెంటిండగంబూని మూఁడింట నాల్గింటి వశ్యంబులంజేసి యైదింటి నిర్జించి యారింటినింగెల్చి నిన్గొల్చువాఁడన్న నీ క్షేమకష్టంబు సత్కార్యముష్టుండు రాగాదిముక్తుండు సన్మార్గహర్తుండు మేమోభవానీ ప్రియా నైశ్వర్యగోత్రంబునంబుట్టి నిర్వ్యాకులన్ సేయుము వ్యాళము మాబాధలన్ మాన్పి మాకోర్కె లీడేరఁగాఁజూడు మోనాథనిన్ జూడ

గాఁ బాడఁగాఁ వేఁడఁగాఁగల్గె నేజన్మమం దెట్టియాగంబులో యెట్టిదానంబులో యె ట్టికర్మంబులో చేసియున్నామిఁక నీ శల్యమాత్రావశిష్టంబులేయయ్యె దేహంబులెల్లన్ని నుశ్వేఁడఁ గారుణ్యభావంబునూపించి తండ్రీ! భవద్వాసకైలాసవాసంబు మాకీయవే! పుణ్యమూర్తీ జగన్మాన్యవిఖ్యాతచారిత్ర కాల్యాణగాత్రా కృతావాసకైలాసగోత్రా భవాంబోధిసద్యానపాత్రా నమస్తే నమస్తే నమస్తే నమః॥

శివు—వైశ్యశిఖామణులారా! మీనియమంబునకు వియచ్చరులనైన నేమెచ్చ మీయీ ప్సితంబిచ్చనెఱింగివచ్చితి. మీకుఁగైలాసవాసంబొసంగితి. ఇఁకఁ దపంబుఁజా లింపుఁడు. నేఁబోయివచ్చెద, (నిష్క్రమించుచున్నాఁడు).

సుమతి—మిత్రులారా! మనమువచ్చినకార్యంబు సఫలంబయ్యె.

శా. జాగొక్కింతయులేక పుత్రపౌత్రసంబంధులంగూడి భ
ద్రాగారంబునుజేరి చంద్రధరు నత్యాసక్తి సేవించుచున్
రాగత్యక్తులమై భవో ఘతతిపారావారనీరంబు స
ద్యోగదోర్బలిని నుత్తరింతమిఁక నుద్యోగించి భద్రంబు గాన్.

సుశీలు. శా. శ్రీకైలాసము చిత్ప్రకాశము పుత్రిత్రినాపమున్ భక్తలో
కైకామేయకృపావిలాస మసకృద్వ్యాఖ్యాంకృతి న్యాసమ
స్తోకోగ్రోగ్రగణాధిభాసము నఘస్తోమాసమున్ బుణ్యసు
శ్లోక ధ్యానవికాసముంగనుఁగొనన్ జోద్యంబుపుట్టింపదే.

సుబు—ఆలస్యంబు సేయుటమంచిది కాదు పోవుదమురండు.

(అందఱు కైలాసముంగూర్చి పోవుచున్నారు.)

రంగము—బ్రహ్మసభ.

[ఋషీశ్వర పరివృతుఁడై బ్రహ్మ ప్రవేశించుచున్నాఁడు.]

బ్రహ్మ—వసిష్ఠా! తపోనిష్ఠాగరిష్ఠా! భూతలంబున మీకందఱికి సేమమే? దైత్యానీకం బుచే బాధలులేక మీచే నిత్యకృత్యంబులనుష్ఠింపఁ బడుచున్నవే? యాగాదులం దప్రమత్తులరై హవిర్భాగంబులనయ్యె దేవతలకిచ్చుచుంటిరే?

వశి—గీ. లోకనాయక మీకృపాలోకనముల
మాకుసేమంబు నిచ్చలుమాన్యచరిత
దైవకృపగల్గువారికి ధరణిలోనఁ
గల్గునే? బాధలేమిటఁ గమలగర్భ.

కం. జన్నంబులు వర్ధిల్లను । బన్నంబులు లేక దేవవైరులచేతన్
మన్ననలఁబొందుఁగదురా । మిన్నలచే ధర్మ మెప్రకు మీసత్కృపచేతన్

బ్రహ్మ—(శ్రవణమభినయించుచు)

శా. ప్రోశయాపిర్భవవారి వాహకులసంరంభోగ్ర నిర్ఘోషమై
దళితాశాంతగజేంద్ర కర్ణపుటమై, దంభోళిధారాశిఖి
న్నలునిర్గ్రి మహీధ్రరావనిభమై, నక్షత్రసంగాతకోత్రాసం
కలితంబై, శ్రవణప్రేడిం జెలఁగనాగాఢస్వనం బేమొకో.

సభ్యులారా! యిట్టి మహాశబ్దం బెన్నఁడును వినియుండలేదు. స్వర్గంబుపైకి హిరణ్యాక్షాదిక్రతుభుగ్వైరిసమూహంబు నాకనిలయులపై సైన్యము దెంచుచుండలేదుకదా? ఇందున కేదోకారణంబుండవచ్చును,

(వెలుపలికి వచ్చి పైనవలోకించి)

గీ. ధూమసంఛన్న విస్తృతవ్యోమతలము
భీకరారావయుతఘోరనీకహారము
నిఖిలమానవ నిష్ఠురానీకభయముఁ
జూడవెనపును జోద్యంబుఁ గూడె మరిని.

ఓహో! మన నారదుఁడు వచ్చుచున్నాఁడు.

[నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

నారదు—తండ్రీ! నమస్కారము.

బ్రహ్మ—దీర్ఘాయురస్తు. నారదా! ఆర్భాటమునకుఁ గారణమేమి? నీకుఁ దెలియకపోదు.

నారదు—జనకా! శతజిహ్వుండను నక్తంచరాధీశ్వరుం డుద్దవిడి నరుగుదెంచుచున్నాఁడు.

బ్రహ్మ—అట్టిదా! నారదా! వాఁడేపాటివాఁడు.

నారదు—జలజసంభవా! సమస్తచరాచరంబుల సృష్టించుస్రష్టవీవు. మీకుఁ దెలియని యంశంబును మీకుఁ జాలిన ప్రతివీరుఁడునుండునా? శుక్రాచార్యుండు వెనుక దేవరవారు యజ్ఞంబు సేయుచుండ బలంబుతో నరుగుదెంచి

గీ. కురిసె మేదుర పలలాస్థిహోదరక్త
వర్షమెల్లెడఁ గుండలో వారిఁగుమ్మ
రించువడువున రక్కసి కేఁడుమించి
జన్నమును బన్నమొనరింప సాగుటయును.

అంత నాతవి నంతంబుగావింప బిడౌజానుప నాతం దేగి

గీ. పటుశరంబులఁ గ్రవ్యాదు లైన బలుపఁ
కాయముం గాయముల నొందఁ గాండిశీక
తనుబలంబతి హతశేషజనముఁ గూడి
వచ్చుచున్నాఁడు సత్యంబు పైకిజనక.

బ్రహ్మ—మ. క్రతుభుక్పరిచయంబుఁ దోలి యమరవ్రాతంబునుం బోవ స
త్క్రతి శీఘ్రింబున నూహసేసి యరుల న్నాశించు సామర్థ్యసం
గతుఁడో శూరుని సేర్పఱింపవలె నీ క్రవ్యాదుఁ డూహింపఁగాఁ
బ్రతికారంబె తలంచి వచ్చె నిట కభ్యాయుద్ధసన్నద్ధుఁడై.

నారదా! ఇంకను విశేషంబులు గలవా?

నారదు—ఇంతియ గాక భూలోకవాసులగు ఋషులు బ్రాహ్మణులును కైలాసంబునకు శివసందర్శనార్థమై వచ్చుచున్నారు.

బ్రహ్మ—వారిరాకకుఁ గారణమేమి?

నారదు—ఈమధ్యఁ గోమటులందఱు శివుఁగూర్చి తపంబుచేసి వరంబువడసి భూలోకంబు విడనాడి యందఱొక్కసారిగఁ గైలాసంబునకేగి నివాసంబుఁ గావించుకొనియున్నారు. అమ్మవారు లేమిం జేసి యజ్ఞాదిక్రతువులొనర్చుటకు వీలులేక దిరిగి భూలోకంబున కనుప శివునిఁ బ్రార్థింపనున్నారు. వారికోలాహలంబు నిందులకుఁ గొంత కారణమై యుండవచ్చును.

యము—నారదా! మన మొక్కసారి కైలాసంబునకేగి యాచోద్యంబుఁగని మఱలి వత్తము వచ్చెదవా.

నారదు—మంచిది.

బ్రహ్మ—నారదా! ముందుగా నీ రాక్షసబాధ నివారించుకొనుకొఱకుఁ బ్రయత్నింప వేగుదము పద. తరువాత కైలాసంబునకు మీరేగవచ్చును.

నారదు—అట్లనే కానింతము. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరస్తు.

# శ్రీ కన్యకా పరమేశ్వరీ విలాసము.

## ద్వితీయాంకము.

రంగము:—ఇంద్రలోకము.

శచీంద్రులు ప్రవేశించుచున్నారు.

శచి—మీరింతవఱ కెచ్చోటకుంబోయి యుంటిరి?

ఇంద్రు—సుందరీతిలకమా! జలజసంభవుం డనుప శతజిహ్వుండను రాత్రించరుతోఁ సమరంబుఁ జేయ జేగితి.

శచి—ఏమయ్యె?

ఇంద్రు—అసురుండు సురులం బాసె.

శచి—మొదట నాసురద్వేషికిఁ జయంతు నంపుమని బ్రహ్మ నాకుఁ గబురుపంపె.

ఇంద్రు—నీవేమంటివి?

శచి—పాకశాసని పిన్న. అసురయమితబలి. కావున నీ చిన్నవాని ననుపనుపఁబడ దని చెప్పితిని.

ఇంద్రు—విధాతృనాజ్ఞ శిరసావహింపవలసినదే. పంపకపోతివా? ఎంతపని చేసితివి? జయంతునకెంతయు భయంబు వాటిల్లదు.

శచి—నాథా! అయినదానికేమి సేయుదు? (నారదుఁడు ప్రవేశించుచున్నాఁడు.) శచీంద్రులు నమస్కరించుచున్నారు.

ఇంద్రు—ఈయాసనంబునఁ గూర్చుండుఁడు.

నార—కూర్చుండుచున్నాఁడు.

ఇంద్రు—నారదా! ఎచ్చటనుండి వచ్చుచున్నావు?

నార—మహేంద్రా! బ్రహ్మలోకమునుండి వచ్చుచున్నాను.

ఇంద్రు—(తనలో) కలహాశనుండగు నీతనిరాఁకయే భయావహము. ఈతనినోటనూవు గింజ నానదు. ఏవార్తలఁ జెవిఁ వేయవచ్చునో (ప్రకాశముగా) నారదా! అంద ఱికి సేమమా?

నారదు—అందఱు క్షేమముగనున్నారు. కాని (తనలో) పాపమీ యప్రియవాక్కుల నెట్లు వాకుృత్తు. అయినను (ప్రకాశముగ) అనుమ నేమియొనర్చితివి? ధాత తెలిసికొని రమ్మనె.

దేవేం—నిహాసనంబొనర్చితిని. అన్యథాయేలగు?

నారదు—అంతయు సరేగాని యప్రియవచనంబులఁ బల్కుటకు నామనంబు వెనుక దీయుచున్నది.

ఇంద్రు—నే ననుకొన్నట్లే జరిగినది.

మ. ఒనరింపన్విపరీత మెవ్వరికి, నాజ్ఞోల్లంఘనం బేనెఱుం
గనుజేయంగలనైన, నిక్కము మహాకాలాది దిక్పాలకుల్
బనుపస్తేయఁడు నెట్టిదైన నినుమాబ్రహ్మాత్మజా! యప్రియం
బును నాకెవ్వరొనర్పనెంచిరొ? కతంబుద్దెల్పుమా చయ్యనన్!

నార—ఏమని చెప్పుదును? ఇప్పుడు నీవలన నిహాతుండగు శతజిహ్వానదల్పజయంతు నం పుమని పులోమజ నజుండు వేఁడ నాయము పంపనయ్యె. అంత బ్రహ్మకోపించి

గీ. పంసతనముఁబూని పాకశాసనిఁబంప
దాయెగౌరవింప దాయెనాయ
నుజ్ఞఁగానఁబుట్టను శచిభూతలమున
నిఁకనటంచు శాపమిచ్చెనింద్ర.

ఇదియ సత్యలోక సమాచారము.

శచీంద్రులు—(మూర్ఛవోవుచున్నారు.)

నార—(సేద దీర్చుచున్నాఁడు. శచీంద్రులు లేచుచున్నారు.)

ఇంద్రు—నారదా! శపించెఁగా! ఎంతపనిజరిగినది!

నార—జరిగినదానికిఁ జింతింపవలదు. ఈసమాచారము మీకుఁ దెలియఁజేయవచ్చితి. నాకు సత్వరంబుగ విధాతృమోలికరుగు నవసరంబు కలదు. నేనుబోయి వచ్చెదను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

ఇంద్రు—శా. ఏలా వంపకయూరకుంటివి సతీ! యేమండునీశాప మిం
కేలీలం భరియింపనౌను? త్రిదివం జేరిటఁ బాలింతునో

బాలేందూపమఫాల! నిన్విడిచియే భంగిం బ్రవర్తింతుఁజా
ల్పాలున్ స్వర్గముగ్గిరమున్ మఱియు నింద్రత్వంబుగిందొత్వమున్.

ఆహా! తప్పనకుఁదగని శిక్ష విధించెఁగా విధి! నేనేగి వానిం జంపియే వచ్చితిని. ఎవ్వరైననేమి? బ్రహ్మయెంత కాఠిన్యము వహించెను? ఔరా! శచియే మితప్పొనర్చె? చిఱుతికొమరుననునదై సమరంబునకంపఁ భయపడినంతమాత్రమున కింతశాపమా? శచి నన్నుఁ బాసి భూమిలోఁ బుట్టవలసినదా! ఎంత తెలిసిన వ్యాయపరిభవులకైన మశిక్షాస్మృతి పరిభుమనోవృత్తి ననుసరించియుండును గాని యొక్కరీతిగ నుండదుగదా.

శా. ఓలావణ్యవతీశిరోమణి! మదీయోదగ్రభాగ్యోదయా!
ఓలాలిత్యగుణాంబురాశి! సుమనోహ్మోపాలలామా! ప్రియా!
ఓలీలాగిరవిగ్రహా! సకలలోకోన్మోద సంధాయినీ!
ఓలక్ష్మీరుచిరావతార! యికనెట్లోర్తున్ వియోగంబహా!

ఎన్ని యుద్ధంబుల మెలంగుచున్నను నీవుండుటంబట్టి వానింబాటింపకయూటమి యన నెఱుంగకుంటి. నీవులేనిసురలోకము చంద్రికలేనిరాత్రి జ్వాలలేనివహ్నికమలిని లేనికాసారంబుగదా! హా! తన్వీమణీ!

మ. సురలోకంబునశారభామినులు నిక్ జోవ్యంబుగానుయ్యెలం
గరమునుత్సాహముతోడనుంచి యెలమిన్ రాగంబు మొప్పారఁగా
నిరతిన్ రేబవలూచుమన్ గొలువఁగా నిందాయనీ దేహమే
వరసంభూతలవాసయోగ్యమగునే పద్మాక్షి యెట్లోకదే.

గీ. కులిశపాణిచేతఁ గుధరంబుకూలినట్లు
నామనంబిప్పుడవిసెను నారదోక్తి
నిష్ఠులాభీలవాక్యాల నీరజాక్షి
ఘాతమనవచ్చు నెట్టినిర్దయను బూనె.

శచి—ఇవంతయు నాపాలికిఁబుట్టినది. దైవము నేమని దూఱుదాన. నిన్నుఁబాసియుం టరగా నెట్లుండుదాన, భూతలంబునఁబుట్టినలక్ష్మిప్రియునితో సంచరించినదికానఁ బాతివ్రత్యదూష్యం బెఱుంగదు. దానికి వెఱచినట్లు మనుజకులంబునఁబుట్టుటకైన నేనెఱుఁగ. ఇంతకాలంబు దేవేంద్రునిరాణినై మహదైశ్వర్యంబునంగ్రాలు దాన నెట్లు ధారుణి వాజీవంబుఁ గడుపనేర్తు?

మ. భువనోద్ధారము సేయునో రమవలెంబుణ్యాళి రక్షింపనో
దివిజానీకముఁబ్రోవనో దితిజులన్ దేజంబడంజేయునో

సవతుల్గావనో భక్తవాంఛితములన్ సాఫల్యమొందింపనో
యవిగాకేమియొనర్పఁబుట్టెదను నేనా భూమిపైనక్కటా !

ఇంద్రు—శచీ! యీవల్ల బ్రహ్మసదయుండైనఁగాని వేఱుమార్గంబున మనమీదుఃఖసాగరము నుత్తరింపఁగలమా.

శచి—నిజము మహాత్మా.

ఇంద్రు—బ్రహ్మనుద్దేశించి నేనుప్రార్థించెదను. నీవు నేకాగ్రచిత్తురాలవై ధ్యానింపుము.

శచి—మంచిది. (అని ధ్యానించుచున్నారు.)

(బ్రహ్మ సాక్షాత్కరించుచున్నాఁడు)

(శచీంద్రులు నమస్కరించుచున్నారు.)

బ్రహ్మ—(దీవించి లేవనెత్తుచున్నాఁడు)

ఇంద్రు—అర్ఘ్యపాద్యాదివిధులఁ బూజించుచున్నాఁడు.

బ్రహ్మ—ఆసనోపవిష్టుండగుచున్నాఁడు.

ఇంద్రు—మహానుభావా! నాకొఱకు శ్రమపడి యిటకువచ్చితిరిగదా.

బ్రహ్మ—బహుళసంతాపంబు మదినలజడిఁగలుగఁజేయ నన్ను వేఁడినట్లున్నది. కారణమేమి?

ఇంద్రు—మీకుఁ దెలియనిసంగతిగలదా అయినను మీరడిగితిరిగావునఁజెప్పవలసివచ్చె.

మ. చిరకాలంబుదివంబు నేలితి శచీసీమంతినీసత్ప్రియా
గురుసాహాయ్యమునంచితావహా! మహాగోరాజ్యసంభూతికేఁ!
బరమేష్ఠీ! తగ నేరికైన నియమింపన్ వేఁడెదన్నాకు ని
స్తరలోకంబిది యేలనయ్య యికనింద్రాణిస్వాంతంబాపివన్.

నాకీలోకంబక్కఱలేదు. ఇంద్రత్వమువలదు. శచితో నేనును భూలోకంబునకేగెద. నాకీభారంబుడించి నన్ననుగ్రహింపుము. ఇదియునా వాంఛ.

బ్రహ్మ—దేవేంద్రా! ఎంతవెఱ్ఱివాఁడవోయి. మూలంబుదెలిసిన నీవిట్లనవు. (చెవిలో రహస్యంబుగాఁ జెప్పుచున్నాఁడు.)

ఇంద్రు—పితామహా! నాయవజ్ఞ సైరింపుము. (సంతోషముతో) కారణంబుదెల్పి నన్నానందమగ్నునిగనొనరించినమీకనేకవందనములు. (శచివంకఁజూచి) ప్రియామణీ! నీవు భూతలంబునఁబుట్టువవసరము పరమంబగుకతంబున నాకుబహుసంతసంబగుచున్నది, నీకెంతమాత్రమును విచారింపఁబనిలేదు,

శచి—భారతీనాథా! మీయాజ్ఞ శిరసావహింతు. పాతివ్రత్యదూష్యంబు గాకుండ ననుగ్రహింపుఁడు.

బ్రహ్మ—శచీ! అట్లువరంబిచ్చితి. ఇంక నేఁబోయివత్తు. (అంతర్హితుండగుచున్నాఁడు)

ఇంద్రి—ప్రియామణీ! భూలోకంబున కేఁగుటకుఁ గారణము తెలిసికొంటివా?

(రహస్యముగఁ జెప్పుచున్నాఁడు.)

శచి—నాథా! కడుసంతసంబయ్యె భూమిపై నా చంద్రతారార్కము ప్రతిష్ఠగాంచుట కంటె సుకృతమేమి? లక్ష్మిగౌరి భారతి మొదలగువారి కిట్టి ప్రత్యేకప్రతిష్ఠగల్గు పుణ్యంబు సమకూడినదా! నాకొఱకొక వైశ్యపుంగవుం డివపుసానుష్ఠుఁడై తపంబు సల్పుచున్నాఁడు. ఆతనికోరిక నీడేర్ప నాతనికాత్మజనై పుట్టి తరువాత భూతలంబున కేగెద. ఎచ్చటనున్నను మీపాదధ్యానముకంటె వేఱుచింతన కలుగనేరదు.

ఇంద్రి—నీకు శుభంబగు. పోయిరమ్మ.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము:—హిమవత్పర్వతము.

సోమకాంతుఁడు సుశీల యను వైశ్యదంపతులు చేరుచున్నారు.

సోమ—వనితారత్నమా! మన వాసవాంబ యెచ్చటనున్నది?

సుశీల—ఎచ్చటనో యాడుకొనుచున్నది కాఁబోలు.

సోమ—సదాశివుండు తన మ్రోలగు కైలాసవాసులగు వైశ్యులనందఱి నొకతూరి రమ్మని కబురుపంపెనుగదా కారణము తెలియకున్నది. మున్నెన్నఁడు నిట్లుచేసినది లేదు. భూలోకవాసులగు ఋషులు తండోపతండంబులుగ శివసందర్శనార్థమై కాఁబోలునది యెల్లేగుచున్నారో చూడుము. ఎవ్వియో విపరీతములుండక పోవునా? అవచ్చువారెవ్వరో? (సుశీల చాటున కేగుచున్నది.)

[చిత్రకంఠుఁడను గంధర్వరాజు ప్రవేశించుచున్నాఁడు.]

సోమ—అయ్యా. ఇటఁ గూర్చుండుఁడు.

చిత్రి—ఆసీనుఁడగుచున్నాఁడు.

సోమ—అయ్యా! మీరెవ్వరు?

చిత్రి—నేను గంధర్వరాజును చిత్రకంఠాభిధేయుండ.

సోమ—క. ఊరక రారు మహాత్ములు । మీ రాకకుఁ గారణంబు మేదురవాక్యో
దారత సెలవిత్తురె కదుఁ । గారుణ్యముతోడ నాకుఁ గంధర్వపతీ ?

చిత్రి—మీ క్షేమ మరయఁగోరి యిటకు వచ్చితిని.

[వాసవాంబ ప్రవేశించుచున్నది.]

సోమ—(చేరఁబిల్చుచున్నాఁడు.)

వాస—(తండ్రిని జేరుచున్నది.)

చిత్రి—అయ్యా! ఈకన్య మీ కుమారికయా? పేరేమి?

సోమ—నా పుత్రికయే. వాసవాంబ యను నామంబు గలది.

చిత్రి—చల్లకు వచ్చి ముంత దాఁచనేల, నా వచ్చిన కారణంబుఁ దెల్పెద వినుము. నేటిదివసంబునఁ గైలాసంబున కేగుచు దారామధ్యంబునఁ జంద్రకళవలెఁ జెలికత్తెలమధ్యఁ దళతళలాడు మొగముతోఁ బ్రకాశించుచున్నయీకన్యారత్నంబుం గని యీమె యుదంతం బరయ మీపుత్రికగాఁ దెలియవచ్చినది. ప్రాయమువచ్చిన నీ కన్య కింకను వివాహంబు సేయవలదా? అల్లుఁడనగు తలంపున వచ్చితి.

సోమ—అయ్యా! మీరన్నట్లు కన్యకగా నున్నంతవఱకుఁ దండ్రియిష్టము సెల్లుగాని ప్రాయము వచ్చినతరువాత

గీ. తరుణి తగినవానిఁ దలపోసివరియించు
కంటె భాగ్యమేమి కరము తలపఁ?
గూర్మి నట్లు సేయఁ గొంగు బంగారంబు
కాదె పితరులకును గతులు నవియ.

చిత్రి—బాగుగనున్నది. ఈచిన్నది కన్యగాదే? కన్య యన నిఁక నెట్టిది?

సోమ—శ్లో. యావన్నలజ్జతేఙ్గాని కన్యా పురుషసన్నిధౌ
యోన్యాదీని నగూహేత తావద్భవతి కన్యకా!
యావచ్చేలం నగృహ్ణాతి యావత్క్రీడతి పాంసుభిః
యావద్దోషం న జానాతి తావద్భవతి కన్యకా.

అట్లైని వారియిష్టమే.

చిత్రి—అట్లైన నా మెనే కనుఁగొనియెద. పోనిండు మీరే యామె యభిప్రాయం బరసికొనుఁడు.

సోమ—అమ్మా! ఈ గంధర్వరాజుం బరిణయమయ్యెదవా?

వాస—తండ్రీ! నాకు విధి నిర్మాణము వేఱుగనున్నది. నే వీరిఁ బెండ్లియాడఁజాల.

చిత్రి—(తనలో) మొదట నే నిరాకరించె. ఎట్లీమె నొడఁబఱుపనేర్తు. కానిమ్ము నా శక్తికొలఁదిని బ్రయత్నింతు. (ప్రకాశముగా)

శా. ఏ గంధర్వకులేశుఁడ న్వినుము భూతేశప్రియుండ న్ధరా
భాగంబందున నన్నుఁ బోలరెవరు న్భవ్యప్రతాపక్రియా
యోగారంభములందు నందియమునన్ యోజింత్రునం జెన్కఁగాఁ
బ్రాగాశాధిపముఖ్య నిర్జరపరీవారితంబు నారీమణీ.

బాలారత్నమా! నన్నుఁ బరిణయంబైన గంధర్వరాజ్యపట్టాభిషేకంబు నొందుదువు. శచీ మహాలక్ష్ముల పోలిక వలరాదుదువు. నీపిత నిన్ను సామాన్యపంచజనునకు గట్టిపెట్టు గట్టిపట్టున నున్నవాఁడు. నీ బాగునకై యింతగాఁ జెప్పుచున్నాఁడఁ గాని

గీ. నిముషమాత్రమందు నిర్జర యక్ష కి
న్నర నరోరగాబ్జనయనల గుమిఁ
దెచ్చి నిన్ను నేఁడు తిలకించి నీ యభి
ప్రాయమరయ నిటకు వచ్చినాఁడ.

వాస—నా యభిప్రాయంబుఁ దెల్పితినిగదా వేఱుమాటలేల?

చిత్రి—నాకంటె గొప్పవానిఁ జెట్టఁబట్టఁగలవా? వెఱ్ఱిపడకుము. నామాటవినుము.

వాస—అయ్యా! నే నిన్నిమాటలదాననుగాను. మీరీపాటికాప్రయత్నంబు మఱల్చుకొనవచ్చును.

చిత్రి—నా చమత్కారమరయంగోరి యిట్లు మాటాడించుచున్నావుగాని వేఱుగాదు నన్నేల వెతలపాల్జేసెదవు.

శా. నీ లాలిత్యము నీదు మోము నగవున్ నీ వాక్చమత్కారమున్
నీలంబాలక జాలమున్ వెలదిరో నీయానసౌందర్యమున్
బోలంజాలునె పల్లవోద్వృధిప కాముద్యుత్కటాంచత్సుకీ
రాళివ్రాత దిశామతంగజములో యబ్జాక్షి తర్కింపఁగన్.

వాస—మీరెంత చెప్పిన నేమియుఁ బ్రయోజనము లేదు.

చిత్రి—(తనలో) ఎంతచెప్పినను వినకున్నది; ఇట్టి భువనమోహనాంగి నెందుఁగాంగాన.

దీని నెట్లైనఁ బరిగ్రహించిన వాని జన్మమే జన్మము. కాకున్న నీజన్మమునకు సాఫల్యతయే లేదు. (పరిహాసముగ) సుందరాంగీ! నామాటవినుము. చిన్నతనంపు దోషంబుచే నిట్లనుచున్నావు. తుదకు పశ్చాత్తాపచిత్తురాలవు గావలసివచ్చును.

శా. లేరే కన్యలు మేము కోరఁగ భువిన్ లేమా నినుం గోరి నే
నీరీతిం గడు వాంఛసేయఁ దగవే యిట్లాడ నీ వాక్సుధా
ధారాధోరణి మన్మనోజగురు సంతాపాగ్నిఁ జల్లార్చి నీ
కారుణ్యాంబుధి ముంచవే యిఁకను నీకై మ్రొక్కెదం బ్రేయసీ.

వాస—పెడమొగము పెట్టుచున్నది.

చిత్రి—సోమకాంతుఁడా! నీ యాత్మజకు బుద్ధులు కఱపి నాకోరిక నంగీకరించున ట్లొనర్పుము.

సోమ—నేను చెప్పవలసిన దేమియు లేదు.

చిత్రి—నీవు తప్పదని చెప్పిన నీసుత యంగీకరింపక పోవునా? దీనికంతకు నీవే కారణము. ఇంద్రాదులడ్డమైనను మానువాఁడను గాను. తక్షకవిషతుల్యంబును గల్పాంతాఖిల జాజ్వల్యమాన వైశ్వానర సన్నిభంబును వజ్రాయుధాహతి ప్రతీపంబును రౌద్రంబు నగు మత్క్రోధాగ్నికేటి కింధనంబులుగ నయ్యెదరు?

వాస—నేనేమి తప్పొనర్చితి? మొదటఁ బరిణయ మయ్యెదనని మాటలాడితినా? లేక నా తల్లిదండ్రు లిట్లొనర్చిరా? ఊరకేల కోపింతురు?

చిత్రి—ఏమి నీగర్వము! చిన్నదానవని యూరకుంటిని. ఇఁక నూరకుందునా?

వాస— నేను చిన్నదానను గాను. నీ పెద్దరికంబును లేదు. స్త్రీలవృత్తిమెఱుంగక నా వెంటనంటు నాఁబోతురీతి పశుప్రాయుండవై పాపమనక జాతిభేదంబు పాటింపక నన్యకాంతలఁ గామించి తుదకు యముంజేరియు గ్రొవ్విళ్లలంబడి దహింపఁ బడఁ గానున్న కాముకులకు నీతి యెక్కడిది? పెద్దరికంబేడ?

చిత్రి—ఛీ! నీచురాలా! నైపెచ్చు దూషించెదవా? నీకులమెక్కడ. నీవెక్కడ. గంధర్వరాజును నేనెక్కడ? నీకిట్టి ప్రేలాపనలేమి?

వాస—ఓరీ! పాతకీ! మదాంధా! కండ్లకుగనుపించిన యాఁడువాండ్రందఱు నీకు దొరకుదురా? నన్నుఁ బెండ్లాడుటకు నీయిష్టమేనా? ఇంతవరకు మజ్జనకు సన్నిధానంబునఁ గాన పలుక నోడనైతి. ఇఁక నీతో నాకుఁ బలుపలుకులేల? (అని తీవ్రన లోనికరుగుచున్నది.)

చిత్రి—లేచిపోవుచు (తనలో) దీని నెట్లైనఁ బరిణయమైనఁగాని నాకేమియుఁదోఁపదు ఆహార నిద్రాదులయందును, నిజ రాజ్యభోగభాగ్యములయందును, నిజకాంతా మణులయందును, తుదకీ తనువునందును, విరాగంబుగల్గినది. దీనిం బెండ్లిగాక వృథామఱలిపోవుటకంటె రక్తవిపాకుల్లఁ బ్రాణంబులఁ దొఱంగి యుద్ధోద్భవంబునైన సాధించి దీని నే భార్యఁగాఁ జేకొనుటయే కర్తవ్యము. కానిమ్ము, నేటిదినమునఁ గైలాసంబున శూలి సన్నిధి విశేషకార్యంబులు పుట్టునని కదా పలుదేరినాఁడ? మార్గమధ్యమున నీచిత్రిచరిత్రి నన్నాకులపఱచినది. కానిమ్ము ముందు శివసాన్నిధ్యంబునకేగివత్తు. మఱలివచ్చి మద్భుజాదండకోదండ నిర్గళిత బాణాగ్ని చే నీసప్తకోలంబు భస్మీపటలంబుఁగావించి కన్యం గొనియేగెద. ఇంతకంటె వేఱుమార్గము గోచరము కాకున్నది. (పోవుచున్నాఁడు.)

సోమ—సుశీలా! సంగతినంతయుం దెలిసికొంటివిగదా.

సుశీ—వినుచునేయున్నాను.

సోమ—ముందు శివునాజ్ఞ శిరసావహింపవలసియున్నదిగదా! నే నిదే కైలాసంబునకేగివత్తు. మనవారందఱీపాటికట కేగియేయుందురు. వేగంబవత్తు.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము—కైలాసము.

[శివుఁడు యముఁడు నారదుఁడు భూలోకవాసులగు ఋషులు కైలాసవాసులగు కోమట్లు ప్రవేశించుచున్నారు.]

శివు—నారదా! విశేషములేమి?

నారదు—సదాశివా! మీకుఁదెలియని విశేషములేమిగలవు? కానిదక్షుండరుద్రంబుగ యాగంబుసల్పుచు సర్వమంగళాలయయగు సర్వమంగళను దిరస్కరించిన నాయమబ్రాణంబులం దొఱంగె అంత దేవరవారల్ జటపెరికినైన దానవీరభద్రుండుద్భవమై దక్షుండొనర్చు జన్నంబుభిన్నంబొనర్చె. అదిమొదలు ఘోరాయోధనంబే యోధవీరులచేతం గాసినైతి. నాకిట్లుఁగలితీరు. నాపొట్టఁజాలుము.

శివు—బ్రహ్మతనయా! ఎప్పుడును సంగ్రామము సేకోరకుము ప్రజాళికరిష్టంబగు.

నారదు—భూతాధిపా! బ్రహ్మనన్నట్లుపుట్టించె. అయిన నీమధ్య శతజిహ్వుండనురకృనుండుక్కుమిగిలి యింద్రలోకంబుపై కేగబలాధిక్యాం భారఁద్రోలె, అట్టి

తరువాత నాపుణ్యాజనుండు సత్యలోకంబుపై కరుగఁబరమేష్ఠి జంభవైరిం దిరు
గనుడు నాతండుగనిమసంగె. ఈపోరులందఱ భోజనము సమకూడినది.

శివు—ఋషివరులారా! మీకెల్లరకును సేమముగదా! మీవచ్చినపనిఁ దెల్పుఁడు.

ఋషి—అయ్యా! మీకు గోచరంబుగాని దెద్దియేనిగలదా! వణిజులను భూమిపై కనుపవలె.

శివు—యమునాభ్రాతా! మొదట వారికిట్లు వరమిచ్చి తిరిగిపొమ్మనవా? ఇట్టి యసాధ్యప్రక్రియ నెట్లు సేయఁగలను?

ఋషు— గీ. జపతపంబులు పవిత్రములు సల్పుటకును
వస్త్రసామగ్రి భోజనావసరమునకుఁ
గూర్చుకొనుటకు మావృత్తి కూడుటెట్లు?
వణిజులుండిన బాగౌనువసుధయందు.

గీ. వారుకల్గిన సకలమువారకగొని
వచ్చియమ్మెదు రధిగదా వారివృత్తి
మాకువారికి మేలగుఁగాక యున్నఁ
బుడమిమావృత్తులకుఁ గల్గుఁ గడునివృత్తి,

వారులేని కతంబున యజ్ఞాదులఁ గట్టిపెట్టుకొనవలసి వచ్చినది. ఇదిమాయభీష్టము.

యము—మహేశ్వరా! ఋషులకోరికయు యథార్థమైనదే. వారన్నిటికి సమర్థులు. వారికప్రియంబులు గూర్చి మనము పూటపడఁగలమా? ఋషియనఁ దొంటియిక్కట్టు నాకు స్మరణకు వచ్చుచున్నది. మునియనని శనిదురవోవ నేవారియాగ్రహంబునకు వెఱతు. వారిప్రభావం బీయెడనున్నవారికిఁ దెలియుట కించుకవాక్రుచ్చెద. సావధానచిత్తులై వినఁగోరెద.

శివు—అనతిమ్ము, విందుము.

యము—మున్నొక తపోనిష్ఠాగరిష్ఠుండగు విప్రబాలుండు బాల్యావస్థయందుఁ బాలెండు తూరీగలంబట్టి కొఱ్ఱులంగ్రొట్టనంతంబున వానికిఁ గొఱతశిక్ష విధించితి. అంత నాఱటిపటుక్రుధావేశ భృకుటీయుత వదనక గాలుండై మండిపడి నావద్దకరుదెంచి.

గీ. బాల్యదశయందు బాలురపాపకార్య
ములఘటించును దత్పితరులను దెలియ
జేయటంచుమ మునునన్ను దిట్టలేద
హీనజాతిని బుట్టుమీ ఘులవటంచు,

దాతంజేసియేకదా వేనువిదుర నామంబున భూమింబుట్టవలసివచ్చె. కౌశికుండను బాడబుండొక్కెడ నొండుపాదపమూలంబునఁ దపంబుసల్పుచుండ నాభూరుహాగ్రంబు నమండి ఫతంగం బొండుత్తమాంగంబుపై రెట్టవైవ నజ్జటీంద్రుండుకటంబులదరఁ జూడ నా చెట్టునుండిపిట్ట నిర్జీవంబై క్రిందఁబడె. జటీంద్రులకలుకఁ బుట్టింపరాదు. వారునిగ్రహానుగ్రహసమర్థులు. ఒకతటినొక వాచంయము కృథాకలితవీక్షణంబుల వింధ్యుండీషోణిం బడిలేవ నేరఁడయ్యె. ఒకపారికాంక్షి సాగరకుమారులఁ గినిసిచూడ నారాయతీంద్రుకను సెగలఁగసిమసంగిరి.

గీ. ఒకయతీంద్రుఁడు నిజసతియుక్తచరితఁ
బతివ్రతయను నియతియుఁ బూనకలఁకఁ
దిట్టఁగాలేద చట్టునెబుట్టుమంచు
నగ్నిహోత్రుఁడు సాటియేయతులకధిప?

శివు—కృతాంతుఁడా! నీ నుడువులయం దావంతయు నసత్యంబుగలుగదు.

యము—కరుణోదయు లగుదురేని యింద్రత్వమైన నొసంగుదురు.

గీ. గాధిసుతుఁడు త్రిశంక భూకాంతునకుఁ బ్ర
తిసురలోకంబుఁ గట్టఁడే దీక్షఁబూని?
ముని కుమారుని ప్రాణముల్ బోవలేద?
వాసుదేవుఁడు మనుపఁడే పార్థసుతుని?

వారి ప్రాభవంబు లనిర్వాచ్యంబులు.

నారదు—అహో! ఎంతవారికైనఁ నిచ్చకములాడుటయందు బ్రీతిమానదుగదా. ముఖప్రీతిమాటల శివుమిాఁలసుడివి భూసురులకుఁగడునిష్ఠురవైతివి. న్యాయవాదివే! బ్రహ్మాండంబునంగల పిపీలికాదిసమస్తప్రాణులునీయాజ్ఞకులోబడుదురే! ఇంతవాఁడవై వనీకుఁదోఁచిన న్యాయమాయిది ? మొదట కైలాసమూవాసముగానిచ్చి భూప్రజకవసరంబు వోడమినదని వైశ్యులనుదరిమివేయవలసినదా ? ఇంతకుశివుసాజ్ఞ యెట్లుండునో చూతము.

యము—నారదా! కలహాశనవామంబు నీయందు సార్థకంబయ్యెఁగదా! వేదిచ్చకంబునకై మాట్లాడితినా? వారియనుగ్రహముపడయఁగోరియిట్లంటినా? ఎట్లూహించితివి?

నారదు—అనుగ్రహము వడయఁగోరికాదు. మరియొకసారి శపింపకుండ.

యము—సదాశివా! మీకెట్లుతోఁచుచున్నది?

శివు—నీవుచెప్పినదిసత్యము. నారదవాక్యంబులబద్ధములు గావు. "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అను న్యాయమునను సరించి వీరిపుణ్యముసరిపోయినది. అందుచేత నీ

యిట్టి యావశ్యకత్వంబుకల్గినది. బ్రహ్మనియోగంబు నిట్టిది. నారదా! పరమే
ష్ఠి యాజ్ఞ నెట్లుల్లంఘింపనగు?

నారదు—సదాశివా! జగత్త్రాణతత్పరా! హాస్యంబున కంటెని గాని బ్రహ్మనియోగంబు
నేరికిదాటశక్యము? దేవేంద్రాది దిక్పాలురకే నలంఘ్యంబన వీరింజెప్ప నేల?

సోమ—మాపనిసైనది. మేముతిరిగియేగక తప్పనట్లున్నది.

శివుడు—వణిజులార! వింటిరా, మీరులేనికతంబున బూతాదుసామానులకై భూలోకవా
నులు కడునిడుములంబడుచున్నారఁట. కనుక

శా. భూలోకంబునకేగి భాగ్యయుతులై భోగంబులుంగల్గి వా
చాళుత్వంబునఁ బాశుపాల్యకృషులన్ సత్యావ్రతంబందునే
వేళన్ వార్తల నల్పుచుండుఁడు దగంబ్రీతాత్ములై యింకను
ల్లీలన్మోదము నందసర్వజనులున్ లెస్సౌను మీకున్ క్షితిన్.

వైశ్య—మ. చిరకాలంబుతపంబు సల్పితుదకీ జీమూతరాడ్వాసముం
బరమేశా! సుఖియింపఁబొందితిమి మాభాగ్యంబిదేమయ్య దే
వరభూభాగము సేరుమంచునిటులన్ వాకుృవ్వఁగాఁబాడియే?
గురుకారుణ్యరసావలోకనములన్ గోరాజ! రక్షింపవే.

శివుడు—భక్తులారా! మీయందు దయతప్పియిట్లనుటగాదు. విధాతృనియోగంబట్టిది.
భూమికేగినను మీయెడ నాకుఁ గల్గుకృపక్షీణింప నేరదు. తిరిగిపుణ్యకార్యంబుల
నుజేసిన నాలోకంబు వడయఁగల్గుదురు.

సోమ—మత్త. భక్తపాలన మిమ్ము నమ్మితపంబు సల్పితిమీగదా?
యుక్తమేయిడనాడఁ బుత్రులయోగ్యులై చరియించినన్?
రిక్తమాయనుకంప వారికరిట్టి మెంచునె తండ్రియు
వ్యక్తముల్ సయిరించి బ్రోవుముపార్వతీశ! యజస్రమున్.

శివు—ఆర్యులారా! మీరెచ్చటనున్నను మిమ్ముంగాచెద. భూలోకంబున మీరేమిం
జేసి జనులల్లాడుచున్నారు అధ్యయన యజన దాన గర్భాధాన పుంసవన సీమం
తజాతకర్మ నామకరణ సూర్యావేక్ష ణాన్న ప్రాశన చౌలోపనయనవేదవ్రత
గోదానవివాహోత్తరకర్మలుఁగలిగి కృషివాణిజ్యపాశుపాల్య వృద్ధ్యాజీవనంబుల
దేహవార్తలనమర్చు కొనుచుండుఁడు.

సోమ—సదాశివా! మీరట్లు పలుకుచుండ నేమనంగలవారము. పోదుమునరేగాని
మమ్ము నారతము రక్షింతునని యభయంబిమ్ము.

శివు—గీ. నగరనాథుఁడ నా నేను నగజ యిందు
వాసినియనంగ లక్ష్మియుఁ బరఁగఁగోన
కమలనా నబ్జయోని భాస్కరుఁడు నాఁగఁ
బుట్టిమిమ్మనవరతముఁ బ్రోతు మెలమి.

సోమ—అట్లయిననరే.

శివు—సేవకా! విశ్వకర్మనిటులఁ బిలువనంపుము నారదా! (రహస్యముగా) వీరికీలోక స్మరణ మాయునట్లుగోగర్భంబున ప్రవేశంబుసేయించి భూలోకంబు పైకివెలువరించెద.

నారదు—(రహస్యముగ) అదిమేలు.

సే—దేవశిల్పిని దీసికొనివచ్చుచున్నాఁడు.

విశ్వ—నమస్కారము భూతేశా!

శివు—ఓయీ! మదాజ్ఞఁబూని యతిసత్వరంబుగ నేగిభూతలంబున వైశ్యులకు వాసయోగ్యంబులగు పదునెనిమిది పట్టణంబులంగట్టి శీఘ్రింబుగరమ్ము. అందొకగ్రామంబు పెనుగొండయని విఖ్యాతిఁగాంచు. నేనందువసియింతు. ఆపట్టణము వణిగింద్రులకు ముఖ్యావాసంబైయుండు.

విశ్వ—అదెంతపని మహాత్మా. (అనిపోయి యట్లొనర్చుచున్నాఁడు.)

శివు—వైశ్యులారా! మీరిప్పుడే భూలోకంబునకుఁ బ్రయాణమైపొండు.

వైశ్య—అట్లనేచేతుము మహాత్మా!

గంధర్వుడు—నేనొకటిఁ దలంప దైవమింకొకటిఁ దలఁచె. ఇప్పుడేపోయి సైన్యసహితుఁడనై వైశ్యునిబరేతరాట్పురంబునకతిథింజేసి వాసవాంబను బరిగ్రహింప నుద్యోగించియుండఁగా నింతలోనింతపుట్టినది. వైశ్యకులంబంతయుఁ గైలాసంబువిడిచి భూమిపైఁబుట్టవలసివచ్చినది. నారేగకతప్పదు. నేనిచ్చటనుండి యేమిసాధింపఁగలను? నేనుముందుగ భూలోకమందు క్షత్రియవీరకులంబున భూపాలకుఁడనై పుట్టినాక్షాత్రముంజూపి యాయోలనాగంబఱియు మర్యాదనుగాక. ఇదేసదుపాయము.

శివు—వైశ్యులారా! నాతోఁగూడరండు. అని వెంటఁగొనిపోయి గోగర్భంబులోఁ బ్రవేశపెట్టుచున్నాఁడు. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరస్తు.

# శ్రీ కన్యకాపరమేశ్వరీవిలాసము.

## తృతీయాంకము.

రంగము—పెనుగొండ.

[వైశ్యులందఱు చేరుచున్నారు.]

కుసు—వైశ్యులారా! భూలోకంబున మనకొఱకుఁబదునెనిమిది పురంబులు సృష్టింపఁబడియున్నవి. అవేవన—ఆచంట, ధనదపురము, ధర్మవరము, శివపురము, పాలబాలపురము, జగన్నాధపురము, వీరనారాయణపురము, ఏలూరు, దెందులూరు, ఘంటసాల, భీమవరము, ముమ్మిడి, విశాఖపట్టణము, విజయనగరము, పాలకొలను, నరసింహపురము, నగరము, పెనుగొండ, మనమందర మియ్యెడఁగూడియుంటిమిగాన మన వృత్తుల నిర్ణయించుకొని పెద్ద నేర్పఱుచుకొని తక్కిన వారాతని యాజ్ఞాబద్ధులై యుండుటమేలు. అట్లు గాకున్న మన పురంబులరాజకంబులై చెడిపోవు రాజులేని రాష్ట్రంబున జనులొకరితో నొకరు కలహించుచు 'స్వయంరాజా స్వయంమంత్రి' యనునట్లు వ్యవహరించుచు నేరినిం బెద్దసేయక తారతమ్యంబే మఱి కొఱమాలినవారౌదురు. మఱియుం గులాచార ధర్మంబులు నశించి ప్రజలకుఁ జెప్పువారలులేక దుష్ప్రవర్తనము లధికములై నీతిదుర్గతిఁజెంది పట్టణంబులు కేవలము రాక్షసవాటికలుగా నొప్పు. కనుక సద్గుణవంతునొక్కనిఁ బెద్దఁగాఁ బడసినంగాని మనకు క్షేమంబులేదు. ఆపని ముందుగాఁ జేయవలసియున్నది.

వరద—నీవు చెప్పినది నిజము మాకోరికయు నట్టిద. రాజులేకున్న సెట్టి ధనవంతుఁడైన ధనము ననుభవింపనిత్తురా? కుసుమసెట్టీ! నీకంటెఁ బెద్ద యెవ్వరు? మేమందఱము నీ యాజ్ఞానుసారము బ్రవర్తిల్లుదుము. నీవు పెద్దవుకమ్ము. మాయందఱి యభిమతంబట్టిద. అట్లంగీకరింపుము.

కుసు—అట్లనే యంగీకరించితిని. నేనే గ్రామంబున నివాసంబు గావించుకొందును?

సమాధిసెట్టి—గీ. స్వర్గపాతాళ మర్త్య భూభాగములను
జూడఁగా రాదు పెన్గొండ కీడువచ్చు

పురము గోపురవితతి గోపురము సెనయుఁ
గాపురం బెన్నలక్ష్మికి నూపురంబు.

వ. మఱియు రత్నాకరంబు భాతిరత్నాకరంబై, భోగవతీపురంబుపోల్కి బహు భోగినిలయంబై, యలకాపురంబుభాతి ధనదపరిధానంబై, సత్యలోకంబువడువున భాషాప్రియాధామంబై, భాషార్ణవంబు చందంబున సకల వర్ణాభిరామంబై, ఛందశ్శాస్త్రంబు కైవడిఁ జంపకోత్పలమాలాభిశోభితంబై, యీ పెనుగొండతనరారు.

కుసు—మంచిది. అట్లనేయొనర్తు. మీరీదినంబాది పెద్దలబ్రాహ్మణులంగనిదండంబులిడుచుఁ బ్రాతఃకాలంబునలేచి కాలోచిత కరణీయంబులు నిర్వర్తించి విభూతి ధరియించి నగరేశు నెదఁదలంచుచుఁ బురాణేతిహాసంబుల బ్రాహ్మణముఖంబున వినుచుఁ గృషిపాశుపాల్య వాణిజ్యాదుల నాజీవనంబు నడుపుకొనుచు శవిశూక శాలిధాన్యకోద్రవ చణకగోధూమాది సమస్తవస్తువుల వంగడి పెట్టుకొని క్రయవిక్రియంబులఁ జేయుచు నుత్తమర్ణాధమర్ణ వార్ధుషికంబుల వార్తలమర్చుకొను చుండుట మనకులధర్మంబులుగా నెఱుంగుఁడు.

వైశ్యు—గీ. కుసుమనాయక యీవైశ్యగోత్రమునకు
నూతఁగోలగఁ జూపించెధాతనిన్ను
పాండురాజిల్లదైవమా పాండవులకుఁ
గృష్ణుఁ జూపిన భంగినిగృపదలిర్ప.

నీవు చెప్పిన రీతిన నడచుకొనువారము మహాత్మా!

కుసు—మీకు వసతియగు పురంబులకేగి వాసంబు గావించుకొనుఁడు.

వైశ్యు—మంచిది మేము సెలవుఁగైకొనెదము.

కుసు—పోయిరండు. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము—కుసుమసెట్టి గృహము.

[వణిగ్దంపతులు చేరుచున్నారు.]

కుసు—ప్రియురాలా! నీవిట్లు చిన్నఁబోయి యుండుటకుఁ గారణమేమి?

ఉ. కాంత! సుశీల! నీవిటులఁ గాసిలఁ గారణమేమి? నెమ్మదిం
జింత వహించి యున్నటులఁ జెన్నఱె మోము, మనోరథంబులన్
సంతసమందఁ గూర్చెద విచారము మానుము, నేనుగల్గ నీ
కింత కృశింప నేలనొకొ, యిందుముఖీ! వినుపింపవే వెసన్,

ఉ. దీనులఁ బ్రోవలేదొ? మఱి దేవగణంబులఁ గొల్వనైతివో?
పూనిక వాడి తప్పితివొ? భూసురకోటికిఁ గోరినంతలున్
దానమొసంగనైతివొ? పదంపడి బందుగులెన్న నిన్నుదా
నీనకు వెట్టిరో? యిటులఁ జింతిలనేల? గజేంద్రగామినీ!

కుసుమాంబ—ప్రాణనాయకా! నీవంటి ప్రియుండు గల్గ నాకెట్టికొఱంతయు లేదు. నేననేక వ్రతంబులు దేవపూజలు సల్పితిని గాని యవి నా వాంఛితంబు సమకూర్పవయ్యె.

శ్రేష్ఠి—నీకోరికేమి? ప్రియామణీ! ఎప్పుడుఁ జెప్పనైతివే!

కుసుమాంబ—సుతులు లేరను విచారము కంటె వేఱు లేదు. ఒక్క యాఁడుపిల్లయైన లేదుగదా. భాగ్యము చాలగలదు ఎందుకు? సారెలియ్యనా? చీరెలియ్యనా? ఆఁడుపిల్లలక్ష్మిప్రదముగదా.

సెట్టి—అంతియగాక యొక్క కన్యాదానంబొనర్చినఁ బదునాల్గుతరంబులవారు పవిత్రులయ్యెదరఁట. మనకట్టి భాగ్యంబు లేకపోయె. ఇట్టి యరణ్యరోదనంబువలనఁ బ్రయోజనం బేమి? యీ గాదులవలన మన యభివృద్ధిస్థితి యగునేమో భాస్కరాచార్యుల వారిని రప్పించి తెలిసికొందము. సేవకా! మన గురువుగారిం దోడ్కొనిరమ్ము.

సేవ—వెంటఁ బెట్టుకొని వచ్చుచున్నాఁడు.

దంపతులు—దండమాచార్యవర్యా.

భాస్క—అభీష్టసిద్ధిరస్తు, కోటిలాభమస్తు.

సెట్టి—అర్ఘ్యపాద్యాదివిధులఁ బూజించుచున్నారు.

భాస్క—మీమన్ననలకుఁ గడునలరితి. మీముఖంబులు కళాహీనంబులై యుండుటకుఁ గారణమేమి? ధురంధరులగు పెక్కు కోమటులగలిగిన వణిగ్వంశంబునకుఁ బ్రధానుండవై దేవేంద్రైశ్వర్యయుక్తుండవయ్యును నీకును విచారము గలదా?

తోదకము—ఊరుజగోత్ర ప్రభవోజ్జ్వలకీర్తి
గోరములంటక కూడును మీ వ్యా
పారములున్నిరపాయత మీరల్
నేరుపున న్ధరణిం జరియింత్రే.

సెట్టి—శ్యేనీవృత్తము. మీ దయన్ శుభంబు మేధ్యభూసురా
మేదినీ ధరంబు మేరురేంద్ర, భో
గాదులేల నాకు నయ్యచింతవ్యా
ఖ్యేదనంబు సేయు దేవయొక్కటో

సీ. సత్పుత్రికామణి శైశవక్రీడల సొంపారఁగన్నులఁజూడలేదు
కొమరొత్త చిత్రవాక్యములఁ జేరిమిమీఱఁగ వీనులారంగ వినఁగలేదు
సుతలకల్లుండ్రకు సుఖచిరంబుగ నభీష్టార్థంబు లెన్నఁడీయంగ లేదు
గమనింపఁగాఁగన్యకాదానమునఁగల్గునన్యూనమైన పుణ్యంబులేదు
హరునికృపచేఁ గలవు నాకఖిలసౌఖ్య
భాగ్యభోగ్యములేలకొ? పడఁగఁజాలె
చీరవెట్టంగనియ్యంగ నేరనౌట
భాస్కరార్య! తేజోజితభాస్కరార్య.

ఇట్టివిచారము నాకంటె సుశీలకెక్కుడుగలదు

భాస్క— స్రగ్విణి. చాలునీవోరు భాస్వత్కృపంగాకనో
యూరుజగ్రామణీ! యుర్విఁజేయంగనౌ
భూరిదానాది సత్పుణ్యకార్యంబులం
బూరుషుల్ సంతతింబొందగా నేర్తురే?

కావున సాధనాంతరంబూహించి మీకు సకలజనసన్నుతోదారయగు సత్కుమారికాలాభంబొనగూర్తు. విచారంబుమానుఁడు.

శెట్టి—భుజంగప్రయాతము. మహాత్మా! జగత్పావనీ మగ్నాత్ములకా మ
మ్మహాదేవ! యుష్మత్కృపాసాగరీక్షా
తిహార్ద ప్రమోదైక దీప్తోక్తిమాలా
మహోద్రోణి దుఃఖంబుమాయించితేర్చెన్.

భాస్క—పుత్త్రార్థియై దశరథుండుమున్ను యాగంబుసల్పి నలువురు పుత్త్రులంబొంద లేదే? అట్లనేమీరును బుత్త్రికాకామేష్టియొనర్పుఁడు. తప్పకపుత్త్రికకల్గు. ఈపుత్రవ్రతంబుఁ బూనుటకుమంచిది. ఆప్రయత్నంబున నుండుఁడు. మీచేయాగంబుఁ జేయించెద.

శెట్టి—మంచిదిమహాత్మా! శాలానిర్మాణాది సన్నాహంబుఁగావింతు. ఇప్పుడే బ్రాహ్మణోత్తములకుఁ గబురుపంపెద. మీరుండ నిదెంతపని.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము—వీధి.

[వీరిశెట్టి మారావధానులు ప్రవేశించుచున్నారు.]

వీర—అవధానులుగారూ! వందనము,

సూరా—కోటిలాభమస్తు. సెట్టీ! మీదేయూరు?

వీర—అయ్యా మాది పెనుగొండ.

సూరా—పెనుగొండఁటోయి? అట్లయిన.

ఉ. శ్రీమహితార్య వంశభవ సిద్ధగుణోజ్జ్వల రమ్యమూర్తి కిన్
భూమహనీయశస్త పరిపూర్త దిగంతర భవ్యకీర్తి కిన్
శ్రీమహితావశీకృత విశేషవిలాస నిశాంతవర్తి కిన్
నేమమె నిచ్చలున్ కుసుమశ్రేష్ఠికి నాగ్యమతి పరిపూర్తికిన్?

వీర—క్షేమము గానున్నాఁడు. నేనిప్పుడచ్చటనుండియే వచ్చుచున్నాను.

సూరా—అచ్చటకు నీవేలపోయియుంటివి?

వీర—ఆతనికూఁతురు బొమ్మల పెండిలిఁజేసి మాకందరికిని విందొనర్చె. అందులకేగితి.

సూరా—ఏమిటీ! కుసుమశ్రేష్ఠి యదృష్టవంతుఁడు. ఆమెపుట్టుకసంగతినీ వెఱుఁగుదువా?

వీర—నేనెఱుఁగను. కొన్నిసంవత్సరములనుండి నేను విదేశంబులనే తిరుగుచుంటిని.

సూరా—క. ఆరామపావనోద్భవ । నారత్నము నెవ్వరేని జనియించిన, విన, సం
సారాఘౌఘము నాశను । గోరాజ్యసుఖంబు గల్గుఁగూడును ప్రియముల్.

వీర-అయ్యా! క. మీవంటివారు గల్గఁగ । నీవిశ్వమునందు మాకు నేమిటఁగొఱఁతల్
లేవయ్యా భూసురాగ్రణి । మీవారల పుణ్యజన్మమే జన్మములన్.

మహాత్మా! నాకామె జన్మప్రకారంబుఁ దెల్పి పుణ్యంబుఁగట్టుకొనుఁడు.

సూరా—చెప్పెదవినుము. పుత్రికలేదని యావణిగ్దంపతులు చాలఁగుంది భాస్కరాచార్యులవేఁడఁగా నాయన పుత్రికామేష్టి చేయించె. అంతట

సుగంధి. దిక్కులెల్లఁబిక్కటిల్లు దివ్యభేరికాధ్వనుల్
మిక్కుటంబుగాగ మ్రోయ మీఱిగోస్తనీతటిం
జెక్కుశాలలన్ రచించి వేదనోదితంబుగా
ధిక్కృతేంద్ర వైభవుండు దీప్తిఁజేసెఁ జన్నముల్.

బ్రాహ్మణు లగ్నికుండంబులు రచింప నాయావుజదంపతులరణిమథించియందు సంభవమైనయగ్నిచేఁ దేశాఘ్నులమర్చి శర్వాణి నెదఁ దలంచుచు ననేకమంత్రంబులు చదువుచు నేదహోత్రంబు లాజ్యధారచే జాతవేదుండ్రుప్తుఁ గావించి జన్నంబు సమాప్తమునొందించిరి. నేనాయజ్ఞంబున ఋత్విక్కులలో నొకండ.

వీర—వేరంబునకై దూరంబునకేగియుంటి. అయ్యా! అందుచే నాయాగంబుఁ జూచు
భాగ్యంబు నాకుఁగల్గినదికాదు. తరువాత నేమయ్యో మహాత్మా!

సూరా—తరువాత చతుర్దశభువన రక్షాదక్షురాలగు శర్వాణీత్రిశూల ఖడ్గకరవాలము ద్గర శంఖచక్రచాపబాణంబు లెనిమిదికరంబుల రాజిల్ల,

గీ. పుట్టె యంతట నాగుండమునఁ ద్రిలోక
మోహనాకృతి సభ్యులమూర్ఛఁబఱప
రోదసీకుహరమునిండ రోచులగుమిఁ
గనులు మిఱుమిట్లు గొలుప సాక్షాత్కరించె.

వీరి—అయ్యా! నాజన్మము పవిత్రమైనది. మీమృదువాగ్ధారాధోరణి నన్నానందమగ్ననిగాఁజేయుటయే గాక నిజముగనద్దేవిం జూచి నట్లొనర్చినది. తరువాత నేమయ్యె?

సూరా—సాక్షాత్కరించి పుత్రిక పుట్టఁగలదని వరంబిచ్చి యంతర్ధానం బయ్యె. తరువాత,

తరల. విరులవానలు నిర్జరౌఘము వింతగాఁగురియింపఁగా,
సురవిలాసవతీకదంబము సుష్ఠుగానటియింపనం
బరతలంబున, సప్తసాగర పంక్తులెంతయుఁ బొంగఁగా,
వరతనూభవ గల్గ వింటిని వారికుత్సవధాత్రియై.

మత్త. ఏనెఱింగినదింతయే పణిగీశ్వరాత్మజఁ గూర్చి యే
దేనియాదట సద్విశేషము నీవెఱింగినఁ దెల్పవే
యానితంబిని వృద్ధిఁబొంది గుణాఢ్యయై చెలువొందు నే?
పూనియేగుచునుంటి వారలఁ బుణ్యులంగను వేడుకన్.

అప్పటికిప్పుడు సుమీ నేనీ గ్రామంబునకువచ్చితిని. ఆబాలిక కేమినామంబిడిరి?

వీరి—గురువర్యా! మృడానియజ్ఞానుసారంబుగఁ గన్యకాంబయని నామకరణంబు సేసిరి. మీ రెఱుఁగని విశేషములేమి కలవు? ఆబాలికామణి దినదినప్రవర్ధమానయై సుగుణాభిరామయై భువనమోహనాకృతింబూని పున్నమనాటి చంద్రబింబముకరణి భాసిల్లుచున్నది. మఱియుఁ బెండ్లిపట్టె దరియైనది. నేఁడువారింట విందారగించి వచ్చితి. మార్గమందు మీదర్శనప్రాప్తియుఁ గలిగె. ధన్యుండనైతి. పోయివచ్చెద. సెలవిండు.

సూరా—మంచిది పోయిరమ్ము. (అందరు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరస్తు.

# శ్రీ కన్యకా పరమేశ్వరీ విలాసము.

## చతుర్థాంకము.

రంగము—పెనుగొండ సమీపోద్యానము.

[సైన్యమును దూరముననిల్పి విష్ణువర్ధనమహారాజు, మంత్రి, సేవకుడు, ప్రవేశించుచున్నారు.]

రాజు—మంత్రివరా! మనబలంబునకావాసస్థలంబుఁ గుదురుపఱచితివా ?

మంత్రి—రాజేంద్రా! జలతృణకాష్ఠ సమృద్ధిగల ప్రదేశంబున నిచ్చటికనతిదూరంబున నుండ నియమించితిని.

రాజు—మనకాకనపట్టు పట్టణంబెయ్యది. దానిం బాలించువారెవ్వరు?

మంత్రి—మ. ధరణీనిర్జర శిష్టభాగఘటితా దభ్రప్రసూనాళి నం
దరమాలాయుత మైచనొప్పు పెనుగొండప్రస్ఫురత్పట్టణం
బరుదారంగను, దాన, దానశిబివిఖ్యాతిన్ రహింగాంచు మం
గరమాపట్టణమేలుచుండుఁ గుసుమాఖ్య శ్రేష్ఠి భూమీశ్వరా.

రాజు—సచివాగ్రణీ! దిగ్విజయార్థమై బయలుదేరి.

మత్త. భూమిఁ గ్రుమ్మరి నారమొప్పఁగ బ్రాన్కులతో బహుపట్టణ
గ్రామముల్పరికించినారము రమ్యసీమలఁ గంటిమీ
శ్రీమనోహర సౌధహర్మ్య విచిత్రకుట్టిమ భాసితో
ద్దామపూర్ణవిభ పట్టణమ్ము నుదారతంగనుఁ గొంటిమే.

మంత్రి—మీరుసెలవిచ్చినట్లు చూపరులకత్యాశ్చర్య ప్రమోదనాత్రింపై యెచ్చటఁ జూచినను రత్నకాంతులు కనులకు మిఱుమిట్లుగొల్పుచున్నవి. మరియు,

మ-స. సౌధానీకంబు కైలాసనగముగము లన్నాటిగాఁగోయ, శుంభ
ద్వీధీవ్రాతములొప్పక విమలములయి విస్తీర్ణతన్, సద్గృహారా
మాదేయంబౌ మభూపా! యగణితగతినత్యంత మున్నొంపునింపు
న్నాధారా ఘోజ్జ్వలంబై యలరెడుఁగదునయ్యారె, యీపాలిదంతో.

రాజు—మంత్రివరా! బాగుగవర్ణించితివి మనముఖ్యపట్టణమగు రాజమహేంద్రవరంబే గుమ మనభాగ్యంబున నీవీటింగంటిమి. మనపట్టణముకంటె వేయిమడుంగులు శృంగారంబుగ నున్నదనుటకు సందియంబులేదు.

మంత్రి—సువర్ణమయంబులగు గృహంబులు రత్నమయకుడ్యంబులు ననేక దేవాలయంబులు వివిధోద్యాన వనంబులునుగల్గి దేవతానిర్మాణంబుగఁ దోఁచుచున్నది.

గీ. సర్వఫలపుష్పయుత భూజజాలకంబు
శారికానేకశుకపిక సంకులంబు
బహుళనూతన శాద్వలబంధురంబు
సన్నుతిప్రమదవనంబు సరవిఁగంటె?

రాజు—గీ. గోపురంబును దాఁకెడు గోపురములు
గలిగిహాటకమయ శృంగములునుగల్గి
రమ్యమగునట్టి యీసౌధరాజమెవ్వ
రిదో యెఱుంగుమి పోయిసమ్మదముగొల్పు.

మంత్రి—(శ్రవణ మభినయించుచు.) ఓహో

గీ. ఉపనిషద్వాక్య పాఠనయోగ్యలిదిగో
సుస్వరంబున గురువులనుక్తివెంట
నుపరిభాగంబునను నేర్చుచున్నవారొ
వేదఘోషంబు వినవచ్చు వినుము రాజ!

రాజు—(చెవియొగ్గివినుచు) ఔనుసుమీ! వారెవ్వరో తెలిసికొనెదవా?

మంత్రి—కవాటంబు తట్టెదనుగాక.

రాజు—వారెంతయు వేదపాఠనిశ్చల చిత్తులైయున్నారు వారి కాగ్రహము పుట్టునే మోనుమీ.

మంత్రి—అయినఁ గనుఁగొని వత్తును. (అని మెల్లఁగాఁ కవాటముతట్టుచున్నాఁడు.)

బాలు—ఎవరువారు?

మంత్రి—అయ్యా! తలుపుతెఱచెదవా! ఆపైని సమస్తవృత్తాంతంబు వినిపింతును.

బాలు—(తలుపుతెరచివచ్చి) అయ్యా లోపలికి దయసేయుఁడు.

మంత్రి, రాజు—(పోవుచున్నారు.)

బాలు—(ఆసనముల నిడుచున్నారు.)

రాజు, మంత్రి—(ఆసీనులగుచున్నారు.)

బాలు—ఆర్యా! దండము.

మంత్రి—క. రాజమహేంద్రవరము వి। భ్రాజితగతి నేలు విష్ణువర్ధనుఁడను ధా
త్రీజానిసుమ్మువీరలు। పూజితులగుమిమ్ముఁజూడ మోదముఁబొందన్.

నేనువారిమంత్రిని.

బాలు—రాజేంద్రా! మీవంటివారిదర్శనంబున మేమెల్లరముఁ బవిత్రులమైతిమి.

రాజు—మంత్రివరా! చూడవీరు బాలకులుగఁ గన్పట్టుచున్నారుగానిబుద్ధినిబృహస్పతి
నిబోలుదురు. బాలకులారా! మీరెవ్వరు?

బాలు—అయ్యా! మేమువైశ్యబాలకులము. ఇయ్యెడవేదాధ్యయనమొనర్చుచున్నారము.

రాజు—మీ రాజెవ్వరు?

బాలు—క. కుసుమాఖ్య వైశ్యవరుఁడో। యసమానచరిత్రమాకు నాథుఁడ్యుందునుహ్వా
ద్విసగము వొగడఁగ బెనుగొం। డ సత్పురినివాసమొగినిటంజేయునృపా!

పెనుగొండ మొదలగు పదునెనిమిది పురంబుల మాకు వృత్తులు గలవు.

రాజు—మీ గురువెవ్వరు?

బాలు—భాస్కరాచార్యులవారు?

రాజు—బహుసంతసంబయ్యె.

బాలు—అయ్యా మీ రాకకు గతంబేమి? మీ నామధేయంబెద్ది?

రాజు—నేను రాజమహేంద్రపురంబేలు విష్ణువర్ధనుఁడను భూమీధవుండను, క్షత్రి
యకులుండను—ఈతఁడు నా మంత్రి.

సుగంధివృత్తము. బాలురార దిక్కులెల్లవారకం జయింపఁగాఁ
బాలనెంచి భృత్యవర్గ సైన్యసంచయంబుతో
నేలసంచరించి యుండ్ల నిష్ఠురోగ్రమత్కరః
ఖీలబాణ సంఖ్యవారి భీతిలంగఁజేసితిన్.

బాలుఁడు—(తనలో) దిగ్విజయార్థంబరుదెంచిన రాజులతిఁ బోవనేరఁడు. మన మీతని
రాక కులశ్రేష్ఠుండగు కుసుమ శ్రేష్ఠితో ముందుగాఁ జెప్పివచ్చుటమంచిది••
(ప్రకాశముగా) రాజేంద్రా! మీ యాగమనంబు మా శ్రేష్ఠి కెఱింగించినఁగర
మను రాగముతో మిమ్ముఁ గొల్వవచ్చు.

రాజు—అట్లనే చేయవచ్చును. ఆ కన్పించెడు నుద్యానవనంబు మీ శ్రేష్ఠిగారిదేనా?

బాలు—అగును. రాజేంద్రా.

రాజు—అట్లయిన మేమద్దానిఁ జూచివత్తుము.

బాలు—చిత్తము.

రాజు—(రాజమంత్రు లుద్యానవనంబునకుఁ బోవుచున్నారు.)

రంగము—ఉద్యానవనము.

[కన్యకాంబ చెలికత్తెలుఁ బ్రవేశించుచున్నారు.]

ఇందువదన—చంద్రవదన! మనచెలి కన్యకాంబ చెలువం బేచెలులయందును గానరాదు సుమా.

చంద్రవదన—ఇందువదన! చూడుమా కన్యకాంబ హొయలు.

ఇందు—నిజమే చెలీ.

కన్య—ప్రియురాలా! ఈయుద్యానవనంబున సమస్తజాతి పుష్పంబులునుగలవుసుమా.

ఇందు—నిజమమ్మా.

కన్య—మన మీవనంబునఁ గొంతవడి విహరింతము.

చంద్ర—అట్లనే చెలీ! (అందఱు వనవిహారమభినయించుచున్నారు.)

ఇందు—హయగతిరగడ.

మందమందముగాఁగనిచ్చట మలయమలయానిలము సోఁకెను
సందుసందుల కేగకుము మైజాఱుజాఱును ముంజెంగుపిడి
వనిత వనితను కీరవారము పాటపాటవమును వినంగను
మనము మనముల నలగమే యేమన్న మన్నన గాదె మనకది ?
నారినారి కదంబు నెక్కఁగ నాకునాకుల పాటుపట్టెడు
గోరగోరఁటఁ గోయ మా కలిగొట్టు గొట్టఁగఁ జెరుగునాగదె ?
యతివ యతివసతిందుఁ గుజముల కొను. కొను వడంకరమ్మిట
లతిక లతి కమనీయ గతిఁజెనఁ గొనియుఁగొనకదె సాగెబాగుగ
బాల బాల రసాల మిది శుక పాళిపాళిటి కల్పసాలము
కేళిఁగేళిడి యొత్తకుము రాగిల్లగిల్లుము తన్ప్రిమానము
కొమ్మకొమ్మల పూవులను గైకొనక కొనకది యేలపోయెదు
రమ్మరమ్మన నదముకుము విరిరాజి రాజిలు నీకుజంబున.
లేమ లేమరువముల నేనవ లీలలీలగఁ గోపినాడిదె
రామ రా మణిజాజిఁజూడ సరాలు రాలుకు నోడినిబూనుము.
పగలు పగలుగఁ బూలకొంతయుఁ దగులుఁదగులము వేఁడిచేరిను
బొగడ బొగడలఁ దాల్చెదవె చెపి? మొల్లమొల్లము గాఁగఁ గైనిధు

కాంతకాంతనుమాళిఁగోయవె కనక కనకము నేలదాచెదు ?
వింత వింతలు గొల్వనీ కురువేలు వేయఁగ నెంచనౌనటె
బోటి బోటికి యెక్కుమా మొనమాట మాటముఁ గట్టసేయును.
చేటిచేటిపు డౌను దొరికెకు చెలువ చెలువపు లేత మొక్కల
నాతి నాతిలకంబువంట కనంటివంటినఁగాని యీదెస
నీతినీతిలకించు సకుశము నించు నించుక చూడమోదము.
నవ్వనవ్వన సీమఁబొన్నలు ననుచు ననుచు నెఱుఁగవే చెలి
క్రొవ్వక్రొవ్వరి బూలఁజాలఁగఁ గొలగొల యిదేలచి మ్మొద
పమ్మపమ్మయి పోదియూ పిరవాదివాడిన నేమిలాభము
నెమ్మినెమ్మని జూడుమాదెస నేమినేమిటి కింతతొందఱ
యేలయేలకి పొదలమూలద కింతవింతల నెంగుఁజూడను
మాలమాలల కేటికేగఁగఁ బూలఁ బూలలితాంగికోయఁగ
నాకు నాకురు వేసిరులెల నాగనాగరిశీయమ నింపెము
లేకులేకువమీఱ నాదెస దిక్కుదిక్కున నడనటేటికి
యలికియలికి పడంగరా దిభయాన యానవ పుష్పరాజము
వలనువలను దలిర్పఁజేరఁగ నవల నవలతలుండుఁజూడుము
బాలబాలముఁ జేతఁబట్టఁగ నేల నేలతికూనదాఁచెదఁ
జాలజాలము నేసినామిఁకఁ జాలుఁజాలు విరావఁబోదము
దేవదేవవరాంఘ్రిపూజకు ధీరధీగముఁ గోసితెచ్చితె
దేవిదేవికిఁ జాల బ్రియమగు దేవదేవివరించి చూడుము
కొల్లకొల్లగ జాజిమల్లెల గొబ్బగొబ్బున గోసియుంచుము
మెల్లమెల్లఁగఁ బోదమన్నుల మిన్నమిన్నక జాగ చేటికి.
(పుష్పాపచయంబభినయించుచున్నారు.)

ఇందు—కన్యకాంబా ! నీ మేనఁజెమట లుప్పతిల్లినవి. ఇక్కుజంబు పొంతనొకింత విశ్రమింతమా చెలీ ?

చంద్రి—అట్లు చేయుట మంచిది.

కన్య—ఇందువదనా ! చంద్రివదనా ! ఇటురండు. మీపాటలవలన నాకు శ్రమంబారినది. ఉల్లమురంజిల్లినది. బలంబుగల్గినది. నాకు నొరంతయు శ్రమలేదు. అయిన మీ కొకింతసేపు గూర్చుండుట యావశ్యకము, ఇయ్యెడ విశ్రమింతము.

[అందఱు నాసీనులగుచున్నారు.]

ఇందు—కన్యకాంబా! కొంచెము విసరెదమా.

కన్య—అక్కఱలేదు. చెలికత్తెలారా! మీముఖావలోకనమే సుధాకరబింబస్ఫూర్తి కలుగఁజేయుచుఁ జల్లదనంబునొసఁగవేఱు వీవనలేల? విసరుటెందుకు, మీ స్నేహమున కీడగు నదెద్దియును లేదు.

ఇందు—అమ్మా నీ చల్లనిమాటలు మామనంబులఁగరంబానందవారిధి ముంచినవి. నీవత్తవారింటికేగినను మమ్ము నైతము బరిగ్రహించెదవు గాక.

కన్య—నవ్వి తలపంకించుచున్నది.

చంద్రి—అట్లనుమానించెదవేల చెలీ!

కన్య—చెలియలారా! హారిణపోతంబాడొంకఁ దొంగితొంగిచూచుచున్నది. చూడుఁడు.

ఇందు—నీకన్నుల సోయగంబున కోడి మొదుకబడ నెఱచి యడవులపాలై గడ్డిఁగఱచుచుఁ జాటుగనిన్ను వీక్షించుచున్నది. చెలీ!

కన్య—ఈచాయ శ్రవణానందముగ వినవచ్చు నాపుష్పంధయ మృదుమధురఝుంకారారావంబు నాడెందంబలరించుచున్నది వింటిరా!

చంద్రి—నీవేణీ సౌందర్యంబునకోడి షట్పదంబు రోదవెట్టుచున్నది గాని సంతోషంబు నఁజేయు గానంబుగాదుసుమా.

కన్య—ఆకోకిల కూకల నాలకించుము.

ఇందు—కోకిలవాణీ! కోకిలలు కూయునట్లే పురబాలు రొనర్చు ననుకరణధ్వని గాని కేవలము పరభృదారావంబుగాదు. చెంగటఁగీచకారావంబు వినియెదే!

కన్య—వినుచున్నాను. మన మొక్కసారి కోలాటమాడుదమా?

ఇందు—అట్లనే యాడుదము.

(కోలాట మభినయించుచున్నారు.)

కన్య—సకియలారా! ఇఁక చాలింపుము.

చంద్రి—సంపెంగపూవును గొప్పపై నలరించుకొనుచున్నది.

కన్య—చెలియలారా! ఈచాయనున్న భూజంబులు పుష్పవిహీనంబులై సంతానవిరహిత సార్వభౌమునివలె రాజిల్లుచున్నవి, మనము కొంచము దోహదమొనరింతము?

ఇందు—తద్విధానంబే నెఱుంగను.

చంద్రి—నే నెఱుంగుదు. చెప్పెదవినుము. కెంగేల నంటిన మాకందంబును బాడినఁ బ్రేంఖణంబున, దిలకించినఁ దిలకంబును బాదతాడనంబున నశోకయుఁ బుష్పించును.

కన్య—మోమెత్తినఁ జంపకంబును, కౌఁగలించినఁ గ్రోవియు, నుమియఁ బొగడయును బల్కినఁ గోరంటయు, హసించినఁ బొన్నయు, నిట్టూర్పునిగిడించిన సింధువారంబును బుష్పించు.

చంద్రి—అట్లనా చెలీ? చూతముగాక.

(అందఱు దోహదక్రియ సల్పుచున్నారు.)

కన్య—చెలియలారా! ఈవంక జూడుఁడు. అన్నికుజంబులు సంపూర్ణంబుగ బుష్పింపఁజేసితి.

చంద్రి—చూచి సంతసించుచున్నది.

ఇందు—నేను ననేక లతలఁ బుష్పింపఁజేసితి.

[కళావతి ప్రవేశము.]

కన్య—ఓహో! మన కళావతియును వచ్చినది. కళావతీ! మే మొనరించిన వన క్రీడ యందు నీవుండిన బహు రసవంతముగ నుండును జుమీ! మేమనేక వింతల జూచినాము. నీవు రాలేదైతివి గదా. ఏల!

కళా—నేనుజూచిన చిత్రంబులకంటె మీరెక్కడు చూచియుండరు చెలీ!

కన్య—ఏలనట్లంటివి? ఇప్పుడు వచ్చి మమ్మాక్షేపించెదవేమి?

కళా—నిజము చెలీ!

కన్య—ఏమి చూచితివి చెప్పుము?

కళా—గణిక గానవల్లను నాలింగనంబుఁగోరె. ఒక చెంతనొండు తపసీరంభాలింగనం బుఁగావించుఁ జూచితిరా?

కన్య—వనమేడ, రంభ యెక్కడ, చూపుము.

కళా—రమ్మ (అని కొనిపోయి యరటిచెట్టు నలమికొనియున్న తాపసి తరువుఁజూపుచున్నది.)

కన్య—ఇదేమి కళావతీ! పీనిని జూపెదవేల? (అని నవ్వి తిరుగ వచ్చుచున్నారు.)

కళా—పోనిమ్మ బ్రహ్మణ్యుండు గాన గాయత్రి నలమికొనియె. ఇష్వాకునకు రాక్షసీ సంగమం బేటి నడువడి? వీక్షించితిరా?

కన్య—ఆదెచ్చటనద (అని పోవుచున్నారు.)

కళా—(తీసుకొనిపోయి వరద చెట్టు నలమికొనియున్న మొల్లతీగెం జూపుచున్నది.)

కన్య—ఇదేమి. ఇప్పుడున ప్రేంథంగ పెట్టితివి. నీకళాసామర్థ్యం బిద్యోదఁగనపరచితివి.

ఇందు — అనికుంజాంతరంబునఁ గన్నులు మూసికొని నిదురవోవు బ్రాహ్మణుఁడు నాఁడు గండశిలంగన్నారం గనుంగొనుము?

కళా — సఖీమణులారా! హరికరంబులు కందోష్ణంబులై యొప్పెడు. గాడ్పులచ్ఛాయ లందు గోధేనుకావజ్రింబును గడుపార మేసి గోష్ఠంబులనుఁ దోలుకొని వచ్చు గోపాలనికరంబుల కేకలు వినవచ్చెడు. గృహంబుల విడచినలేఁదూడలఁ జూచి వేడ్కఁ బరువిడివచ్చు ధేనుకానికరావభారంబులును జాలశ్రితంబులయ్యెడు. సకల శకుంత సంతానంబులు గోటరంబులఁ జేరుచున్నవి. జంతు జాలంబుల తాకుడుంగంబులం దాఁగ నేగెడు. మనమిఁకఁ బోయిన మేలగు.

కన్య — అట్లనే పోవుదము. (పాడుచుఁ బోవుచున్నారు.)

[రాజు, మంత్రి ప్రవేశించుచున్నారు.]

కళా — చెలియలారా! ఎవ్వరో పురుషులు వచ్చుచున్నారు.

ఇందు — ఎవరో రాజవంశజాలుగఁ గన్పట్టెడు.

కన్య — ఈ యుద్యానవనంబున కొరులు రాఁజనదే! వీరెట్లు లోపలికివచ్చిరో తెలియకున్నది.

కళా — మనము దొందరగాఁ బోవుదము. (వడిగాఁ బోవుచున్నారు.)

(రాజు, మంత్రి యడ్డము వచ్చుచున్నారు.)

రాజు — తరుణీమణులారా! వెడలెదరేల?

(తనలో) మేము వచ్చితిమని గాఁబోలును వీరేగుచున్నారు. మేమింకను గొంతసేపు రాకున్న బాగుగ నుండునేమో! రాకున్న నేమి? వీరెల్లయెన నేఁగుబ్రియత్నంబుననే యుండిరి. కాకున్న నివ్వన భూజంబులఁ దిలకించుచు మందగమనంబునఁ బోవుచుందురు. ఇప్పుడు వడిగ బోవుచున్నారు. అయ్యో! కేకవైరువా?

గీ. కాంతిసదనలార కమనీయవపులార
సుందరదవలార కుంభినంధ్రి
మందగమనలార మాటాడిపోవరే
యిందువదనలార యిదిగో యిదిగో.

(ఇందువదన వెనుకకుఁ జూచుచున్నది.)

రాజు — సచివా! చూడుము. నావంక నానందశాంతిరెట్లు చూచుచున్నదో! తారకాగణమధ్యంబునఁ జంద్రరేఖయుంబోలి యొక్కకన్యక వారిమధ్యనున్నది. చూడుము,

మంత్రి—నిజము రాజా! దాని నడకతీరు మేని సొగసుఁ దిలకించినఁ గేవలము మర్త్య భామినిగాలేదు.

రాజు—సత్యము. మనుజభామల కిట్టి సౌందర్య మెక్కడిది?

శా. ఈతన్వీమణి నెప్పుడైన గిరిశుం డీక్షించెనా యేల సం
క్షోభాత్ముండయి యర్ధదేహమునకుం దెంపెక్కఁ గానిచ్చునే
శీతాంశుప్రతిమాననం గనినలక్ష్మిన్ వక్షమం దెప్పుడున్
జేతోమోదముతోడఁ దాల్చునె కడున్ హేలాగతిన్ వెన్నుఁడున్.

ఇట్టి రూపవతి నెందునుఁ జూచియుండలేదు. అయ్యో పోవుచున్నదే!

మంత్రి—ఏబాలిక యైననేమి? దిగ్విజయార్థంబరుదెంచి మధ్యనిట్టి యూహలం జేయరాదు. అంబరమణి యపర దిగ్భాగంబున కరిగె. మూఢుని హృదయంబు కరణి నంధతిమిరం బజాండకరండంబాక్రమించుచున్నది. నిశాపతి కిరణజాలంబులును బొడసూపు. ఈరాత్రియు ద్యానవనంబతిక్రమించిపోయినఁగాని భావ్యముగాదు

గీ. సర్వసర్వంసహా చక్రమధికపరి
పాలనాశీల పరపార్థివభీమనీకుఁ
గొదువయే కన్యకామణుల్ కొమ్మకొఱకుఁ
దగవిజితాధికారుఁడ వగుటభూప.

ఇంతియగాక నా స్త్రీ కులశీల వృత్తంబు తెలియంగక ముఖావలోకనమాత్రంబునఁ గామించి తద్వ్యథా పరవశుల రగుట తమవంటివారి కుచితక్రియగాదు.

రాజు—మంత్రీ! యేల నట్లనియెదవు? సత్కులప్రసూత గావున నే నా మనంబా కన్యకాలలామచే గ్రహింపఁబడియె. కాకున్న నాకిట్టి మోహంబేల జనించు?

మంత్రి—పరకాంతా సహోదరుఁడవని యవనియందు వన్నెకెక్కిన నీకిట్టి మనోవ్యథ కూడనిది.

రాజు—పూర్వజన్మసంబంధము లేకున్న నిట్టిమనోవ్యాపారములకుఁ గారణముండదు. ఆవనితామతల్లిం జూచిన దాది దురంత నితాంత తాంత సాయక సాయక పరంపరోద్భూత యుగార్చిర్చిర్కీలలచే నా మనం బెటియుచున్నది.

సీ. పాలమున్నీటిలోఁ బరగఁ బుట్టినచిన్ని కన్నె గాకిది మర్త్యకన్యగాదు
మంచు గుబ్బలిరాజు మురువంబుగాఁ గన్న కన్నె గాకిది మర్త్యకన్యగాదు

తొలిపలుకులసామి కులుకుమోమునమున్న కన్నె గాకిది మర్త్యకన్య గాదు
పదినూరుకన్నులవాని యిల్లాలైన కన్నె గాకిది మర్త్యకన్య గాదు
జొరయీచానమేని సోయగముఁగన్న । నెట్టిజడదారి కేఁడైన బెట్టిదముగఁ
బువ్వువిలుకానివాఁడి తూపులకుఁగలఁగ । కన్నెయెదలోననిఁకమన మన్నెంతొ.

మంత్రి—రాజేంద్రా! రాత్రికావచ్చుచున్నది. ఆకన్యకామణింగూర్చి యుదయమున విచారింతము గాక నేటికి మరలిపోవుట యుచితము.

రాజు—ఎట్లయిన నాకన్యం దెచ్చి నాకుఁ బరిణయంబొనర్ప నూహింపుము.

మంత్రి—ఇంత మోహపాశబద్ధుఁడవు కాకుము. ఏమైనదన్న నగుబాటుకినము. ఎట్లు యీప్రయత్నం బొనరింతును?

రాజు—నీవట్లు సేయుదువన్న నాకుఁ గొంచెము ధైర్యము కల్గుచున్నది. ఇట్టిబాలిక నుద్వాహంబయినవాని జన్మమే జన్మము?

మ. గిరిరాట్పుత్రికయో పయోధిసుతయో గీర్భామయో లేక నా
పురుహూతప్రియయో వసంతరమయో పుష్పేషు నర్ధాంగియో
కరమాశ్చర్యము గల్గుచున్న దివలోఁ గాకన్ విలాసాఢ్యమీ
ధరకేతెంచిన యూర్వశీతరుణియో తథ్యంబు నుమ్మెంతయున్.

మంత్రి—రాజాగ్రణీ! సాధనోపాయంబులఁ గార్యనిర్వాహకము నొందవలెఁ గాని సామాన్యపంచజను లైనడినట్లు వగలంబొగలుటఁదగవు గాదు.

గీ. నిముషయుగ్మంబులోపల నీరజాక్షి
నిచ్చటకుఁ దెత్తు సాధ్యవహాదేనీ నేఁడు
తెల్లవాఱంగఁ దగువిధమెల్లయరసి
శాంతిఁబూనుఁడు మీమది సంతసముగ.

రాజు—మంత్రివరా! నీనుడువులవలనఁ గొంతసంతసంబగుచున్నది. కాని యక్కన్యకాలలామను బొడగన్నదాది నామనం బాలన్నీమణివెంట నంటిపోయె. ఆహా! ఆయెలనాగ సోయగం బత్తులకుఁ గట్టినట్లాయెఁగదా? పునరాలోకన భాగ్యం బెప్పుడగునో?

మ. మెరుపుందీవెమబోలె, నప్పడతి, యామీనాంకసద్రాజ్యల
క్ష్మీరహీన్ గన్నులకైకప్పడియుహా! బుద్ధ్యోరుమోహాబ్ధిలోఁ

నౌకరు—అయ్యా! మా శ్రేష్ఠిగారి యానతి లేనిదే యీయుద్యానవనంబునఁజొరనేరికిని వశముగాదు.

మంత్రి—ప్రొద్దుండగనే వచ్చితిమి. చోద్యంబులఁ జూచుచుండఁ జీకటిపడినది. నీవు బహుయోగ్యుఁడవు. ఈరాకగాని మాకీ రేయివలయు భోజనసామగ్రులఁ దెచ్చి యొసఁగఁగలవా?

నౌకరు—మహాప్రభూ! అట్లనేచేసెద.

మంత్రి—నీకిదే పసదన మొసంగుచున్నాఁడను. మాకువలయు వానినన్నిటిని జాగ్రతపెట్టింపుము.

నౌకరు—అయ్యా! మీ రీరేయి నీచంద్రశాలలో నివసింపుఁడు. మీకుఁగావలసిన పదార్థంబులఁ దెచ్చియిచ్చెద.

మంత్రి—అట్లనే చేసెదము.

రాజు—(తనలో) ఈరేయి యిచ్చటనేయుండి యీచిన్నదాని నైజవృత్తాంతంబీ నౌకరువలనం దెలిసికొనెదఁగాక మంచిది మంత్రివరా! ఈనౌకరు చెప్పినరీతిని నీచంద్రశాలయం దీరేయి గడుపుదము.

మంత్రి—చిత్తము రాజేంద్రా! నౌకరా! చంద్రశాలకుం దోడ్కొనిపొమ్ము.

నౌకరు—ఇటు.

(రాజు, మంత్రి చంద్రశాలం బ్రవేశించుచున్నారు.)

రాజు—నౌకరా! ఇంతకుముందీ మార్గంబునఁబోయిన కన్నియయెవ్వరు?

నౌకరు—అయ్యా! అందులో నొక కన్నియ మాయేలికయగు కుసుమశ్రేష్ఠి కొమరిత, తక్కినవారామె చెలికత్తెలు.

రాజు—మీదొర యేకులమువాఁడు?

నౌకరు—వైశ్యకులము. రాజేంద్రా!

రాజు—అట్లయిన వైశ్యకన్యకామణి. రాజకన్యయని మది నువ్విళ్ళూరితిని అయ్యో! నేమి? క్షత్రియునకు వైశ్య శూద్రుల కన్యకల వివాహ మాడవచ్చునని యున్నదిగదా. ఇట్టి సౌందర్యముగల స్త్రీలు భూమి నెందైనఁగలరా? ఏమివింత!

గీ. భాగ్యభోగ్యములకు నాలవాలమరయ
సిరికి వాసంబు లక్ష్మికి నిరవుపట్టు

పరఁగ నైశ్వర్యమునకును బట్టుకొమ్మ
వైశ్యకులమది యుద్ధరా! వసుధయందు.

మంత్రి—రాజేంద్రా! నిజము వాక్రుచ్చితిరి. క్షత్రియులకెట్లు వైశ్యకన్యలభ్యమగును? దురాశ దుఃఖమునకు మూలము. ఇఁకనిట్టి వెఱ్ఱియూహల నుడుగఁదగును. రాజకన్యయని యెంచి నేనట్లు నుడివితిని గాని వైశ్యకన్యయని తలంచినచో నేనట్లు చెప్పను. ఆనారీమణి సోయగంబుఁగన్న క్షత్రియకన్యయని యూహించితిని గాని వైశ్యబాలికామణియని తెలిసికోఁజాలనైతి.

రాజు—మంత్రివరా! ఆవైశ్యబాలిక నామధేయంబునకై సుకృతంబువడసిన యక్షరంబులెవ్వియో కనుంగొనుము.

మంత్రి—సేవకా! ఆబాలామణి నామంబెద్ది?

నౌకరు—అయ్యా! కన్యకాంబ.

రాజు—ఇంతకుమున్ను కుసుమశ్రేష్ఠియకులశ్రేష్ఠుండని వైశ్యబాలురు వాక్రుచ్చియున్నారుగదా! ఆయన కూఁతురే కాఁబోలును.

మంత్రి—నిజము. మనకిప్పుడేమి చేయుటకు వీలుగాదుగదా, సందర్భానుసారముగ నెల్లి యోజింతము. మనమీ రేయియిట సుఖముగ నిదురింతము.

రాజు—మంచిదాలాగుననే చేయుదము. ఉదయమునఁ జేయవలసినదెద్ది?

మంత్రి—మనము వచ్చితిమని కబురుపంపుదుము. మనలను దర్శించుట కాతఁడే వచ్చును.

రాజు—మంత్రివరా! మనసేనల వీలగుచోట్ల విడియునట్లు చేసితివా?

మంత్రి—సుఖంబగుచోట్లనే యుంచితి. ఆసుఖంబు వొరయనేరదు.

రాజు—సేవకా! నీవేగి మాకువలయు పదార్థంబులఁ గొనిరమ్ము.

సేవ—మహాప్రసాదము రాజేంద్రా (పోవుచున్నాఁడు.)

రాజు—మంత్రివరా! క. భూపతులందఱు నాకుఁ
రూపింపఁగ నరులఁగట్టి ప్రోవులఁగనఁగా
నేపగిది నీతఁడున్మన
కాఁపుంగొరకయి యుండుఁగారణమేమో!

మంత్రి—పెండ్లికిఁబోవుచున్నప్పుడా మనరాజసము చూపుటలు? పిల్లనియ్యవన్నతరువాత నేలాగున నది తప్పదు.

రాజు—అగును. నీవుచెప్పినదే యుక్తి.

గీ. ఈయుకున్నవాని కిహమునఁ బాపసం
చయముతోడ నిలువఁ జనునె సచివ
తరమె యేరికైనఁ దప్పించుకొనరాదు
వారియాగ్రహంబు మీఱఁగాను.

మంత్రి—నిజము. ఇప్పుడెందుకు? మనము వడిగా మాటలాడితిమా జనులొండువిధం బున భావింతురు.

రాజా—మంత్రివరా! ఎన్నిప్రస్తావనలు తెచ్చినను వానినన్నిటిని దిగఁద్రొక్కి యా కోమలాంగిపై జనించిన మోహంబు మిక్కుటమై వెల్వడుచున్నది. ఈరేయి నిదురించునట్లులేదు. ఆ సుందరాకారము నాకన్నులఁ గట్టినట్లుండి రెప్పలను వాల్పనీయదే.

ఉ. అద్దిర! దానిమోము సొగసానుర వేశ్యల యందుకూన్యమా
ముద్దులగుమ్మఁ గౌఁగిటఁ బ్రమోదము పుట్టఁగఁ జేర్పకున్నడన్
నిద్దురవచ్చునే నిశిని? నిల్వఁగనిచ్చునె మారుఁడెంతయున్?
దద్దయు వన్నమింపగునె? తాల్మితనర్చునె? జీవముండునే?

మ. తలిరుంబోఁడులులేరె? చక్కఁదనముల్ దైవారదే? వారలీ
యలివేణీమణిఁబోలఁజాలుదురె? సన్యాసౌఖ్యముల్ దీనికిన్
గిలకింపం దపమేఁది బంటులబలెన్ దీవ్రితమోహంబునన్
జలితస్వాంతముతోడ వెంటఁదిరుగన్ గాంక్షింపరే? భూస్థలిన్?

గీ. అబ్జభూలీలఁదాల్చు నీయతివమోము
హరివిలాసంబుఁబూనునీ యబలనడుము
కదళికాకుందములఁబోలుఁ గాంతయూరు
యుగ్మమయ్యారె బంగారు యువతిమేను.

క. ఎవ్వరిదానవునీవే। రెవ్వతెయని యడుగనైతి నెవ్విధినైనన్
జవ్వనితో మాటాడక। యెవ్వడిసేవచ్చినాఁడనిచ్చెంగటికిన్.

అహా! ఎంతవెఱ్ఱివాఁడనైతిని. ఆయువతీలలామతో మాటాడుభాగ్యంబైనఁగల్గలేదుగదా. ఈవిరహానలం బెట్లోర్తు.

మ. పలుకుల్ వేలిక శైలమంత్రివర! యప్పద్మాక్షిఁ జంద్రాననన్
దలిరుంబోఁడిఁ జోకారపుంగరిలె నాతన్వంగి బంగారుబొ

మ్మలసద్రత్నశిలాకవంటి మొలకల్ మాణిక్యముల్ ముద్దుఁబ
ల్కులరాచిల్కమ్మగేత్కుణల్ మఱవ నాకుల్ దుష్కటంబౌనిఁకన్.

మంత్రి—జనవరా! ఇంతమోహంబుకల్గినవాఁడవని యెప్పుడు నెంచనైతి. చాలరాత్రియైనది. ఇఁక. నిదురింపుము. శోఁపకడయామోహింతము. చంద్రోదయంబునయ్యె. ఇఁకవిశేషరాత్రి యుండునట్లు తోఁచదు.

రాజు—ఆహా! ఈవెన్నెలవన్నివలెనన్నేఁపదోఁడఁగెఁగదా! ఈ రాత్రి మా రామామణి నామస్మరణముతప్ప నీ విరహానలబాధలనాన్పి రక్షించు నుపాయాంతరంబొండు చూపట్టదు.

మ. స్మరియింతుల్ మదవత్కుమారమహాసామ్రాజ్యప్రాజ్యేందిరన్
హరిణాక్షిన్ మఖవాశ్మనీలచికురన్ జంద్రాననన్ సుందరిన్
హరిమధ్యన్ శుకవాణిమత్తగజయానన్ నెచ్చెలిన్ మన్మనో
హరపంచాయుధసాయకంబు నెదలో నశ్రాంతముల్ బల్తుమిన్.

మంత్రివరా! ఒక్కమాటవినుము.

ఉ. చిన్నతనంబునుండికడు చెల్మివహించితి నీపయిన్ నను
మన్ననఁజేసి వేగనభిమానముఁబూని మదేభగామినిన్
వన్నెలచిన్నికన్నియననశ్యము నాకొన గూర్పుమయ్య లే
కున్నవిరాళిపాల్పడనగున్ దురఁబ్రాణము వీడఁగానగున్.

ఇదంతయునిజము. మోమోటమింతైనలేక చెప్పితి. నీవనుంగుజెలికాఁడవుమంత్రివియగుటంజేసి కొంచెమైనదాఁచక చెప్పుచున్నవాఁడ.

చ. చెలిమిపొలంతులింటికినిఁ జెచ్చెరఁదోడ్కొని పోవుచుండఁగాఁ
గలకలనాడుహంసతతి కాళ్ళకునడ్డుగఁ దోలుకొంచుఁ గో
కిలపలుకుల్ వినంబడ నొకించుకనుల్కుచుఁ బోయినట్టి యా
యలికులవేణిచక్కని యొయ్యారము నామది వేడ్కఁగోల్పెడిన్.

క. రంగారు నా యొయ్యారపు। బంగారపుఁ గీలుబొమ్మ పటుతరమగు మేల్
సింగారమెంచుకొనియెద। నంగజానిఁ బాపుమంత్రి మదిగాదిభునిన్.

మంత్రివరా! దరిలేని మోహంబు నాపాలఁబడియెఁగదా!

ఉ. ఏటికి దేశమంతయును జయింపఁగ నాపురివీడివచ్చినా
నేటికిపోకవంతలబడి హీనతవంబులనార నీపురం

చేటికి నేగుదెంచితివి చెల్లటువచ్చెను గాంతయౌవనం
చేటికి జొచ్చినాఁడఁ జెలియేటికిఁ గన్పడె నాదుకంటికిన్.

చ. కనఁబడె నేమినాదుమది గాఢతరంబగు మోహమేలసం
జనితమునయ్యెఁ బెండ్లియగు సమ్మదమేల జనించెనద్దిరా.
వనజభవుండు నాముదుట వ్రాసెనొ వ్రాయఁడొ యీసతీలలా
మను భువిఁ బత్నిఁగాఁ బడయు మానితభాగ్యము మూఁడుబంతులన్

మంత్రి—రాజేంద్రా! అదిగో తెల్లవాఱవచ్చె.

క. తూరుపు తెలతెలవాఱెను। వారకఁ గుక్కుటములఱవఁ బరగెను మింటన్
దారలు తేజంబఱెగ్రహ। వారము నందీపరాజి వరలె వెలవెలన్.

క. తమ్మికొలంకులలోనన్। జుమ్మని యళిరాజి వ్రాలు సొప్పగయుము లే
లెమ్మయని తమ్మిలవే। నిమ్ముల మేల్కొలుపు రీతి నెంతయు రాజా.

చ. కమలినికాంతుఁ బాసినిశి గాఢవిచార దురంత బాధలన్
సుమశరు కాకలన్ మిగుల సొక్కి నటించును గల్వవైద్యుఁడా
ప్రమదకు నౌషధంబొసఁగఁ బట్టినదిక్కు కరండమో యనం
గుముదహితుండు చూడుమదిగో యుదయించెడుఁ బూర్వదిక్కునన్.

రాజా—మంత్రి! తెల్లవాఱినదా! అట్లైన నిఁక పోవుదము పద మన సేనలేమైనవో
చూడవలసియున్నది.

(నిష్క్రమించుచున్నారు.)

## 3 రంగము:—నగరేశ్వరునాలయము.

[కుసుమసెట్టి, గంగిసెట్టి, భద్రిసెట్టి, మొదలగువారు ప్రవేశించుచున్నారు.]

కుసు—భద్రసెట్టీ! మీవర్తకంబు లెట్లున్నవి? మనవారందఱు క్షేమముగనున్నవారా?

భద్రి—గీ. వైశ్యనాయక సేమంబవారితముగ
మాకుమా వారికిని మహాత్మనిరతము
మాన్యచారిత్రి యెప్పుడు మాకుశలము
నగయుచుందువు గాన లేదయ్య కొఱఁత.

కుసు—సమస్తమునకు దైవమే కారణము. అందఱికి నిచ్చుటకు దైవమా నగరేశుఁడే
మూలము. మన నగరేశ్వరునకుఁ బూజాదికములు క్రమంబుగఁ జరుగుచున్నవా?

గంగి—జరుగుచున్నవయ్యా.

[వైశ్యబాలురు ప్రవేశించుచున్నారు.]

కుసు—బాలకులారా! ఎచ్చటినుండివచ్చుచున్నారు? విశేషములేమి?

బాలు—ఉద్యానవనంబు చెంతనున్న చంద్రశాలవెడలి వచ్చుచున్నాము. సరేకాని

ఉ. రాజమహేంద్రపట్టణ విరాజితసత్ప్రభుఁడూర్జితాఖిల
భ్రాజితదీప్తిసాంద్రుఁడు ధరాతలసంవృతకీర్తిచంద్రికా
రాజితకాంతిధౌతగిరి రాజవరాభ్రము వల్లభాహిరా
డ్రాజితశైలదేవతరు రాజశరోగ్రుఁడు వచ్చెఁగంటిరా?

కుసు—ఎవరెవ్వరు?

బాల—అయ్యా! రాజమహేంద్ర పట్టణాధీశుండగు విష్ణువర్ధన భూదేవేంద్రుఁడరుగు
దెంచినాఁడు. మీకుఁదెలియనేలేదా? ఎంతపని!

కుసు—మత్తకోకిల. రాజువచ్చినకారణంబు బిరానఁదెల్పఁగఁగోరెదం
బూజితార్యసుధీవరోత్తమ ముఖ్యులార విరోధిరా
డ్రాజయంబెదఁగోరివచ్చినకాశ్యపీవరుఁడో సము
త్తేజమొప్పఁగ సఖ్యమెంచెడు దివ్యభావియొ యెంచఁగన్.

బాలు—మాకుఁదెలిసినదానిం జెప్పెదము వినుము.

క. కామించిదిక్చయంబుల। భూమహిళగతింజయించి పోఁడిమిమీరం
గామహిని సార్వభౌమ య। శోమకుటముఁబొందఁగోరి జూమివెలువడియెన్.

కుసు—అట్లయిన నూరకపోఁడు. అతఁడేసంతతివాఁడు?

బాలు—ఈతఁడు పాండురాజసూనుండగు నర్జునున కేడవతరమువాఁడు క్షత్రియుఁ
డు. విష్ణువర్ధన నామధేయుఁడు. బహుబాహు పరాక్రమశాలి.

కుసు—మీరీరాజుచరిత్రం బెట్లెఱుంగుదురు?

బాలు—ఆయనవలననే వింటిమి.

కుసు—అట్లవా! ఏయేదేశంబులఁజయించె? ఆవృత్తాంతంబు మీరెఱింగినయెడలవాక్రు
వ్వుఁడు.

బాలు—వారిమంత్రివలన వినియుంటిమి. చెప్పెదవినుండు.

కుసు—మంచిది వాక్రువ్వుఁడు.

బాలు—శ్రీగౌతమీ కూలంకషపవిత్రాంబుక్షాళితపారజనజన్మకల్మషంబగు,మహితమా
ర్తాండదేవ పరమేశాక్షీణకరుణాకటాక్ష సంజనితసార్వైశ్వర్య శోభితంబును

నిరంతరయాగదీక్షాపరాయణ విప్రశ్రేణ నోదీర్ణసంపూర్ణ రాజరాజాధ్వరకృతభూవల్లభపరిశోభితంబును, వేదవేదాంగపారంగతాంతరంగరంగద్ధిపరాభూతచతురాస్యబ్రహ్మకులరాజితంబును, సకలలౌకికకార్య నిర్వాహకకళాధురంధరబహుబహుమానవ దుర్యోగిసముద్యత్యనవద్యంబును, రాజరాజకుమార ధిక్కరణోద్ధత్యపరాక్రమక్రమక్రీడా విరాజితరాజకుమారవారగంభీరఘనాఘననిర్ఘోషసన్నిభోదగ్ర వీరవారాలాపసంకులంబును, రత్నధనధాన్యదేవచ్ఛదకాస్తీరజన్మహిమవాలుక హిరణ్మయరజితమృగనాభిచందనాదిశోభిత విత్తార్ధకావికరాంచితపణ్యవీధీప్రకాశితంబును, నిరంతరయాగదీక్షాపరాయణవిశాలినోదీర్ణసంపూర్ణ రాజరాజాధ్వరకృతధనాఢ్యవైశ్యవరాన్వితంబును, నిరంతరద్విజసేవాధురీణకృషిశాస్త్రకౌశలత్వానిజకులాచారప్రవర్ధమానచాతుర్వర్ణ్యాభిరామంబును, భూదేవీఫాలభాగఘటితకస్తూరీతిలకంబునా వెలయు రాజమహేంద్రవరపురంబుఁ బాలనంబు సేయుచు నొక్కదినంబున.

కుసు—తరువాత నేమయ్యె?

బాల—ఒక్కనాఁడు దిగ్విజయంబు సేయఁగోరి సేనాసహితుఁడై రథంబుల నెక్కు సారథులును గజంబుల నెక్కు మావటీకులును, దురంగంబుల నారోహించు రాహుత్తగణంబును గదాకుంత పరశుపట్టిసప్రాసశక్తి కృపాణప్రాతంబు ధరియించు వీరభటులును వందిమాగధబృందంబులుఁ బలసిరా బయలు దేరి దేశంబు లెల్ల జయించి నరాధిపు లెల్లరును నరులఁగట్టనలరుచు.

మత్తకోకిల. అంగవంగకళింగ భూములనాంధ్రబర్బరదేశముల్
రంగుగాఁగర్ణాట సౌరమరాట కొంకణదేశముల్
పొంగుచున్నపాళకోంకణ పుణ్యఘూర్జరదేశముల్
భంగపాటొదవంగఁజేసెను వైశ్యపుంగవఁడింటిసే?

ఆర్యా! యింక ననేకదేశంబులుగడచి నిజపురంబున కరుగుచు నీపురంబుగాంచి నిలిచి మాకడకరుగుదెంచి యీపురం బెవ్వరిదని యడుగ

గీ. కుసుమసెట్టిది యీపురివసుమతీశ!
యనుచుఁ జెప్పంగ మనమునన తిముదంబు
నందిమిముఁ జూచు వేడుకసందడిఁగొన
వైశ్యకులదీపకా! యిటవత్తువనియె.

కుసు—ఇప్పుడెచటనున్నాఁడు? మీ రెప్పుడుచూచితిరి?

బాలు—నిన్నటిరేయిచూచినారము. రాత్రియెచ్చటవిడిసెనో తెలియదు. తమకుడారంబులనే యుండెనో.

కుసు—నే నాసహితంబుగవచ్చెనా?

బాలు—అట్లనే యెంచెదముమహాత్మా.

కుసు—రాత్రియేనాతో నేలచెప్పకపోతిరి?

బాలు—అయ్యో! తమదర్శనంబుకాదయ్యె. ఏమిసేయఁగలము?

కుసు—సమస్తముదైవాధీనముగదా! మనకువీఁడేల యుపకారంబొనర్చును? వారికోరెడునదేమి? కప్పముకట్టుమనెదరు కాఁబోలును. కట్టుదము. రత్నంబులాదిగాఁగల యపూర్వపదార్థంబులఁగానుకయిడి యంపివేయుదము సిద్ధంబుగావింపుఁడు.

బాలు—వైశ్యకులప్రదీపా! రత్నంబులు మొదలగువానినిరాజునకీయఁదగునా? అతండూరకొనకయుంక నేమి యడుగునో గాన కస్తూరి యరఁటిపండ్లు నారికేళంబులు ద్రాక్షఫలంబులు శర్కరతాంబూలంబులుపాయనంబులుగ నొసంగుట యుత్తమము.

కుసు— మ. నిజమో బాలకులార మీనుడువులున్నిర్వాదయోగ్యంబులో
నుజముల్ ధనిధులాఢ్యులంచు నెపుడున్ శుంభన్మహాగౌరవం
బుజనించున్ మదిలోనమిమ్ములఁగరంబున్ ధాతపృథ్వీస్థలిన్
సృజియించెన్ నిజలోకకల్పనకళాశీలంబు కీర్తిన్ గనన్.

బాలకులారా! మీయోజన గణ్యతరమైనది. అట్లనే యొనరింతము.

గంగిసెట్టీ! వీరానతిచ్చినప్రకారంబుగ సర్వము సిద్ధముచేయింపుము.

గంగి—ఇప్పుడే సమస్తము నాయత్తపఱచెదను.

కుసు—వైశ్యవరులారా! వింటిరా! ఆధ్వనియేమి?

మ. స్ర. ప్రళయానేహోంబుభృద్ఘోరరసితనిభసంతానభీత్యాప్రదంబై
కలితామర్త్యనురోద్యద్ఘనమథనభవత్కుంభినిర్ఘోషమై, ని
ర్ధళితాష్టాశాధినాథోద్ధురవిచలితహృత్క్షోణిధృత్సాంఘాతికంబై,
కలిసంయుగ్భీమసేనాకలకలరవమై, గ్రాలునే శబ్దమొక్కొ.

సేవకా! నీవేగియాధ్వనికింగలగారణ మారసిరమ్ము.

సేవ—చిత్తముదేవరా! అనిపోయి మఱలివచ్చుచున్నాఁడు.

కుసు—చూచివచ్చితివా?

సేవ—చూచివచ్చితినయ్యా;! గజతురగ వీరభటసంకులంబగుసైన్య మరుగుదెంచు చున్నది.

కుసు—బాలకులారా! మీచేవాక్రువ్వబడిన రాజుకాఁడుగదా!

బాల—వారే రాజా!

కుసు—గంగిసెట్టీ! యిచ్చటఁదివానులఁ బఱపింపుము.

గంగి—వేయించుచున్నాఁడు. దేవా! వేయించినాఁడ.

[రాజు మంత్రి ప్రవేశించుచున్నారు.]

కుసు—ఎదురేగితోడ్కొనివచ్చి యాసీనులంజేయుచున్నారు.

మేఖలిలసితము. గోత్రాధీశ్వర కువలయమునమా। గోత్రంబెల్లను గురుమహిమవిధా
పాత్రంబయ్యెనుబహుముదమందవే। చిత్రంబయ్యెడుసిరులలరునిఁకన్.

మహాప్రభూ! మీరాకవలన మేమందఱముఁబవిత్రులమైతిమి. మాపూర్వపుణ్యాంబులుఫలించె. మాకోర్కెలీడేరె. పూర్వజన్మసత్కర్మములం జేసికాక మీవంటివారి దర్శనప్రాప్తికానేరదు. ఈకానుకలఁ బరిగ్రహింపుము.

రాజు—(పరిగ్రహించి) మీరిప్పుడొనర్చిన సత్కారములకుఁ గడునలరితిమి. మిమ్ముఁజూచు భాగ్యంబునుజేకూరినది. మాభాగ్యవశంబున మేమియ్యెడకురాఁగల్గితిమి. అయ్యా! మిమ్మిప్పుడుచూచుటదితప్ప వెనుకచూచియుండలేదు. ఇంతటినుండియు మనమితరేతర స్నేహభావంబుంచుకొనుట కర్తవ్యము. స్నేహము కంటె బాంధవ్యంబెక్కుడగునదికాదు. బాంధవ్యంబును సమకూడిన భాగ్యంబు వేఱచెప్పనేల? మమ్మితరులవలె భావింపఁజనదు.

కుసు–మ॥స్రగ్ధర. కుసుమాఖ్యోద్యద్వ్యుఁడన్ వైట్కులగురుఁడను శ్రేష్ఠీశినుత్రామవింటే
వసుధాభాగంబునందున్ వఱలెదువధిపా వైశ్యవాపంబు లౌచుం
బస మీర్గంబట్టణంబుల్ పదునెనిమిది తత్పాలనం బేవహింతున్
వసతింగావింతునేనీ వరఘనకుధరా వాసరాజంబునందున్.

అయ్యా! మీకిదివఱకుఁ దెలియనికతంబున నావృత్తాంతంబింతగాఁ జెప్పవలసె. మీకుఁదెలియునంత ప్రాముఖ్యతలేమింజేసి నన్ను మీరెఱింగియుండరు.

రాజు— తోదకము. సరసవచోనిధి సారమతీ ని

స్నరయఁగఁగూరిమి యంకురితంబై
తెలుఁగక యుండును ధారుణిమీఁక
ల్లరకును నేమమె? లాలితరీతిన్

కను— తోదకము. భూవరమాకిలఁ బోఁడిమిమీఱన్
వావిరినేమ మవారితరీతిన్
మీవరవిక్రమమే మముఁబ్రోవం
గావనుధన్ వెత గల్గునెయెప్డున్?

రాజా—కుసుమశ్రేష్ఠీ! మాయందు నీకుఁగల గౌరవాతిరేకముచే నట్లు నుడువుచుంటివిగాని నేనిన్నేవిధంబునఁ బ్రోచుచుంటిని? నారక్షణావశ్యకత్వము నీకేటికి?

కను—అట్లనఁజనునా! మహారాజా! మీవంటి సత్పురుషులుండుటంజేసి లోకంబున వారికెట్టియాపదలునుగాని యొదవనేరవు. వీరాధివీరుండవగు నీచారిత్ర చక్రమే మావంటివారి కాధారము.

రాజా—ఈయాలయం బెవ్వరిది?

కను—రాజేంద్రా! ఇది ఫాలలోచనావతారుండగు నగరేశ్వరుని యాలయము.

రాజా—భళీ! మీకు దైవభక్తియైశ్వర్యము రెండును సమానముగ నుండును గదా!

గీ. దైవభక్తియు నైశ్వర్య మోవణిక్కు-
లాంబునిధిపూర్ణ రాకాహిమాంశుమూర్తి
మీకులంబునఁగాని మఱేకులంబు
నందునేఁగాన భూమిపై నెందునేని.

కను—రాజేంద్రా! మన యైశ్వర్యములకు మూలాధారంబు దైవంబేగాన దైవభక్తి లేకయుండుట కృతఘ్నతగాఁదలంచెద. అందఱికంటె మీకెక్కుడుగనుండును.

రాజా—అట్లనఁజనదు. ఆవిషయమై మీతరువాత చెప్పవలయునేగాని మేమగ్రగణ్యులమని నేఁ జెప్పఁజాలను.

కను—అట్లుగాకున్న మీకఖండభూమండలాధిపత్య ప్రాప్తి గలుగుటకుఁ గారణమేమి మహాత్మా? మీపూర్వపుణ్యమఖండమైనది. మీతపస్సు మంచిది. మీబోఁటివారి దర్శనమాత్రమున నాగామి సంచితప్రారబ్ధాఖ్య పరంపర లగ్నికణంబులఁ బడిన

దూది పింజలవలె భస్మీపటలంబులగును. మీముందట మాయైశ్వర్యమెంత, మా దైవభక్తియేపాటిది ?

రాజు—సీ. పాథోధికన్యకా పరమేశ్వరీకృపా వాసరాజంబుమీ వైశ్యకులము
దేవతాబ్రాహ్మణాధిక వినిశ్చలతర భక్తిపూర్ణంబుమీ వైశ్యకులము
కటుతరదారిద్ర్య బాధితదీన గీర్వాణభూజంబు మీ వైశ్యకులము
విశ్రాణనాదిక విశ్రుతసద్గుణ వర్యుదీర్ణంబు మీ వైశ్యకులము
భవ్యకీర్త్యాస్పదంబుసంపత్కరంబు, ప్రథితయాత్మేశభవముమీ వైశ్యకులము
చిరతరైశ్వర్యభాగ్యభోగ్యరుచిరాళి, బంధురంబెన్నధరణిమీ వైశ్యకులము.

కుసు—రాజేంద్రా! మాయందట్టి గౌరవాతిరేకాంతఃకరణము వహించియున్నవారలు? అగ్రవర్ణాశ్రయులరగు మీవంటివారిలో నెన్నవవంతు పరిజ్ఞగలవారము రాజచంద్రమా !

గీ. సరసులగువార లితరుల సజ్జనులని
యెంతురేగాని వారల నెంచఁబోరు
గుణవిహీనుల టంచును గువలయమున
జాతితక్కువ యంచును జనవరేణ్య.

రాజేంద్ర! మీవంటి సత్పురుషుల కిట్టిగుణంబు నైసర్గికంబే.

రాజు—మిమ్ము పొగడుటకిట్లనుచుంటలేదు. నా పూర్ణాభిప్రాయంబు నిట్టిద. మీసద్గుణంబు లీబాలురవలనఁ గొన్ని విని పరమానందంబుఁ బొందియుంటిని.

మత్త. ఊరుజాన్వయ వార్ధిచంద్రమ! యూర్జితాఖిలపుణ్యస
ద్గౌరవంబునఁ జేసినాఁడవు ధన్యతన్ బహుయాగముల్
సారమేదురతర్కశాస్త్రవిశారదా! భవదీయసూ
దారతన్ దరమేనుతింపఁగఁ దధ్యమో వణిగుత్తమా.

కుసు—రాజేంద్రా! మీకు నాయందిట్టి గౌరవభావముండుటంబట్టి నన్నట్లనుచున్నారు. అయ్యా! దిగ్విజయార్థంబు ప్రోలుజయల్వెడలి యేయే దేశములంజూచివచ్చినారు? మీవంటివారలచే విన్నను జన్మమునకుఁ గొంత సార్థకమే.

రాజు—మ. సరసాగ్రేసర! చూచివచ్చితినినే ఛప్పన్న దేశంబులన్
ధరణీనాథుల తేజమెల్లనిజ దోర్దండప్రకాశాకుగ
స్ఫురణంగెల్చితి భక్తియుక్తులగుచుం బుంఖానుపుంఖంబుగాఁ

గరమర్థిం జనుదెంచి వారు మిగులన్ గప్పంబులర్పింపఁగన్.

శా. గర్వగ్రంథుల గ్రంథవిస్ఫురణల న్సంజాత కాండంబులన్
నిర్వక్రోజ్జ్వల మద్భుజాకలిత దంతివ్రాత కుండాద్భుతా
ఖర్వప్రక్రియఁ దెంచినైచితిని వేఁగ్రచాపులర్పింపఁగా
నుర్వీశాళిని బోఁచినాఁడ వినుమీ యాయన్వవంశాగ్రణీ.

కుసు—మ. శరణన్నన్ క్షమియించి కావను మహా సౌజన్యమేపారఁగాఁ
గరుణన్ వేయభయంబొసంగినియుతిన్ గర్వంబునం గ్రాలినన్
శరచాపోన్నతి రూపుమాపను భుజాసారంబురూపందఁగా
ధరణిన్ మీరె సమస్థులెన్నఁగన నంతాకాంత నిక్కంబుగన్.

రాజు—కుసుమసెట్టి! ఇట్టికోట లిట్టి దేవళంబులు నిట్టిగృహ కుట్టిమంబులు రత్నమయంబులగు సౌధంబులు మొదలగువాని నెందునుఁజూచియుండలేదు. పరేశదా యందుకుఁ దగినట్లు మీరును సమస్తైశ్వర్యంబులచేత సమగ్ర నిరవధిక దైవభక్తి శేముషీవైదుషీ కలాపకలాప యుక్తులైయుంటిరి. ఇట్టి విశేష మెచ్చటనుం జూచియుండలేదు. మంత్రివరా! నీయభిప్రాయమేమి?

మంత్రి—రాజేంద్రా! మీవాక్యముల కింతయుఁ గొఱంతగలుగదు. మీతో నరుగుదెంచుటంజేసి నాయనుభవము నింతియ. నిజముగ నిట్టిపుణ్యము వీరికేగాని యొరులకు లభించియుండలేదు.

రాజు—సీ. కాంతిచే రోహిణీకాంతునిఁ దెగనాడి శాంతిచే నాహరిశ్చంద్రుఁ దెగడి
భక్తిచేఁ బ్రహ్లాదుఁ బరిహసించియు దాన గౌరవంబున బలికర్ణుఁ గినిసి
ధనముచే నిధినాథు ధనదుని నిరసించి సంతానవృద్ధిచే సగరుఁ గేరి
యైశ్వర్యమున సుమాధీశ్వరునోడించి శేముషీవైదుషి శేషుమించి
పరగ సద్బుద్ధి నాబృహస్పతినిమీరి, సర్వకార్యధురీణులై సరసవాక్ప
మస్కృతిన్ గల్గుమీవంటిమహితనికర,ముంగనుంగొనమామనంబులుగరంగు.

గీ. సత్యమార్గానుచరులగు సత్కళాని
ధులు కువలయమునకు నార్తిదూరలనీని
మిత్రులరు పుణ్యజనుల సమితిని చేర్చు
కున్న పురుషోత్తములు వైశ్యకులజులెన్న.

మంత్రివరా! మనసైన్యంబుల నయ్యెచోట్లఁగుదురుపరచింపుము. వీరిం [illegible]

మొదలు నాకుఁ బాయుటకు మనసొప్పకున్నది. మనమిచ్చటఁ గొంతసేపు సేదదీర్చుకొనెదము గాక.

మంత్రి—రాజేంద్రా! అట్లనే చేసితిని. మన మొక్కసారి దేవాలయములోనికిఁ బోయి దేవుని దర్శించి వచ్చెదము వత్తురా ?

రాజు—మంచిమాట చెప్పితివి. కుసుమశ్రేష్ఠీ ! నీవును వచ్చెదవా ?

కుసు—అయ్యా ! వచ్చెదను రండు.

(లోని కరుగుచున్నారు. అందఱు నమస్కరించుచున్నారు.)

రాజు—(తనలో నగరేశుని స్తుతించుచున్నాఁడు.)

దండకము. శ్రీహైమగోత్రాత్మజాజాని శ్రీకంఠ లోకేశ భూతేశ శర్వా పురారీ భుజంగేంద్ర భూషా హరా ! దైత్యశిక్షా కుబేరప్రియా దేవ దక్షాధ్వరధ్వంసకార్యప్రపూర్ణాత్మ ! నాకోర్కెలిడేర్చి యీవైశ్య నాథాత్మజన్ నాకుఁగూర్పంగదే భార్యఁగానమ్మఁ బ్రోవంగదే నీకుఁబూజల్ దగన్ జేతు నీగాథలెల్లప్పుడుం బాడుదుం లోకమందంతటన్ నీకుఁగట్టింతు నే నాలయవ్రాతముల్ నాదువాంఛన్ వెసంగూర్పు మో నాథ ! శంభూ ! దయాళూ ! నమస్తే నమస్తే నమస్తేనమః.

(తిరిగి వచ్చుచున్నారు. అందఱు నాసీనులగుచున్నారు.)

కుసు—అయ్యా ! మానగరేశు దర్శించితిరా ?

రాజు—దర్శించినారము. శ్రేష్ఠీ మీపుణ్యముమంచిది. దివ్యాభరణ శోభితుఁడగుచు నగరేశ్వరుఁడు గడు రాజిల్లెడు.

కుసు—కం. మా నగరములను నిరతము
నీ నగరేశుండు గాచు, నెంతయుధరణీ
జానీ భక్తిని గొల్తుము
పూనిక నందఱము గతులఁ బొందెదుకోర్కెన్.

రాజు—అందున కేమిసంశయము. శివభక్తాగ్రేసరుల కెప్పుడు నభీష్టంబులకుఁ గొరంతయుఁ గొఱంతరాదు. మంత్రివరా ! మనకుఁ గడు నాలస్యమగుచున్నది. ఇఁకవీరి వద్ద సెలవు పుచ్చుకొని మనము ముందుపనిఁ జూచుకొనవలసి యున్నదిగదా.

మంత్రి—నిజము రాజోత్తమా ! దేవరవారింతసేపెచ్చట నాగియుండలేదు. కుసుమశ్రేష్ఠికరము స్నేహపాత్రుండు గాన నిచ్చట నింతసేపుంటిరి.

రాజు—ఈవణిగుత్తముఁడు కేవలము స్నేహితుఁడేగాఁక బంధువుఁడు నగు నుమా ! ఎట్టులంటివేని.

గీ. ఏడుమాటల నాడఁగ నెవ్వరేని
పరమ బంధువులని బుధుల్ వలుకవినమె?
వేయిమాటల నాడఁగ నీగుసచివ
బంధువులు గారె మనలకు భవ్యరీతి?

మంత్రి—నిజము రాజేంద్రా! బంధువులకంటె స్నేహితుండెక్కుడని పెద్దలు చెప్పుదురు. కుసుమసెట్టి మనకుఁ బరమాప్తకోటిలోవాఁడు గాని వేఱు గాదు.

రాజు—మనము వీరితో నొకసంగతి మాటాడఁదలంచి వచ్చినాముగదా.

కుసు—(తనలో) ఏదో యుద్దేశపూర్వకముగనే వచ్చియున్నాఁడుగాని వృథాగా మఱలిపోవుటకు రాలేదు. నేను యోజించినట్లైనది కానిమ్మేమిచెప్పునో.

మంత్రి—మిమ్ముల నొకమాటడుగవలసి యున్నది.

కం. మాకుం గప్పముఁ గట్టఁగ
నోకుసుమ శ్రేష్ఠిమీకు నుండునె మృగ్యం
బౌ కారణ మేమైనను
వీకం దెలియంగఁ జెప్పనే దయమీరన్.

కుసు—(తనలో) రాజిప్పటికిఁ దెల్పుచున్నాఁడుగదా. ఆ దేవీరికోరిక. ఇంతవరకు వీరి కన్నులఁ బడకుండఁ గాలంబుఁ గడపితిమి గాని యిప్పుడు తప్పునట్లులేదు. మనజోలికి రాకుండునని వీరి మృదుమధురతరంబులగు వాక్యనటనచే ననుకొంటినిగాని పాముననొకప్పుడు దుర్గుణము మఱియొకతఱి నెయ్యంపు స్వభావము నుండునా? పిచ్చిమాట. రాజేమంత్రివశుఁగమని చెప్పియుండనోపు.

కం. కప్పముఁ గట్టెదనన్నన్, దప్పదుపో వానిపన్నుఁ దగఁజేయుకిఁకన్
గప్పముఁ గట్టనటన్నన్, జప్పున వందోలరాజు సక్రోధుఁడగున్.
(అని యేమియుం దోఁపక యూరకుండు)

రాజు.—కుసుమసెట్టీ! అట్లూరకుండెదవేల! ఇదెంత కఠినఁపుపని నీయిష్టము వచ్చినట్లే యుత్తరమీయనగును.

కం. మీ రేవిధముగఁ దెల్పఁగ, నో రాజితకీర్తిధామ యుచితంబని నే
గౌరవమునఁ దలఁచెదనో, పారగుణాకష్టమున్న సాధింపఁజుమా.

కుసు—అసాధ్యపరిశ్రియగ నున్నది. ఈయనలేనందునా, యదియప్రఖ్యాతిగదా; కావిమ్ము ప్రియవాక్కులఁ గొన్నిటఁ జెప్పితినెనియూరకుండు నేనిరా. రాజేంద్రా! మీయభీష్టంబెట్టిదైనను నాపరిశాసమే నీయుఁగలవాఁడను,

రాజు—అట్లుచేసెదవా ?

కుసు—ఇంతియవలయునని చెప్పిన నట్లేకొనువాఁడనే గాని మాఱుమాటాడువాఁడను గాను. సమస్తము మీ రెఱింగినదే. ఇందులో దాఁపుర మేది ?

రాజు—(తనలో) ఈమాట నిలుపఁదీయవలె. మంచిసమయము భగవంతుండు కల్పించినాఁడు. నగరేశ్వరునికృప నామీఁదవచ్చినట్లున్నది. ఈసెట్టి న్యాయసంధుండని యిదివరకే స్తుతించి యున్నవాఁడను. ఇప్పుడన్నమాటకు వెనుకఁదీయలేడు (ప్రకాశముగ) వైశ్యకులాగ్రేసరా ! ఈకప్పము విషయములోనే చెప్పినరీతిఁ జేతుననుచున్నావా ?

కుసు—రాజేంద్రా ! ఇందులోనేకాదు, మఱెందులకైనను తమ యభీష్టానుసారంబుగనే నడచుకొనువాఁడను.

రాజు—అట్లయిన మాకీకప్పమే యక్కఱలేదు. మాయభిప్రాయానుసారంబుగఁ బ్రవర్తించువారితో మాకు నిష్కార్యమునకుఁ గోరంతయు నావశ్యకత్వముండదు. సరే యామాటయే మఱవకుము.

కుసు—(తనలో) ఈరాజు నామాటలకుఁ గడుసంతసించినట్లున్నాఁడు. అన్నివిషయములలో నుదన యభీష్టానుసారంబుగఁ బ్రవర్తింతునంటిని. ఈకప్పముసంగతికంటె వీరికి నాకుఁగల యితరవ్యవహారములేమి ? ఇప్పటికింతటితో సమాప్తిఁజేసితి నాతరువాత దైవనిర్మాణ మెట్లున్నదో చూడవచ్చును. కాకున్న మఱికొంత ద్రవ్యమెక్కుడుగ వాంఛించు. అదేగదా వీరిప్పుడూరకున్న కారణము. చూతము. వారే తెల్పుదురు. వారుమాత్రము రూపింపకపోయెదరా ! పిచ్చిమాట.

రాజు—శ్రేష్ఠీ ! నీకు సంతానమెందఱు ? అడుగ మఱచిపోతిని.

కుసు—అయ్యా ! నాకు వాంఛమీర సుతులున్నారుగాని కుమారిక యొక్కతెమాత్రమే గలదు.

రాజు—శాబాస్. కుసుమసెట్టీ ! ఐశ్వర్యసంతానము లొక్కచో నుండ నేరవు. ఇయ్యెడ నీభాగ్యమేమో గాని రెండును నీయందు రూఢంబయ్యె.

మ. సకలైశ్వర్యములున్న మానవులిలన్ సంతానహాకాశపు
ష్పకసౌమ్యంబయి చింతపాల్పడెదరా సంతానవాంఛారతిన్
జతితో జీవనహీనమానవులకున్ సంతానమా మెంతు వా
రకదుఃఖంబధికంబు వారలను సంరక్షింపలేకుండుటన్.

అట్లుగాక దేవేంద్ర సమైశ్వర్యంబును దుర్యోధనసంపత్తును నీయందే కలవు. నిన్నుఁ

జూచినఁ బాపంబులు నశించు. పుణ్యంబులభించు. మంత్రివర్యా! ఇట్టి చిత్రం బెచ్చటనైనఁ గన్గొంటివా?

మంత్రి— రాజేంద్ర!

ఉ. ఎందఱో రాజులో భువినహీనపరాక్రమ మొప్ప నేలియుఁ
డెందమునందుఁ గుందిరి గణింపఁగఁ బుత్రుఁడొకండు గానిదే
నందున రాజ్యముల్ దుదకు రాజా! నాశముల్ గావె? హా!
క్రిందుగ వైరిపాల్పడవె కందుము గాదె విచిత్రరీతిగన్.

రాజేంద్రా! ప్రతిదినంబును జూచుచున్న చమత్కారమేయిది.

గీ. కూడు లేకకుంద కూలివాండ్రకుఁ బెక్కు
సుతులనిచ్చునట్టి నూతి రాజ్య
మేలునట్టి భూమి పాలునకొక్కని
సుతుని నీయఁగరాదె క్షితివరేంద్ర.

బ్రహ్మ చెయ్యలందిదియొక్క యన్యాయంబు గన్పట్టుచున్నది. అది యిట్లు టఁగన్పడదు. కన్పట్టకేమి? పెక్కుసుతలు లేరని యహరహంబును జింతించు నీవణిగన్య యాగ్రేసరునకు నూర్గురకొమరితల నిచ్చిన బ్రహ్మకేమి కొఱంత. రాజేంద్రా! అవచ్చువారెవ్వరో!

(కన్యకాంబ చెలికత్తెతోఁ బ్రవేశించుచున్నది.)

కుసు— అయ్యా! ఇది నా కుమారిక. కన్యకాంబయను నామధేయంబుగలది. ఇదిదాని చెలికత్తె. (కూఁతురును దగ్గిర పీఠంబునఁ గూర్చుండఁ జేయుచున్నాఁడు.)

రాజు— (చూచి మనోవిభ్రమముకలవాఁడై తనలో) ఉద్యానవనంబులో ముందునడచుచుండ బాగుగఁజూడలేనైతి. ఈమెనుజూచుచు నిచ్చటఁగూరుచుండనోప. మనంబునఁ దత్తరపాటుగల్గుచున్నది. మోహాతిరేకంబున మనోన్మాదంబును గలుగునేమోగదా! ఇది నిజముగ వైశ్యకన్యయే? కాదు. కాదు ముమ్మాటికిని గాదు.

సీ. కొమ్మరోయిది ముద్దుగుమ్మరో బంగారుబొమ్మరో రతనంపుఁగమ్మరొక్కొ
కల్కిరో రతిరాజుముల్కిరో చెలువంపుగిల్కిరో చిలుకలకొల్కిరొక్కొ
బాలరో మరుచేతికోలరో నగుజాలబాలరో మురిపెంపుఁగోలరొక్కొ
యింతిరో ముద్దచేమంతిరో రసములబొంతిరో యరనవ్వుబంతిరొక్కొ

తారయోరతియో యెంచ నేరనైతి । కన్యయో లేకయూర్వశీకాంతయో చెపు
యారయీ సోయగంబునీయందమెందు । సుందరాంగులయందునఁ జూడగలమె?

సీ. కంజంబులనుచుఁ జూక్కులటంచు వటఫలములటంచుఁ దామేటిబొరుసులంచు
వరిపొట్టలంచును నరటికంబములం చినుకతిన్నెలంచును సుడియటంచు
గగనంబటంచు బంగారుకుండలటంచుఁ దామరతూళ్ళంచుఁ దలిరులంచు
మరునిచిందమటంచు మురువుటద్దములంచుఁ బగడమంచును దిలప్రసవమనుచు

ఋషభములంచును విండ్లంచుఁ జంద్రబింబ
మనుచు శ్రీకారములటంచు నళులటంచు
నిట్టివేగద చెప్పబోయెడియుపములు
సిగ్గగును వీనిఁ దలఁపనీ చెలియ నెన్న.

ఉ. ఇమ్మహిళావతంసమును నెట్టుల నేర్దగ నెంచువాఁడనం
చమ్మక చెల్లనోటఁ దనివారఁగఁ బూనినఁ బల్కఁ జాలనే
యిమ్మదిరాక్షి సోయగము నేర్పడఁ గోటిశతాంశమైననే
త్రిమ్ములవొందనిష్ఠగదరమ్య ఫలంబిలనన్నుఁ జేరఁగాన్.

మ. మృదుమాధుర్యవచోవిలాసమున కెంతేనాసచేఁగాంతవా
క్పదవాణింబిక మోహుకంబొపరి తృప్తిన్ జేసి యర్భాదులన్
ముదమొప్పంగనివేదనంబిడిన కెంపుంబువ్వొబింబంబొనా
మదహంసీపరయానవాతెఱదగు న్మాద్యత్ప్రభాసాంద్రమై॥

కన్యక—నాన్నగారూ! మేముద్యానవనంబునకేగ సెలవిచ్చెదరా!

కుసు—అమ్మా! కడుఁబ్రొద్దెక్కినది. సూర్యకిరణంబు లత్యుష్ణంబులై తనరారెడి. ఆతపంబునకోర్వఁగలవా! తల్లీ సాయంతనంబువడఁ బోవచ్చును.

కన్య—నాన్నగారూ! అట్లనేసేతు. కేళీవనంబునవొక్క లేడిపిల్లను బెంచుచుంటిని! దానిం జూడవేడుకపడియడిగితిని గానియెండలోనుద్యానవనంబునకేగుపనియేమి?

కుసు—అమ్మా! నానోములపంటా! నాభాగ్యరాశీ! శౌకపైకమాయూరంబులం బెంచుచుఁ బ్రొద్దుచాలకయుంటివే హరిణడింభంబును నేల సనుకూర్చితివి? శ్రమపడుద నవునీవుండఁ బోనిమ్ము నాకేల?

కన్య—తండ్రిగారూ! నాచెలులుఁగడు శ్రమలకోడం బడుచుందురు. కనుకనే నాకంతకష్టముగ లేదు.

కుసు—తల్లీ! నీచెలులు నీయాజ్ఞానుసారముగఁ బనులు చేయుచున్నారుగదా!

కన్య—చేయుచున్నారు నాన్నగారు.

కుసు—నాకదే పరమసంతోషము.

కన్య—నాన్నగారూ! అమ్మగారు నాకొఱకరయుచుందురు. జాగయ్యె నేఁబోయి వచ్చెద సెలవిండు. (నమస్కరించుచున్నది.)

కుసు—దీర్ఘాయురస్తు, శుభమస్తు. పుత్రీ! మంచిది పోయిరమ్ము.

(కన్యకాంబ చెలికత్తె వెడలి పోవుచున్నారు.)

రాజు—(తనలో) ఆహా! పోవుచున్నదే! ఎంతమందభాగ్యుఁడను! నాకింకయు నొకింత సేపా భువనమోహనాంగి మోముఁ జూచుచుండుట లభింపకఁ బోయెనే! ఏమి యామె సౌందర్యము! సంపూర్ణవయోవంతురాలైన యీమెసమానలీలోకంబు నందేగాక మఱేలోకంబున నుండరనుటనిశ్చయము. శ్రీకృష్ణుం డిట్టిరూపవతి దొరకకయే గదా షోడశ సహస్రగోపికావ్రజంబునుజేరఁదీసె. భీష్ముండీవనితం గన్న బ్రహ్మచర్యంబున నుండఁజాలునా? ఈమెను బెండ్లికానియీజన్మకుసాఫల్యతయేమి?

సీ. కనకకుంభంబుల కామనీయకమింతి వక్షోజయుగ్మంబువరుస నెఱపఁ
గెంపుఁజాయలఁగడు సొంపుగుల్కెడు పల్లవములు పత్పాణిపరిభావమెన్నఁ
గుడ్యపరిస్థిత కోమలలతలెల్ల యతివ బాహువులు దేహంబుఁ దెలుప
నింద్రనీలంబుల సాంద్రకాంతులు కన్నుగవవేణి ఘన సోయగంబునదపఁ

బూలతేలిడాలు చెలిహాసపోల్కెఁదనర
మించుటద్దంబు సకియమోమంచు జెప్ప
నీసభాస్థలి యంతయు నీక్షణముఁ
గన్యకాంబా మయంబౌచుఁ గరముదోఁచె.

చ. కనుకలిచేతనే యిటులఁ గాంతపయిఙ్గడు మోహమబ్బెడిన్
జనవరిసైప్రసంగమును సల్పిన సెట్టుల నుండువాఁడనో
ఘనకళఁ బెండ్లియాడఁగల గౌరవమబ్బిన నాదు సెమ్మ నం
బునఁ గడు నింతకెంత పరిపూర్తి దనర్చునో మోదమారఁగన్.

(పరిహాసముగా) కుసుమసెట్టీ! నీకుమారిక ప్రాయవంతురాలైనట్లున్నది. వివాహసమయంబు దరిసెనది. ఇంకను వివాహంబొనర్పవా?

కుసు—రాజేంద్రా! ఇప్పటి కా ప్రయత్నంబుచేయుటలేదు. ఇఁక యోజించవలె.

రాజు—రూపయౌవనలావణ్య తారుణ్యవైభవైశ్వర్య విద్యావిశేషంబుల ననురూపుఁడగు వరునరసి యుద్వాహంబు సేసితివేని సరే లేకున్న నీకిహపరంబులు శూన్యమగుఁజుమా. మానుదువులకెంత గొరంతగల్గినను నీసుతక న్యాయంబొనర్చిన వాఁడవగుదువు. నిశ్చయము.

కుసు—నిజమే. రాజేంద్రా! నీవు చెప్పినట్లు తగిన వరునే వెదకవలసియున్నది.

రాజు—కుసుమసెట్టీ! భూమియందు శ్రేష్ఠమైన గజంబును ఖడ్గంబును మణిహయంబులును బహ్వర్ఘ్య వస్త్రాభరణంబులును రాజభోగ్యములే కదా! నీవీయర్థంబు వినియుంటివే.

కుసు—సత్యమే రాజా! (తనలో) ఏందుకీధోరణిఁ గల్పించుచున్నాఁడు. ఇదివరలో జరుగు బ్రసంగంబునకు వేఱుగాఁగన్పట్టుచున్నది.

రాజు—అట్లగుటంజేసి

మ. కుసుమశ్రేష్ఠి! వణిక్కులాభరణ! నాకుంగూర్మి వాటిల్లనీ
యసదృక్చారు కురంగలోల నయనన్ యామీవరాంచన్ముఖిన్
లసదాశా కరిరాజ మందగమనన్ లావణ్యపాథోనిధిన్
వనుగాత్రిన్ భవదాత్మజన్ బరఁగ నుద్వాహంబు సేయంగదే.

కుసు—మీరెందులకుఁ జేసికొందురు. కూడదు గనుక యిట్లంటిరి. కూడిన మేమెంత వేడుకొనినను మీరంగీకరింతురా?

రాజు—నిజముగఁ బెండ్లియాడెదను.

గీ. వైశ్యకులనాథ! భవదీయ వరతనూజ
నిమ్మనాకంటె నెక్కుడు నృపునిపడయఁ
గలవె జామాతగామామ! యిలను వేయి
వత్సరంబులు వెతకినఁబనినిఁబూని.

కుసు—చిత్తము. మీకంటెఁ గొప్పవరునిఁ దేగలనా! అట్లనేమీకిచ్చెద. మీయుద్వాహంబయ్యెదరా? కాకున్న!

రాజు—(తనలో) ఈసెట్టి నేను వేళాకోళమున కిట్లనుచున్నాఁడనని భావించుచున్నాఁడు. నిజముగ నీకన్యకయందు వాంఛగలిగి యిట్లు మాటాడుచున్నానని యెఱుంగఁడు. (ప్రకాశముగా.)

గీ. నిజమె చెప్పుచు నున్నాఁడ నిక్కువముగఁ
బరిణయం బయ్యెదను జామీ పడతి నిచ్చి
తేనినవ్వులు గావిపుడేను నుడువు
చున్నదింతగ యోజించు మూరుజవర.

కుసు—(తనలో) ఇదేమి నాకొమార్తెను బెండ్లాడుదు నంచున్నాఁడు. కోడిగమునకై యిట్లనుచున్నాఁడని భావించితిని. అట్లుకాక నిజమేపల్కుచున్నాఁడట. భళి! బాగుగనున్నది. చూచినకళ్ళకు నుంకమన్నట్లు వైశ్యకన్యకయేమి క్షత్రియుండు వివాహమాడఁ గోరుటేమి? చిత్రంబులుగజరుగుచున్నవి. (ప్రకాశముగా) కోమటివనితల మీరేల పెండ్లియాడెదరు.

రాజు—తప్పక స్వీకరింతును. భూధవునకు తనతరువాతి జాతులవారి కన్యల వివాహమాడవచ్చునను నధికార మున్నదికదా. నీవెఱుంగవు కాఁబోలును.

కుసు—(తనలో) రాజదృష్టిమరణాంతకము. వీఁడునిజముగ నే మాటాడుచున్నాఁడు. కన్యంజూచి మోహావేశ పరవశుండై యిట్టి పెతలంబడుచున్నాఁడు. 'కామాతురాణాంనభయంనలజ్జా' యన్నమాట నిజమేకదా? కామాతురుండై నిజముగఁదలంచినను దలంచవచ్చును. కూడదనువారెవ్వరు? (ప్రకాశముగ) రాజేంద్రా! భువనమోహనాపతారలగు వేనవేలు క్షత్రియ కన్యకామణులుండ మాకోమటికన్నెల వివాహమాడునంతటియవస్థ మీరేల పడియెదరు.

రాజు—నాకోరిక నెరవేర్పుము. ఇందుఁగల హాని యెంతమాత్రమును లేదు. నారాజ్యంబు నాయైశ్వర్యంబు నీయవియగు. సర్వసర్వంసహా చక్రమేలెడు రాజును నీకల్లుండనగుచుండ సంశయించెదవేల?

కుసు—కులాచార ధర్మంబులు పాటింపవలదో?

రాజు—ఆచార విరుద్ధమేమున్నది. ఇంతేగాక నీకొమార్తెవలన బుట్టుకొమారునికి నా సర్వస్వముఁ జెందునట్లువాగ్దానంబొనర్చుచున్నాఁడను. ధాత్రీశ్వరునకుఁ బెక్కండ్రు భార్యలుండరా? తన క్రిందిజాతుల వివాహమాడుట కూడని పనియే?

కుసు—అయ్యా! ఇది కలియుగ ధర్మముకాదు,

శా. తేరెత్త్రిపుర కన్యకామణులు భూలోకప్రసిద్ధా! వేనవేల్
మీరా కాంతను జేయఁగల్గుదురు మీ మీ జాతులన్ బెండ్లిగాఁ
గోరంజన్నె కులంబువారు సగరే? కోల్పోవ్వఁగా సత్కులా
చారంబుల్ నయహీనకార్యముల నాసజ్జేతురే మీదృశుల్ ?

సకల ధర్మవేత్తలరగు మీకొరులు చెప్పఁజాలువారలు గలరా? లోకవిరుద్ధంబుఁ బనికాదా!

మంత్రి—శ్రేష్ఠిగారూ! మీరెంతమాత్రము సందేహింపఁబనిలేదు. ఏలనన

ఉ. రాజయశంబునందు మృగరాజు మహాబలమందు దేవతా
రాజు సుఖంబునందు రతిరాజు మనోజ్ఞతయందు వాత భు
గ్రాజు వసీషయందు నగరాజు సుధైర్యమునందుఁ గల్మినిన్
రాజితరాజరాజు సుమ రాజమహేంద్రపు రాజరాజు గిన్.

నీవాని యూహించితికో తప్పకయల్లునిగాఁ జేకొనఁదగు.

కుసు—సమస్తదేశంబులు పాలించుసార్వభౌముఁడవు. కులాచారధర్మంబులఁ బోనాడ నీయకుందువా ?

రాజు—నామాట వినుము. సుఖంబగు.

కుసు—అయ్యా! ఏమనువాఁడ. హాస్యమునకు మీరల్లాడుచుండ మాటలెందుకు?

రాజు—హాస్యమునకుఁగాదు. దైవసాక్షిగా నిజాభిప్రాయమే చెప్పుచున్నవాఁడను. మీవంటివారితో నా వేళాకోళంబులు. కూడనివని గాదా?

కుసు—అదేనిజమైన నేమని ప్రత్యుత్తరం బీయఁగలవాఁడను రాజేంద్రా! మీ మడివిన శాస్త్రవిచారమే నెన్నఁడును జేసియుండలేదు. మా కులశ్రేష్ఠులతో నీప్రస్తావన సాంతంబుగఁ జెప్పి ప్రత్యుత్తరంబు వాక్రుచ్చువాఁడను. మీవలె శాస్త్రానుభవ మున్నవాఁడను గాని కతంబున నిట్లువవలసివచ్చె.

రాజు—నీకంటెఁ గులశ్రేష్ఠులు మీయందుఁ గల్గుదురా. పర్యాయంబున్న వాస్తియను టగదా? దూరమాలోచింపుము.

కుసు—నాకేమియుఁదోఁచుటలేదు మీరే సెలవిండు. సమస్తధర్మవిదులగు మీవంటి వారికిఁ జెప్పఁజాలువాఁడనా? నాడెందంబున కిది విరుద్ధమైయే గన్పట్టుచున్నది. మీకెట్లు తోఁచుచున్నదో నాకగోచరముగదా!

రాజు—వాకన్నివిధంబుల యుక్తమనియే తోఁచుచున్నది. శాస్త్రవిరుద్ధముకాదని యెట్టిపెద్దలచేతనైన నొప్పింపఁగలను.

కుసు—శాస్త్రగర్హ్యము కాకున్న సంశయింపఁబనియేమి?

రాజు—అట్టిదిలేకున్న నంగీకరింతురా?

కుసు—సందేహమేమి?

రాజు—విరుద్ధమేమియు లేదని నేనెన్నివిధములఁజెప్పినను నీకునమ్మకము లేదుగదా?

కుసు—లేకపోవుటా? నేనును గొంత చర్చ సేయఁదగినవాఁడనేగదా?

రాజు—చర్చకేమి గొదువయగు. అదిగాకున్నను

గీ. నాయభీష్టంబులన్నియు నయముతోడఁ
దప్పక యొసంగెదనని ప్రార్థనమొనరఁ
జేసినాఁడవు గాదె పూజితుఁడ వగుచు
ఆడితప్పక భూమిని యశము గనుము.

గీ. ఎట్టిదుర్నయమార్గుల నేనిధృతిని
నేభరింతెదఁగాని యీయిలనుబల్కి
బొంకువారిని భరియింపఁ బోలననుచుఁ
బలుకదే మున్ను భూదేవి బ్రహ్మతోడ.

కనుక నిజవాక్యప్రవర్తి వికమ్ము.

గీ. సర్వశాస్త్రాగమంబులు సర్వయాగ
సమితియును సర్వదేవపూజలును సర్వ
తీర్థయాత్రలుసమమె? యోధివరేణ్య
సత్యవాక్యపరిత్రతో సర్వవిదుఁడ.

గీ. సప్తసంతానములకంటె సత్యవాక్య
పాలనంబేకరంబు తావలము నిహాప
రంబులనుగూర్చుచేయోల రమ్యనుగుణ
సత్యవాదియొయశమెందు సత్యమునుమ.

అసత్యవాది యెన్నిలోకోపకార కృత్యంబులొనర్చిన నెట్టియైశ్వర్యయుక్తుండైన నెట్టి దైవభక్తియుక్తుండైన భస్మహవ్యమ్ముపడంగు. సకలభోగంబులును సర్వసంపదలున్న నేమి? ఆడితప్పనివాని యశమేయశము.

ఎన్నియున్న నది లేకున్న నిష్ఫలము. నీ వెఱుంగని దెద్దియును లేదు.

గీ. పలికిబొంకరు మీవంటివారుపుడమి
యశము నేకోరియుండుట విశదముగ న
భీష్టమేదైన నిచ్చెదఁ బ్రీతితోడ
నంటివ టేఁజేయలేనన నగునె చెపుమ.

కుసు—రాజేంద్రా! కప్పముఁగట్టు ప్రశంసలో నీకోరినట్లు సేతునంటేఁ గాని యిట్టికోరికఁ గోరనగునా ?

రాజు—నాకిదే కష్టము. వేయు ధనం బెంతయొసఁగిన నాకక్కఱలేదు. ఈ నాయభీష్టం బొనగూర్చిన నా సర్వధనంబును రాజ్యంబును దుదకు నేనును నీవారమగుదుము.

కుసు—రాజేంద్రా! అంత్యనిష్ఠురముకంటె నాదినిష్ఠురమే మేలందురుగదా ? నేనీ పనికియ్యకొనఁజాల. నన్నిట్లు క్షమింపనగు. మీరెద్దియేని యపరాధంబు విధించి నను భరింతు. నన్నిట్లు మోమోటపెట్టవలదు.

రాజు—(తనలో) ఇఁక నేమిసేతు వీడికొనునట్లులేదు. ఈ మోహావేశం బెట్లు భరియింపఁగలను. నాకొండుత్రోవ కనుపట్టునట్లులేదు. ఇఁక సామోపాయంబులఁ గార్యసానుకూలంబు నొందుదునను ధైర్యంబువదలినది. ఇఁక భేదోపాయమే కర్తవ్యము (ప్రకాశముగ) కుసుమశ్రేష్ఠీ తెగఁ జెప్పఁబాడిగాదు. నా యిష్టానుసారంబుగఁ జేయుటమంచిది లేకున్న పశ్చాత్తాప మానసుండవు కావలసివచ్చును.

కుసు—రాజా! ఏమి చేయఁగలను.

రాజు—నేను మానను. ఏవిధినైనఁ బెండ్లియాడువాఁడ.

కుసు—దౌష్ట్యంబు నూపింతురా! రాజేంద్రా యది తగనిపనిగదా?

రాజు—సామదానోపాయంబులఁ గూడనిపని నెట్లు సాధింపవలె?

కుసు—మనము దాయాదులమా! ఏకకులులమా? సాధించుటకేమిగలదు?

రాజు—ఇదే పని. వేఱేమున్నది! మీయభిప్రాయ మొక్కసారి సెలవిండు?

కుసు—రాజా! నా యంతరంగం బంగీకరించుటలేదు. నన్ను వృథాగ నేల కోపింతురు? నేనితరసంగతుల తమ యాజ్ఞాబద్ధుండ. నన్ను వేఱుగ భావింపఁజనదు.

రాజు—నాకు నీకూతునిత్తువా లేదా?

కుసు—నా చేతఁగాదని యేల యనిపించెదరు?

రాజు—ముమ్మాటికిని దేనా నీయభిప్రాయము?

కుసు—అదే. ఏమనియననేర్తు. రాజేంద్ర! కోపింపకుఁడు.

రాజు—అట్లయిన నాశపథంబువినుము. ఆగ్రహముతో మంత్రివరా! వినుచుంటివి గదా!

మ. స్ర. ధీరార్థత్వం బెలర్పన్ ద్విపవ పురములన్ దీప్తమాయించి విద్యో
త్రిరూఢోద్భూతగర్వోద్యద హమహమికా నల్పగాఢాంధకారం
బారంగాఁజేతుఁ జూపేయాశనినిభమదీయాశుగాభీలధారా
నీరంధ్రోచ్ఛిద్రతేజో నిరుపమ కిరణోన్నిద్రమార్తాండకాంతిన్.

కుసుమసెట్టీ! ఏల నాకోపానలంబునకిం ధనమయ్యెదు. కృథావేశంబు పెచ్చు కుండఁగనే నాయభీష్టంబు నెరవేర్పుము. ఏమందువు?

కుసు—(తనలో) ఇప్పుడు నీప్లనమశీతినా మతెంత సైఁబడనెంచు. నేనును ధైర్యంబు వహించి సదుత్తరంబిత్తుఁగాక. (ప్రకాశముగ)

చం. జడనిధులింకినన్ గులనగాధర పంక్తిచలించినన్ ధరా
స్థలితలక్రిందుమైనను భుజంగ మషంగి నభంబు గ్రుంగినన్
గులము నశించినన్ మృతియుఁగూడిన సద్భుత మొందఁబుష్పవం
తులు గతులం దొరంగినను దోఁచదు రాజున కీయఁగన్యకన్.

రాజు—అదేనా నీశపథము. మంత్రివరా! మన సేనను రప్పించి యీపురంబు భస్మీపటలంబుఁగావించి వైశ్యులనందఱిని యీసెట్టికి సంకెలలనైచి కారాగృహప్రాప్తునింజేసి కన్యకాంబను బల్లటీయందునిచి రాజమహేంద్రవరంబుఁ గొనిరమ్ము. సేవకా! నీవేగి సైన్యంబుల యుద్ధసన్నద్ధములుగా నుండమని చెప్పిరమ్ము.

గీ. బ్రతుకునం దిచ్ఛకలదేని పడఁతినొసఁగి
యాడితప్పక భూమిలో యశముఁ గనుము
లేదొ మద్బాణహారిచేత నీదు ప్రాణఁ
ములను గొనియెదఁ గొనియెద జలజముఖిని.

ఇంతయు నిజము—ఆలోచింపుము.

కుసు—ఇంతకంటె యాలోచనకేమున్నది? శాసింపనేమనఁగలవాఁడ? నీయిష్టానుసార మొనరింపుము. నాభాగ్యమెట్లున్నదో యట్లగును. మంచి చెడ్డలను బరమేశ్వ

రుఁడు పాలింపఁడా! నాకర్మంబున కొరులు కర్తలగుదురా? నేర్పు బ్రతికిన వారు నేరక చెడినవారలు గలరా!

రాజు—శా. ఓరీ స్వర్ణపురంబునందుదధిలో నుగ్రాటవిన్ ధారుణీ
ధ్రోణీరువ్యాప్త మహోగ్రశోకముల నేయుర్వీరుహాశ్వభ్రమం
దేరాష్ట్రింబున వేదికాంతమునఁగా కోటోచ్చట నేన్ డాఁగఁగాఁ
బారన్ నీవెను వెంటవచ్చు నిజదోర్బాణంబు భూతాకృతిన్.

(రణభేరి మ్రోగుచున్నది.)

కం. కుటిలాకూతుల మిమ్ము పు
డటమట గావించి పటులరాభీలనిజో
త్కటపౌరుషంబు తెలియఁగఁ
గుటిలాలకఁ గొందునిదె యకుంఠితలీలన్.

మ.స్ర. దండింతున్ మిమ్ము నే భూతలమున నిక నత్యంతమున్ జింతపోల్గాఁ
జండాభీలంబునుమ్మి చటులతరమునా చంచదాత్మీయదోర్భృత్
కాండవాత్రాగ్ని మీరల్ కలుగుడు పడమీకాగతిం దోర్నియానీయ
బ్రాండంబందేరి కేన్ సాహసముగలదె విశ్వార్తిఁగూరంగఁజన్నే.

కుసు—(తనలో) ఆహా! నవ్వులుపోయి తుపాకీపాటు వాటిల్లె. వీఁడు చెప్పినదంతయుఁ జేయును. యీనిమిషంబున నన్ను నావారిని మట్టుపెట్ట సమర్థుఁడు. నాకు సైన్యము లేదు. బలమున్న. వీనితో నెట్లు పోరఁగలను. దేశమంతయు జయించి వచ్చిన యీరాజునకు నేననఁగ నెంత. పదునెనిమిది పురంబులన నెంత. రణభేరీయదె మ్రోగుచు న్నది. ఇఁక వీఁడు బాణహస్తుఁడై లేచిన నేనడ్డుపడఁగలనా? యుద్ధము సేయఁగలనా? ఆహా దైవమా? ఎంతనిర్దయుఁడవైతివి? ఇప్పుడు దైవ మేమియుఁ జేయఁజాలఁడు. నాగతి తుపాకిట్లుకానున్నది. యుక్తిచేనీతని శాంతుపింసేని పురంబు వెల్వడఁజేయ సాధనం బూహించితినా తరువాత కర్తవ్యాంశం బూహింపనగును.

కం. అఁకరిముఁ గొనఁగఁదగునే
యాకైషడిఁ బెండ్లిమాట యెసగడి వేళన్
భూకాంత భేదవాదన
లీకరణిన్ బొసఁగుటరుదె యెచ్చటనైనన్.

అంతమాత్రమునకే యత్తవారింటి కగ్గిముట్టించ జామాతృలకుఁ దగినపనియా! తమరు ఇప్పుడు విజయము చేయుఁడు. కులస్థులతో యోచించి వారి నొడఁబరచి

మనవి చేయుదును. ఆపైఁ దమయిష్టము వచ్చినట్లు చేయవచ్చును. ఈకన్నియ వివాహముంగూర్చి వైశ్యులందఱుఁ బెద్దలే. వారితో నాలోచింపక నేనట్టిమాట యుంజెప్పరాదు. అది మానిర్దేశము. మీతో సంబంధముసేయుట నాకిష్టమే.

రాజు—ఈశెట్టి ముఖప్రీతివచనంబుల నుడువుచున్నాఁడు. నేనాగ్రహముంజూపితిని గాన కొంతమానుటకై యసత్యవచనంబుల నాడుచున్నాఁడేగాని యింతయు నిజముకాదు. అయినను గొంచెమాలోచించియే యేపనినైనఁ జేయవలెను. ఇత్తఱి నితండు కోరినట్లు కొంత వ్యవధినిచ్చిన నాయిష్ట మొనగూర్చునేమో. అట్లుగాకున్న నేనన్నంతపనిం జేయుటకు సిద్ధముగ నేయున్నాఁడ. (ప్రకాశముగా) కుసుమశెట్టీ! నీయిష్టానుసారము నీకుఁగొంతవ్యవధినిచ్చుచున్నాఁడ. నేబసకేగుదు. సూర్యాస్తమయంబు కాకుండఁగ నేవచ్చి ప్రత్యుత్తరంబిచ్చి పొమ్ము. వైశ్యాన్వయంబింక కొన్నినాళ్లిందు యత్నంబూహింపుము. శాశ్వతకీర్తి వడయుము. నన్నుదూఱిన ప్రయోజనంబు లేదు. చేజారినఁ జేయునది లేదు.

కుసు—చిత్తము. రాజేంద్రా! యోజించి మనవిసేతు.

రాజు—మేము బసకేగెదము. మంత్రివరా! సైన్యంబుల నాఁగుమని చెప్పుము.

(రాజు మంత్రులు బసకేగుచున్నారు.)

కుసు—వైశ్యవరులారా!

చం. పిడుగులువోలె భూధవుఁడు ప్రేలినవాక్కులు వింటిరయ్య యొ
క్కుఁడు కలగుందునామదిని గూర్చినవయ్యెదురంత రీతి ని
ప్పు డతనిఁబిల్చి మన్ననలపూర్వగతిన్ రచియించుటల్ శ్రమం
పడి పనినుప్తిఁ జెందు వారిపాదము ద్రొక్కిన రీతియయ్యెఁగా.

దైవ మీయాపదమనలకుఁ గలిగించె నావలన మీకందఱికి నపకీర్తికలుగు కాలంబు సంభవించినది.

శా. ఆహా! మంచికిఁబోవఁజెట్ట యెదురాసంచాటుటల్ నిక్కమే
సౌహార్దంబునఁ గానుకల్ వడసియున్ దస్నే నుతంగోరఁగా
నూహాపోహాలు లేనిసేత లిటులౌ నుర్వీధవుండిత్తఱిన్
మోహాంధుండయి నిష్ఠురోగ్రవచనంబుల్ వల్కెఁ జొచ్చెన్ గదున్.

గీ. నుతనొసంగుమనుచు సోల్లుంఠనంబుగా
నీయకున్న మనల నీల్గఁ జేతు
నంచు శపథమూని యాతఁడుండె నేరీతిఁ
జేయువాని మ్మనకుఁ జెప్పుఁడయ్య.

సునీతి—వైశ్యోత్తమా! కార్యంబు తప్పివచ్చినపుడు విచారించిన నేమిఫలము? ఎంతనేర్పరియైనను గర్భవశంబునఁ గలిగిన సుఖదుఃఖంబుల ననుభవింపక యుండనేర్చునే? ఆపత్సమయంబున ధైర్యంబు విడనాడ బాడికాదు. నాకొక యాలోచన తోఁచుచున్నది. పెండ్లిచేసెదమని వచ్చఁజెప్పి రాజునంపివేయుదము. తరువాత కార్యాలోచన యుక్తమారీతి నొనరింతము.

కుసు—ఆహా! దైవనిర్మాణము. కలిగినకొలందిననుభవించుచు యథాలాభసంతుష్టిఁగలిగి తొలుదొలికిఁబోక కాలముగడుపుచున్న మనకిట్టి దురవస్థనిష్కారణము కల్పించిన దైవపుచేష్టలత్యద్భుతంబులు గదా?

ఉ. ఏటికివచ్చె భూధవుఁ, డదేటికిఁ బుత్రిక కన్యకాంబతా
బోటినిగూడి నవ్వుఁగనఁ బోఁడిమిమీఱఁగవచ్చె, రాజుతా
నేటికిఁజూచె, మోహమున యేలజనించెను వానికింతలో,
పాటకగర్భుఁడిట్లు మనకాపనివాసినొ నేరమెంచఁగన్.

ఉ. బాహుజగోత్రుఁడేమి మన పంకజనేత్రిలఁ బెండ్లియాడఁగా
నూహాలు సేయుటేమి? కడు నుద్ధతిఁజూపుటదేమి యొప్పమిన్
సాహసమొప్ప వైశ్యులను జంపెదనంచు వచించుటేమొకో
యాహవమందు వైశ్యులకు నార్తిజనించెడు కాలమయ్యెనో!

గీ. ఎంతనీతిఁజెప్పినిద యెట్టిమూర్ఖుఁడో
యించుకైన వినఁడె యేమిసేతు
తాటికాయఁదిసెద తలకొట్టఁబడియెద
యనఁగనేమి సెప్పనాన్ చెపుమ.

సునీతి—సేవకా! మనయగ్నిహోత్రిశాస్త్రిగారి నిటులనొక్కసారి పిలుచుకురమ్ము.

సేవ—(పోయి తీసుకువచ్చుచున్నాఁడు.)

సునీతి—అయ్యా! శాస్త్రిగారు! రాజుగారివద్దకు మిమ్ములఁ గబురుపంపిరమ్మనిన వివాహముహూర్తమొకమాసమునుంచుఁడు. కారణ మావలమనవి సేతును.

శాస్త్రి—అట్లనే చెప్పెదను. ఇచ్చటివంగతివంతయుఁ దెలిసికొనియుంటి వేరే చెప్ప నక్కఱలేదు. పాపము కుసుమసెట్టికిఁదగని విచారము సమకూడినది. దైవకృతములగు నిక్కట్టులకు విచారించినపనిలేదు. కొండవలెవచ్చి మంచువలె నమసి పోవును. సెట్టీ! విచారించకుము నీకొదవిన యాపదయేమియు లేదు. మేమందఱము నుండ నీవెప్పుడును విచారింపఁబనిలేదు.

కుసు—సుమతీ! నీవు చెప్పినయుపాయము ప్రశంసనీయమైనది. మన మేగి రాజునకుం బ్రీతి
చేయుసాధనాంతర మూహించి చెప్పివత్తము రమ్ము. (రాజుబస కేగుచున్నారు.)

రంగము—రాజుబస.

[రాజుమంత్రి ప్రవేశించుచున్నారు.]

రాజు—మంత్రివరా! కుసుమశెట్టి పత్రిక్యర్తరంబీయ వేగ మేవచ్చునని. సాయంతనంబు కూడపడినది. నా మనంబునం గల విరహంబు దుర్భరంబైనది.

మంత్రి—(తనలో) ఈ రాజు నిష్ఠుర మోహాతిరేకంబునం దనయొడ లెఱుంగ కున్నవాఁడు. నే నేమినీతులం జెప్పిన మనమునకింపుపుట్టింపకున్న రేకదా కోపమువచ్చి తలఁదీయఁగూడఁ బ్రయత్నించును. నేనియ్యెడనుండ కటకేని పోవుటమంచిది. (ప్రకాశముగా) రాజేంద్రా నేఁబోయి చూచివత్తు.

రాజు—అట్లు సేయుము. త్వరగ రమ్ము.

మంత్రి—(చాటుననుండి చూచుచున్నాఁడు.)

రాజు—ఉ. పెంచ్చగు వేడ్కతోడ నిటకేటికివచ్చితి భూజయార్థమై
వచ్చితిఁ బోమ్మ కేకుణను బంగరుబొమ్మనదేల చూచితిన్
గ్రిచ్చర నింటికిం జనక కామిని నేటికి జెంతఁ జేరఁగా
ముచ్చట మీఱఁగోరితిని మోహసముద్రము దాఁటనెట్లకో.

కం. నానమదిగదుక నెయ్యఁపుఁ
జానను వడిఁ గొంచుఁ దాను జను సెడనయ్యో
పూనితమిఁ గవుఁగలింపక
మానిని వనమూరకుంటి మందుఁడనైతిన్.

సీ. గబ్బిగుబ్బలఁ గనియుబ్బిపోయితిఁ గాని నిబ్బరంబుగఁ జూడ నేరనైతి
సోగకన్నులఁ జూచి సోలిపోయితిఁ గాని కోర్కెతీఱఁగముద్దుఁ గోరనైతి
నలివేణిజడఁ గని యబ్రమొందితిఁ గాని తెలివితో నా కోర్కెఁ దెలుపనైతి
నిద్దంపుఁ జెక్కుల నిగనిగల్ గని మెచ్చుకొంటి నేగాని వేఁడుకొనఁగనైతి
ఔర పనిమించె బుద్ధియుఁ బొరఁ దలంచె
మనుఁడుపగ పెంచె మోహము మదిఁ గలంచెఁ
గోర్కెలాదవించె ముద్దియ మూర్ఛ నించె
రామరామ! మదనబాధ కేమిదిక్కు.

మ. నవశాదిక్రియలన్ సురాళినిగడున్ సంతృప్తులంజేయుధ
న్యవరాగ్రేసరులైనవారి కొదవున్నా కేటికిన్ గల్గునీ
భువనాగణ్య సురూపసద్గుణకళాభూతోప మానాంచితో
ద్ధవళాక్షీ మధురాధరామృత మొకింతన్ గ్రోలఁబుణ్యంబిలన్.

ఉ. భామిని సుందరీమణులఁబూత గుణాఢ్యలఁజూతుమే కదా
కాముని పూవుముల్కి వలెఁగాంత తటిల్లతవోలె నిప్పుడీ
భామినిచారు విగ్రహము వాఁడు నామది నేమిసేతు ని
క్కామిని చెంతలేకయును గన్నులఁగట్టిన యట్లుతోఁచెడున్.

కం. తమిఁ గన్నుల కఱవారఁగఁ
గమనీయఁపుఁదానిరూపుఁ గన్గొను సురభా
గ్యము నాకున్నదొ లేదో
ప్రమదారత్నంబువీడి వచ్చితివయయో.

సీ. తన్వీ! నీయధరామృతం బానినంగాక విరహతాపంబేను వీడఁగలనె
కాంతామణీ! నిన్నుఁ గౌఁగలింపకయున్న మన్మథవ్యథలను మాన్పఁగలనె
భామ! నీకుచదుర్గసీమఁ జేరకయున్న మారవికారముల్ మాన్పఁగలనె
చెలి! నీకటాక్షంబుఁ జిలుకకుండినవేగ మదనవేదనల నేమఱువఁగలనె
యింతి! నను బెండ్లియాడనీ వించుకైన
సంశయించెదవేని నీచరణమాన
దేహమునఁ బ్రాణములనిల్పఁ దెఱవులేదు
లీలనాచెట్టఁబట్టుమా నీలవేణి.

మంత్రి—(తనలో) ఆహా! ఈరాజెంత మోహావేశుండయ్యె. ఏమివింత కుసుమసెట్టి కాఁబోలు వచ్చుచున్నట్లున్నది. ఈసంగతిఁ దెలియజేసెదను కాక (ప్రకాశముగ) రాజేంద్రా! కుసుమసెట్టి వచ్చుచున్నాఁడు.

రాజు—మంత్రివరా! వచ్చుచున్నాఁడా! కృతనిశ్చయుండయ్యెఁ గాఁబోలు. ఏమినా పుణ్యము. (కుసుమసెట్టి, సుమతి మొదలగువారు ప్రవేశించుచున్నారు.)

కుసు—కం. నాతోఁ దఱనైరింపుము
నీతులరెవ్వారు లేరునిక్కముగాఁగన్
మాతులరయెడలఁ దగఁజా
పూర్తిల్లు కఠినంబు స్నానమరియాదయ్యెన్గో,

కం. కనుగొంటిని మావారల
ఘనతరసంశయము నొందఁగల్గిరిమీకం
జెనుగొప్పవారి జామా
తను దేఁగల్గుదుమె యంచు ధరణీజానీ.

అటిగాన సన్నిశధంబుల మాకంటె నధికులగు మీకుఁగన్యక నిచ్చుట వలనఁ దప్పులేదని మావారంగీకరించిరి అందుకీ సునీతి శ్రేష్ఠియే సాక్షి. ఇఁక మీరందులఁగూర్చి సంశయింప నక్కఱలేదు. మాయందుఁగోపంబునిల్పి వేయుము.

రాజు—(సందేహముతోఁ దనలో) ఇతఁడునిజముపల్కుచున్నాఁడా? నన్ను దాఁటక లీక సంప్రీతుం జేయందలంచి యిట్లనుచున్నాఁడా? కానిమ్ము మహూర్తంబుం చుమనియెద. అంగీకరించిన వీరికొన్నారని యెంచెదను (ప్రకాశముగా) కుసుమశెట్టీ! ఎపుడు వివాహంబు చేయదలంచి నావు?

కుసు—రాజా! మీయిష్టము వచ్చినప్పుడు. మంచిముహూర్తంబేర్పఱచి చెప్పుఁడు. అప్పుడే చేసెదను.

రాజు—మీగ్రామమున జ్యోతిష్కులెవ్వరైనఁగలరా?

కుసు—దిగంతవిశ్రాంతకీర్తిప్రదుండగు నగ్నిహోత్రి సిద్ధాంతిగారున్నారు.

రాజు—వారినొక్కసారి పిలువనంపుఁడు.

కుసు—మంచిది రాజా! సేవకా సిద్ధాంతిగారి నిటకు రప్పింపుము.

(సేవకుండేగి వెంటఁ గొనివచ్చుచున్నాఁడు.)

రాజు—గీ. ప్రీతిఁబొందంగఁజాల మీవినయపూర్వ
కంబగు నమృత మొలుకు వాక్యములసరణి
నయ్య! మీయన్నరీతిఁ గార్యంబువేగఁ
జేయకున్నను బ్రతియేమి చేయనౌనొ.

కుసు—మీప్రతిజ్ఞానుసారంబుగనే యొనరింపవచ్చును.

రాజు—తిరుగనున్నదా! చేయకమానమనఁడుగదా! కోమట్లచికమకలిట్టివే.

(సిద్ధాంతిప్రవేశించుచున్నాఁడు. శెట్టిలేచుచున్నాఁడు. అందఱునమస్కరించుచున్నారు. సిద్ధాంతి యాశీర్వదించుచున్నాఁడు.)
ఇటుల దయచేయుఁడు.

సిద్ధాంతి—(ఆసీనుఁడగుచున్నాఁడు.) అయ్యా! వర్తమానంబంపిన కారణంబు వాక్రుచ్చినయెంటనే సిరసావహింతు. నాకగ్నిహోత్రిసమయం బైనది,

రాజు—అయ్యా! వివాహముహూర్తంబుంచుఁడు,

సిద్ధాంతి—(పంచాంగంబు చూచి చూచి) అయ్యా! ఇదిగో ప్పవారి వైవాహికముహుర్తములోఁ చెడిని, మాసములో జలవలకుఁ దారాచంద్రబలయుక్తంబగు మహూర్తంబుకానరాదు. అప్పుడు సర్వోత్తమమైన ముహూర్తంబుగలదు. ప్రభవసంవత్సర మాఘశుద్ధవిదియా గురువారము నాడు జామెక్కిన తరువాత మంచిముహూర్తమున్నది.

రాజు—సరే. కుసుమశ్రేష్ఠీ వింటివిగదా! ఇదినీకు సమ్మతమేనా ?

కుసు—సమ్మతి గాక యుండునా ?

రాజు—సమ్మతియేననరాదా ?

కుసు—ఆమాటయే.

రాజు—అబ్బా! తెగింపు మాటలోనైన లేదుగదా!

కుసు—బాగుబాగు. ఇఁక సరిగ నున్నది. ఈలోపున మేముయధేచ్ఛగఁ బ్రియత్నమొనగూర్చుకొనవచ్చును.

రాజు—ఎందులకు ?

కుసు—కార్యనిర్వాహకమునకు. ఎందుకనియెదరేమి ?

రాజు—అనుమానములేకుండ మీరు పల్కుచున్నారని తలంపఁజాల.

కుసు—ఆతురమెక్కుడు గల్గియుంటిరి గానమీకట్లు నేయుండును. మీరుమాయింట విందారగించి మతిపురికి విచ్చేయుఁడు.

సుమ—కుసుమశ్రేష్ఠీ! గొప్పవారితో సంబంధమై పోవుననియా యేమి వారిని విందున కురమ్మనుచున్నావు! ఏలాగైన వారినట్లునిగఁ బడయుతలంపుగల్గినవిం దారగించనీకుము. ఆవైనియ నేకమైనవిందులు గావింపవచ్చును.

గీ. కతికి లేయతకదను సామెతనువినవె ?
మహీపవర ! నీవెఱుఁగనిధర్మములుగలవె ?
గాటులవఘరింపు శుభముగు నయ్యామవకుఁ
మీఱఁగా శక్యమె పితురాచారమనఘ.

(రహస్యముగ) కుసుమశ్రేష్ఠీ! ఎంతమందబుద్ధివోయి? పాముకు నెంతవనియెత్తిం గియుండినను బాలుపోసి పెంచువారుగలరా? మనయింటికిఁదోడ్కొనిపోవను లేమిగో దునో. రాజదృష్టి పడినవాళ్ళు వచ్చినట్లే కౌనందురుగదా. పూర్వము జమదగ్నిమహామునీంద్రునింట విందారగించి కార్తవీర్యార్జునుండాయతికామధేనువుంగోరలేదా? వశిష్ఠునింట నట్లుగాఁదిని విశ్వామిత్రుండాతనినుదఖిం బలాత్కారంబుగఁగొనిపోవ నెంచెఁగదా-

ఇంటఁదిని యిఁటిశాసంబుల లెక్కింప నెంచినట్లు గురునింటఁదిని గురుపత్నినిఁ జెఱఁదుండు కొనిపోయెఁగదా! అట్టివారివంశంబునఁ బుట్టిన యీవరపాలుం డతిపాపాత్ముఁడు. మన మెట్లయిన నీతనిపాఁగఁజంప నెంచవలెఁగాని తిరిగియింటికిఁ గొనిపోవ నూహింప రాదు.

రాజు—(తనలో) ఈసుమతి మాటలను దర్కింప సంబంధము సేయఁదలఁచినట్లుగా నే తోఁచెడిని కానిమ్ము. నెలరోజులుగదా వీరుంచినగడువు ఈముప్పదిరోజులను ముప్పదియుగంబులైతోఁచు. అయిన నేమి సేయఁగలను. అవివాహితయగు కన్య ప్రౌఢయైనయెడ వెంటంగొనిపోవ నే? ఏమిచేయను? బాల కన్యక. జాణతనం బెఱుంగనిది. లేకున్న తండ్రియాజ్ఞ లేకయే తనంతటతానే యీపాటికి మన్మందిరంబున కరుగుదెంచియుండునుగదా?

కుసు—(సుమతి వంక చూచి) నీమాటలు బహుయోగ్యంబులు. రాజాగ్రణీ! ఈతండు నుడివినది నిక్కువమే. నీవల్లుండవగుదువని బహూత్సాహంబుఁ గల్పించుకున్నందుకు నిష్ఫలముగాకుండ నీతండు సదుపాయంబొనర్చె. నేను మిమ్ము వాంఛింపఁగూడదు.

రాజు—మేమిప్పుడే బయలుదేరిమాపురికేగెదము. మంత్రివరా! ఈసిద్ధాంతి గారికిసత్కారంబులఁజేసి పంపివేయుము.

మంత్రి—(బహుమతిఁ గావించుచున్నాఁడు.)

కుసు—అయ్యా మేమనుజ్ఞఁగొనెదము.

రాజు—మంచిది. పోయిరండు.　　(పోమట్లరుగుచున్నారు.)

ఆ. వె. పడతినిచట విడిచిపట్టణం బేగఁగ!
నడువఁగాళ్ళురావు నుడువలేమ
పదము ముందుకీడ్వ మదివెన్కకీడ్చును
వీఁక రథముపై పతాకవోలె.

క. ఎన్నఁడు చూతునో యింకనా
కన్నులపండువు దలిర్పఘనవేణిని హా
యున్నుల మిన్నల నెంతయు
నెన్నికఁగను పుష్పఁబోణినిధవరయానన్.

పోకతప్ప దెట్లుపోవ నేర్తును? ఇచ్చటనున్నను గొంత శాంతిగానుండునుగదా! ఈవీటఁగాంతామతల్లిని విడిచి నే నెట్లు వోనేర్తువాఁడ.

సీ. హావికసిత నీరజాయతలోచనా! హా పూర్ణరాకాసుధాంశువదన!
హామద.కోలంబ కోమలాలకజాల! హామహోరజిత శోభాభగాత్ర!
హా దిగంతేభకుంభాభోగ కుచకుంభ! హాచారుతరుణబింబాధరోష్ఠి!
హాతారకాశకలాంచితరదనాళి! హాదర్పణాభసమ్యక్కపోల!
హాజగన్మోహనాంగి! హాయతనుముల్కి!
హావిలాసవతీమణీ! యతనురాణీ!
నిన్నువిడనాడి పోయెదనన్న మఱవ
కుండుమిాచాలు నాకోర్కెయొండులేదు.

గీ. ఏమిసేయుదు వనితనిన్నెదను మఱవఁ
జాలనీరూపుఁబటము నవేలిఖింపఁ
జేసియెదుటనా సతతంబుఁజేర్చియుంచి
ప్రాణముల్ చిక్కఁబట్టెద బలిమిఁగోడ.

ఈయరణ్యరోదనంబువలనఫలమేమి? ముందుకార్యంబూహించవలయునుగదా. జ్ఞాపకమునకువచ్చిన సముద్రమువలె డెందంబాందోళనంబుఁజెందునుగాని యూరటఁజెందునా? మఱచెదనన్నమఱపురాదుగదా! ఆహాయేమియాసుందరాంగివిలాసము! భళీ! బ్రహ్మసృష్టిలోనట్టి నారీశిరోరత్నమునెందేని చూడనైతినిగదా! వైశ్యకన్యయైననేమి? చివఱకుఁగడజాతి మాతంగకన్యయైననేమి? జాతియాకావలశినది. అట్టిరూపవతిని బెండ్లాడనివానిజన్మవానిలావణ్యము నడవిఁగాచినవెన్నెలగదా? ఛీ నాబ్రతుకెందుకు? ఆతన్వీమణిని బెండ్లాడిక యీభూమిని బాలించుకంటె శరీరంబారామామణి యెడఁగలవిరహంబుచే భ్రమందినను సార్థకమేయగు. మంత్రివరా! మనముపోవుదమా!

మంత్రి—సర్వము సిద్ధముగనున్నవి. సేనలుముందునడచుచున్నవి.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

రంగము—పూర్వపువైశ్యసభ.

[వైశ్యులందఱు నుండ కుసుమసెట్టి సునీతి ప్రవేశించుచున్నారు.]

వైశ్య—ఏమియొనర్చవచ్చినారు?

కుసు—వైశ్యులారా! ఈబాలురు మనకులం బుద్ధరింపఁ బుట్టినవారు. యీసునీతి యుక్తిచే రాజాను విందునకైనరానీయక నమ్మకముఁ గల్గించిరాజమహేంద్రవరంబు

పంపివేసి వచ్చినారము. నెలరోజులుగడు విడిపోయె. ఇప్పుడు మనమందఱము ను గూడి యీసంగతి యోజింపవలె. సునీతీ! అష్టాదశ పట్టణంబులంగల వైశ్య పుంగవులను ధర్మసందేహ విచారణార్థమై యిటకు రమ్మంటినని కమ్మ వ్రాసి యంపుము.

సునీతి—చిత్తము.

కుసు—సునీతీ! నీవు రాజమహేంద్రవరంబేగి యీకార్యంబు కొనసాగకుండ నీతివాక్యంబులఁ జెప్పి యొప్పించిరమ్ము. ఆసమయంబు దాటినది గాన రాజు పశ్చాత్తప్తుండు గావచ్చును. ఊరుజాన్వయ కన్యలను క్షత్రియులు వివాహమాడ నపయశంబగునని నచ్చఁజెప్పిరమ్ము. ఈకార్యము నీవలనఁగాని మఱెవ్వరివలనఁ గాదు.

సునీతి—అట్లనే సేతు.

కుసు—మేమిచ్చట నీధర్మసందేహవిచారణఁ జేయుచుందుము.

సునీతి—చిత్తము. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరస్తు.

# శ్రీ కన్యకా పరమేశ్వరీ విలాసము.

## పంచమాంకము.

రంగము—రాజమహేంద్రవరము.

[రాజుమంత్రి ప్రవేశించుచున్నారు.]

రాజు—మంత్రివరా ! పెనుగొండవదలి వచ్చిన తరువాత దినంబొక యుగంబుగా నున్నదికదా ! కోమటులటక్కరిమాటల కెక్కుడుగ నమ్మివచ్చితినిగదా.

మ. వణిగంభోజముఖీలలామను వెసన్ బ్రస్థానమొప్పారఁగా
వెనువెంటంగొనిరాక సైన్యజనతా విభ్రాంతికృన్మాధురీ
గణనాతీత సుధామయోక్తులకు నిక్కంబాత్మలో నెంచి యిం
తిని నేలా విడనాడి వచ్చితిని! యాత్రేయార్థబింబాననన్.

సీ. తరుణినీయధరామృతము మీఁదియాస నాహారపానాదులఁ గోరనైతి
లేమనీకుచదుర్గసీమనుండెడియాస హర్మ్యసౌధావాస మరయనైతిఁ
గాంత నీపురకాంతి కనకంబుపైయాస ధనముపైవాంఛచే నెనయనైతి
జవ్వని నిన్ గూడు సౌఖ్యంబుపైయాస రాజ్యవైభవములఁ గ్రాలనైతి
నింతినీమీఁది కోర్కెచే నిందుముఖుల
స్వీయకాంతలఁ బట్టాభిషేకమహిషి
యందు నిందాఁక గల ప్రేమ క్రుంగిపోయె
విరహవేదన భరియింపఁదరముగాదు.

(తనలో) ఆహా ! ఇది సభాస్థానము గాఁబోలు. రేబగళ్ళునా కాతరుణీమణి యందుఁగల దృష్టిచే సమస్తము మఱచిపోయియుండిన కతంబున నిట్లనుచుంటినిగాఁబోలును. (ప్రకాశముగా) మంత్రివరా! రాచకార్యములెట్లున్నవి?

మంత్రి—బాగుగ సేయుచున్నది. (తనలో) ఈరాజపారంపర్యంబున విరహాతిరేక బాణాగ్ని చేఁ దేహంబరియుండి రాజ్యకాంత వీడి యున్నాఁడు. ఇట్లయిన రాజ్యంబెవ రక్కునౌ? ఎవఁడు చేసుకున్నది వాఁడనుభవింపఁడా? (ప్రకాశముగా) నీయట్టి దిగంతవిశ్రాంతికీర్తిప్రవిరుండగు సార్వభౌమునకుఁ గులాచారంబుల రూపుమాపి రూపయౌవనలావణ్యాదిగుణ్యంబులకువలసి యొక్కవైశ్యబాలం బరిణయంబుగాఁ గోరుటెంతయుఁ గూడని కార్యము రాజా

మ. పుడమిన్ రాజులు మెత్తురే పురపురంబోక్కంగ నీయాలుబి
డ్డలకార్యాచరణంబొనర్చితని వీటంగల్గువారెంతయుం
బడి చింతింపఁగ నిట్టులాంగనకునై బద్ధానురాగంబుతోఁ
గడుమోహంబునఁ గుందనేల! రవిసంకాశప్రతాపోదయా!

మామాట వినుఁడు.

రాజు—మీరిట్టిమాటలనాడకుఁడు. ఆబాలామణిఁ బెండ్లియాడని జన్మమేల? అట్టి రూపారత్నం బింటనుండినను వంశంబునకు వన్నెవచ్చు. మీరు నాకుఁ బ్రతిమాటలాడకుఁడు.

మంత్రి—అయ్యా! మీకపఖ్యాతివచ్చునని యింతగా ననుచున్నాముగాని వేఱుగాదు. మీరు దూరమాలోచనసేయుఁడు. కాకున్న రాజవంశంబున కపకీర్తి వచ్చు. మీరేమన్న నసరే.

రాజు—ఇట్టివృథావాక్యములఁ బెక్కులనొక్కకుఁడు. నేనాకన్యం బెండ్లియాడకమాన.

మంత్రి—(తనలో) ఈరాజు కేవలము మదోన్మత్తతచే నిట్లాడుచున్నాఁడు. పరస్త్రీలఁ దల్లులుగా మల్లమున నొల్లకఁ గామించిన దోసఁగులు పుట్టునటకు రావణాదులే తార్కాణము. పోనిమ్ము నాకేల నీతిఁ జెప్పితిమి. వినకున్న "అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మశుభాశుభమ్" అను మాటవింటిమిగదా.

నౌకరు—అయ్యా తమదర్శనార్థమై యెవరో వచ్చివేఁచియున్నారు. వాఁడు పెనుగొండలోఁ జూచిన వైశ్యులవలె నున్నారు.

రాజు—గడువు సమీపించుచున్నందున వివాహంబున కరుగుదెమ్మని చెప్పి పోవచ్చిరి గాఁబోలును. నేనును సిద్ధముగనే యున్నాను. సేవకా వెంటనే తోడ్కొని రమ్ము.

నౌకరు—లోపలికిఁ గొనివచ్చుచున్నాఁడు.

వైశ్యు—దండము రాజేంద్రా!

రాజు—ఓహోహో. ఎచ్చట నుండివచ్చుచున్నారు. సేవకా! ఆసనంబుల నిడుము. మఱందులారా! ఆయుత్తమాసనంబుల నలంకరింపుఁడు.

సుమతి—భూధవుల కుచితంబులగు నట్టియుత్తమాసనంబులు మాకేటికి రాజోత్తమా!

మంత్రి—మత్తె. రాజ రాజ వంశమందు రాజిలంగఁ బుట్టియుక్
రాజ రాజ సత్కృపావిరాజ మానవంశ్యులై
రాజ రాజ ధిక్కృతాభి రామవైభ వోల్లస
ద్రాజ రాజ బంధులీరు రాజసం బచింత్యమే?

మారాజుగారికి బావమఱందులై తిరిగదా! రాజ్యమేలను నర్హులే. ఇవేలతగవు? కూర్చుండుడు. (ఆసీనులగుచున్నారు.)

రాజు—మీకందఱికి సేమమే? కన్యకాంబకు భద్రమే? కుసుమసెట్టి సుఖంబుగనున్నవాఁడుగా. పండితులెవ్వచితిరే? రాజోచితంబగు సర్వసన్నాహంబులొనర్చితిరే. నన్నువివాహంబునకుఁ దఱలిరమ్మని కబురుసేయరానోపు.

సుమతి—రాజాగ్రణీ! అందఱకును మీదయవలన క్షేమము. భూవరా! మీకందఱకు శుభంబగుఁగదా!

రాజు—మీదయఁ గడుశుభంబుగనున్నవారము. ఎక్కుడుశుభంబులు మీవలనఁగల్గవలెనని కోరుచున్నాము.

సుమతి—రాజా! మీకులంబు మిగులఁబవిత్రమైనది. మీకులంబునఁబుట్టినవారెల్లఁబుణ్యాత్ములు. చంద్రుండు మీకులంబునకు మొదటివాఁడు. మీవంశంబునఁబురూరవుండుద్భవిల్లి సకలరాజులలో మేటియనంబరఁగె. నహుషుండు సద్గుణంబుల నెల్లరాజుల నతిక్రమించి ప్రసిద్ధినొందె. దేవతలు ప్రార్థింప దేవలోకంబునకేగి యింద్రాధిపత్యంబుఁజేకొనఁబూనె. యయాతియు బూరుండును భరతుఁడు కురువు శంతనుండు మొదలగువారు సకలలోకంబుల నాచంద్రతారార్కము నక్షీణయశంబునొంది మృతులయ్యును సజీవులైయున్నారు. మీకులంబునఁ బాండురాజుదయించి దిగ్విజయంబుసేసి దిక్పాలకాంశలుగల సుపుత్రులంబడసె. అందు ధర్మరాజు సకల ధర్మనిష్ఠాగరిష్ఠుండును నజాతశత్రుండు నాఁ బేరువహించె. అర్జునుండు నారాయణాంశ చేనజేయుండైనిజపరాక్రమంబున శివునిచే గాండీవంబువడసి కృష్ణునకెల్లప్పుడుఁ గుడిబుజమువలెనుండి సవ్యసాచి ధనంజయాది సార్థకనామంబులఁబడసి యఖండవిఖ్యాతినొందె. అట్టిపుణ్యాత్ములవంశంబునఁ బుట్టినసకలపురాణేతిహాసంబులం జదివి వర్ణాశ్రమధర్మంబులఁదప్పకధారుణిఁబాలించునేర్పరులైన మీరేపురాణములందైన వైశ్యులు రాజులును వియ్యంబందిరనివినియుంటిరే,

పూర్వమెవ్వరు నాచరించనినడవళ్లు మనకుఁబోలు నేఁటికనినవారు వినినవారునగరే? యోచింపుఁడు.

రాజు—మంత్రివరా! వీరిధోరణి వినుచున్నావుగదా? అనేకవిధంబులఁబొగడినదానికి తుదకిట్టిది పర్యవసానము.

మంత్రి—వారెందుల కరుగుదెంచిరో తెలియక యిట్లాడఁ బాడిగాదు. వైశ్యవరా! వివాహం బెప్పుడు?

సునీతి—అయ్యా! మీరిట్లుపహాస్యముఁ జేయనగునా?

మంత్రి—ఇచ్చెదమని వాగ్దానమొనర్చి మాఱుమాటలాడఁదగునా?

సునీతి—మ. కలరే భూమిని బాహుజాన్వయునకుం గన్యామణింగూర్చు వై
శ్యులు? రాజన్యులు నవ్వరే యిటులమాకుఁ బ్రేమింపఁ బింబాననల్
లలిఁ బెండ్లాడిన? హాస్యముం బరప నేలా మీకుమాకుం బొత్తుగాఁ
గలమే? నవ్వులకంచు నెంచితిమిగాకన్ ధారుణీవల్లభా.

కులాచారంబులు వదలి తమబాలికల రాజులకిచ్చి వివాహంబొనర్చిన వైశ్యులుగలరా?

రాజు—వీరెట్టియో యోజనఁజేసి దానిం జెడవేయ నిట్లువచ్చిరి? అప్పుడే వెంటం గొనివచ్చిన నింతచిక్కు కలిగియుండదుకదా? వెఱ్ఱిపనిఁజేసితిమి.

మంత్రి—గీ. మీకపగతముకాదు శర్మిష్ఠనినాయ
యాతి పెండ్లాడడే దేవయాన శుక్రి। సుతను

సునీతి—శాపమునొందిన కతన ననుర
కాంతకయ్యెను బాహుజకాంతుఁ డరయ.

మాకన్నియ కేరివలననైన శాపంబుకల్గెనదా!

మంత్రి—గీ. మున్ను ధృతరాష్ట్ర భూపతిముఖ్యులకును
గన్నెనిచ్చిరి మీవారుగారె?

సునీతి—వారు। రాన్పశంసని బాధార్థమై నిరర్థ
కులగుటన్ ధనకాంక్షచే మెలగిరెడి

మేమట్లుధనహీనులముకాము. మాకన్నియనెట్లు మీకీయఁగలారము?

రాజు—వీరీమాటఁ జెప్పనే యిటువచ్చిరి. ఈవైశ్యులపొగరుఁగాంచికన్నియం దెచ్చెద.

మంత్రి—మీరు పలికిన రాజశేఖరా! క్షేమంబుగాదు, ఇప్పుడుమాటలమాటాడఁజనదు,

సునీ—గీ. రాజు పోషించు కతన రాష్ట్రజనములకును
తండ్రియై యొప్పు మాదు హితసెటు పెండ్లి
యాడు? వావివరుసలం బోనాడుకురె?

రాజు—యా! వైనవృపులకు బ్రహ్మచర్యంబె సతము.
మొప శేలయిచ్చెదమంటిరి?

సునీతి—అవ్యక్తులమాటం బాటిసేసి మీరిట్లు పలుకుటతగదు.

మంత్రి—కుసుమసెట్టియే యనె.

సునీతి—కం. ఆతనికిఁ స్వాతంత్ర్యము
మాతన్వి నొసంగ నేరకైనను గలదే?
పైత్రుప్య సేయున కెమా
తాతులసేవలయు నియ్యఁగూడ దొరునకుఁ.

ఆతనికి మాత్రమే గాని మాయందరియనుమతి లేనిది యాతనికి కన్నెయుం జెప్ప నధికారము లేదు. పైగా పెద్దవాఁడు చిత్తచాంచల్యమునుగలదు. ఏమనెనో. మీరు నమ్మవారు. నేనే యాసమయమందచ్చటనుంటినా యిట్టియకార్యం బునకీకొందునా? ఇప్పుడైన నేమిపోయె? మమ్ము వదలివేయుము. మీ విధించిన యపరాధంబిత్తుము.

మంత్రి—మా రాజునకు ధనంబు కొఱంతయే? పిచ్చిమాటలం బల్కకుఁడు.

సునీతి—మేఖుపిలసితవృత్తము. ఈ రాజేంద్రుఁడు హిత మొనరఁగ! మా
యార్యాత్మప్రభును దవసితగతుం
దైరా మామణి నరసి యుపయమం
బూరీకృతమై యొదవె ననుకొనెఁ.

బలాత్కారంబుగఁ గొనెదనన భయంపడి యకాలానుగుణ్యంబుగ నిచ్చెద ననెనఁట.

మంత్రి—మొదట నాడినప్రకారమియ్యక తప్పదు.

సుమ—మీరేమి చేసినను సరే. మేమీకొనునారము గామయ్యా.

రాజు—ఎంత దుండగమునకుసమకట్టిరి! మీద గామాటలచే వింత మోసము కల్గనదికదా!
చూడుఁడు మిమ్మేమి చేసెదనో.

సుమ—మా యవజ్ఞతకు మమ్ము క్షమింపుఁడు.

రాజు—క్షమావృత్తము. మొదట నొసఁగనాఁటు పుప్పలిట్కుంతలిఁ
క్షుద్రమున వని యూహాపోల్కనీమంచువా

డెడరు నిలుతురే డెక్క సామంతులే
వదరుటవలనో దైశ్య నాయుండటంచు

మీరుచెప్పిన ప్రకారము చేతురా! లేదా! చతురాననుఁడిచ్చువరంబు వమ్మైపోయినం బోవచ్చును వజ్రధారమణఁగిపోయినను బోవచ్చు. అగ్నిచల్లఁదనంబూనినను బూనవచ్చును. నాప్రతిజ్ఞమాత్రము నెఱవేఱకమానదు. నేనాకన్యకను వివాహమాడకమానను. మీ లెక్కనా కేమి?

గీ. పాదయుగలంబుచేఁ బాదపంబు శాఖఁ
బట్టి తలక్రిందులుగ వ్రేలఁబడెడు తీతు
వభ్రమిలపైకిఁ బడకుండ నాఁగినాన
టంచుఁదలపోయురీతిఁ దలంచినారె?

మీకాలడ్డమిడిన నీటివరద మానునా? వెఱ్ఱులారా? చెడిపోకుఁడు. దురాలోచనఁ జెప్పినవారు మీకడ్డుపడనేరరు? మీవలనఁ జెడిపోవునది యేమియు లేదు.

సునీతి—తప్పదన్న నేమియనఁగలవారము? ప్రాపంచక సాదృశ్యంబులు మీరెఱుంగని వికలవా? పురాణేతిహాసంబులు మీరెఱుంగరా? లోకానుభవము లేదా? కాపురుషుల చెయ్వులును దత్ఫలంబులు మీరు కనుటలేదా?.

రాజు—ఓరీమూర్ఖ! పైపెచ్చు దూషించుచుంటివా? అసత్యవాదీ! పాపీ! ఛీ మీ మొగంబులు చూడరాదు! సేవకా యీడ్చివేయుము.

సేవకు—అదలించుచున్నాఁడు.

సునీతి—తారతమ్యంబులరయోజింపుము. మేము మీకెట్టియపకారంబును జేసియుండలేదు విస్ఫారణములమాతోఁ గలహించెదరు?

రాజు—ఛీ! నీచా! నీతో నాకుఁ గలహించున నేమి ప్రయోజనమురా! నీ లెక్క నాకేమి! నీవనసెంత! నీ సెట్టియనసెంత! ఈ కార్యమనసెంత! క్షణమాత్రమున మీత్రుళ్ళడఁచి కొంతంగొనివత్తును చూడుము.

సునీతి—అంతదురాగతము మీరేల చేసెదరు. నలుదేవియగు దమయంతినిగోని కిరాతుం డేమయ్యె. ద్రౌపదింగామించి కీచకుం డేమయ్యె. మీకుఁ దెలియదా?

రాజు—మంత్రీ చూచితివా ఆకాపురుషప్రేలాపన? ఇఁక నీకుంతల క్షమియించుట పాటము గాదు. (పండ్లుపటపటఁ గొఱుకుచున్నాఁడు.)

సునీతి—నీతిఁజెప్పినఁ గటంబులదరఁ గన్నులెఱ్ఱఁజేసి కాలభైరవురీతి నతిభయంకరాకారుండై కన్పట్టుచున్నాఁడు.

రాజు—ప్రహరణకలితవృత్తము. పనిఁగొనియిపుడే ప్రహరణ మొనరిం
తును విశులతతిన్ దూర్ణము గాఁగన్
దృఢముక్రియను మీఱిమురడఁ బెద నన్
జెనకఁదలఁచుటన్ జెడుగతి దొరలెన్.

సైన్యాధ్యక్షా!

సై—మహాప్రసాదము రాజేంద్రా!

రాజు—వీరలు నన్ను లక్ష్యంబుసేయకఁ గారులు పేలుచున్నారు. వీరినయఃకలీసంబులఁబంధించి కారాగృహంబుననుంచుఁడు. ఇంతియగాక బలంబుతోఁ జని వైశ్యపురంబుల నాశంబుగావించి తద్వాసులం బరేతరాట్పురంబునకతిధులఁగా నంపికన్యకాంబను బంగారు పల్లకీయందుంచి కొనిరమ్ము. ఇదె ముమ్మాటికినాజ్ఞ. వైశ్యులారా! శుంఠలారా! సత్యహీనులారా! కన్యనిత్తుమని మొదట వాగ్దానం బొనర్చి నమ్మించినన్నంపివేసి దుష్టాలోచనంజేసి తుదకుమొండిచేయి బయటఁ బెట్టవచ్చితిరా? మీ దేహంబుముక్కముక్కలుగఁగోసి కాకగృధ్రంబులకువిందొనర్తు. ఎంతపనిచేసితిరి! మంత్రీ!

పంచచామరము. గజేంద్రగామినిన్ వివాహకం బొనర్తునంచునూ
రుజుల్ సవిస్తరంబుగా నిరూఢిగాఁ జెప్పి యి
ష్టజాధరుల్ వినీతులైనయంబు దప్పుచుండిరే
భుజాబలంబుచూపి గర్వమున్ హరింతు వింతగాన్.

సై—తమయాజ్ఞనిదె నెఱపుచున్నాఁడ. (వైశ్యులకరంబుల బంధించుచున్నాఁడు.)

రాజు—వీరలఁ గారాగృహంబుననుంచుము.

సునీతి—(తనలో) అయ్యో! యీరాజు దారుణకార్యంబొనర్చుచున్నాఁడు. మమ్ముఁగారయింటఁబెట్టైనా మావారుమాజాడఁదెలియక ప్రమత్తులైయుందురు. రాజసైన్యంబేగివారలంగొట్టిచెరసాలంబెట్టి కన్యకంబట్టితెచ్చుకొందురు. (ప్రకాశముగా) రాజోత్తమా! లోకంబున మధ్యవర్తులబ్రహ్మణ్యులు. ఒడయఁడు నడువుమనినరీతిగనుడివితిమేగాని మాస్వకపోలకల్పనలుగావు. మధ్యమమ్ముఁగాసిపరచుటవాసిగాదు! పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమన్నట్లుమామీద నామీయాగ్రహముచూపుటలు? పాపమీతినికింగూడ కడగండ్లువచ్చినవే. నాకుసహాయంబుసేయవచ్చిన యీసంగడీనికిఁ గూడ నాపాట్లే వచ్చినవి!

ఇనుమునకుఁగారు దాఁగలికిపప్పెట్ట పోట్లున్నట్లు వీనికిఁగూడ నిక్కట్టు లొదవినవి.

కం. మావలనఁ గలిగిచెడునది
యావంతయులేదు చేతనైనం జెరలో
మావణి గుప్తమునుంచుము
అవనితను గొనుము రాజ! యదిగూకేలా!

గీ. కీర్తిగాదయ్యా మనుమధ్యవస్తులఁ జెర
పాలఁబెట్టఁగ రాజపంచముఖసర్వ
శాస్త్రవిదులరు మీకుఁగోచరముగాని
ధర్మముండునె యిటుసేయఁగనెభూప.

మమ్ముఁ గరుణించి వదలివేయుము. నోరెత్తిన మొత్తుము. మాదారి మేము పోయెదము.

రాజు—(జాలిఁబూని) చేతఁగానిమాటలనెప్పుడాడకుఁడుపొండు. సైన్యాధ్యక్షుఁడా! మనమేగునంతకుఁ గార్యభంగంబు నొందనీయక వీరికిఁ గాపుగనుండ నిద్దఱుసైనికుల వీరితోఁగూడ బంపుము.

సైన్య—పోయి యిద్దఱినివెంటఁ గొనివచ్చుచున్నాఁడు,

(బంధవిమోచనులఁ జేయుచున్నాఁడు.)

రాజు—సైనికులారా! మీరహోరాత్రంబులు వీరిం గాచి యుండుఁడు. వీరినితరసైన్యులతో మాట్లాడకుండఁజేయుఁడు. అప్రమత్తులరై యుండుఁడు. లేకున్నఁ గార్యభంగ మొనర్తురు సుమా!

సైని—మహాప్రసాదము మహాత్మా! (అని వెంటఁ గొనిపోవుచున్నారు)

(వారిపంక చూచి) అయ్యా! మీరెవ్వరోయేనిమీశ్రేష్ఠిగారితోఁబల్కితేనిమీయాబూరుదక్కనిచ్చువారముగాము. మారాజుగారు కరుణించి మిమ్ములను వదలిపెట్టిరి. మిమ్ముల నిచ్చటనేయుంచుట మంచిదగు. మీపుణ్యము బాగున్నది.

సుమతి—మేమెవరితోడను మాట్లాడువారముగాము.

రాజు—మంత్రీ చూచితివా యీసైన్యులొనరించినపని? ఎన్నఁడు వీరినమ్మఁజనదు. ఎల్లి మనము పయనమైపోవుదము. మీరందఱుతగుసుద్యమముననుండుఁడు. సేన

లవాయత్త వణిపుఁడు.—సైన్యాధ్యక్షా! నీవుముందుగఁ బోయి పెన్గొండపురంబు సేరి కుసుమశెట్టి వివాహోత్సవంబులగు ప్రయత్నంబుల నొనర్చుచుండినసరే. లేకున్న వాతనిని కన్యకాంబను వేఱువేఱు గృహంబులయుంచుము. నీకడ్డుపల్కిన వారినందఱిని బంధించియుంచుము. అట్లుగాని మనమా కన్యకంగొనవీలుండదు. లేకున్న వాకన్యం దాఁచివేయుదురు. అప్పుడు మనము చేయవలయునదేమియుఁ గన్పట్టదు. మేము వచ్చునంత కచ్చటనేయుండుము.

సైన్య—చిత్తము మహాత్మా. (అని పెన్గొండకేగుచున్నాఁడు.)

రాజు—నేనింటికేగెదను. మీరు ప్రయాణసన్నాహంబున నుండుఁడు.

మంత్రి—(సభవారితో) చూచితిరా? ఈరాజుప్రవర్తన. కాముకులకు నీతియెక్కడిది.

గీ. వనితకై యొండుకీర్తి వసుధలోనఁ
గనఁడె యీరాజువారలఁ? గాముకులకుఁ
గీర్తి నశియించు నెబగలార్తి గూరు
నిడుములొదవును బూజ్యమా నిహపరములు.

ఈతండుమత్తుండై యష్టాదశపట్టణంబుల దశాపట్టంబుగావించి పెట్టెశెట్టియు నీశ్వరభక్తియుక్తుండునగు కుసుమశెట్టి నిక్కట్టులం బెట్టికన్యకాంబను బట్టితెచ్చునఁట. చేటుమూడక యెట్లులుండును. ఎన్నిచెప్పినను నామాటలం బెడచెవిం బెట్టఁగానిసద్దు చేయఁడు. నేనేమిసేయఁగలను? ఇటువంటివారి కొలువుఁ గొలుచుటకంటె మడియున్న కబ్బిఱుకుట వాటంబగు.

గీ. వెలఁదిజూదంబుపానంబు వేఁటమొదలు
గాఁగలుగునట్టి వ్యసనముల్ ప్రియనన్తు
లోఁడకూడదటంచు నయోగ్యమంచు
పెద్దలగువారు చెప్పినసద్దినఁడు.

అట్టివాని కేమిచెప్పినను భస్మహవ్యమై పోవు. నైచెప్పునాగరీహముకూడకల్పించినవారమగుదుము.

గీ. చెట్టుచెడుకాలమొనఁగూడఁ బుట్టుఁగుక్క-
మూతిపిండియనా నిజంబుహిమకరుని
వంగసమునకు దుష్కీర్తి వగలువిష్ణు
వజ్రనాభిక్ష్మారాజన్యువలనఁ దుదకు.

ఛీ! యీరాజుం గొలిచియున్నమనకు నిట్టియపకీర్తి యేవచ్చును. ఇట్టివారికి రాజ్యమేల? కామినీలోలుఁడగువారి కిహపరంబులుకీర్తి యాదిగాఁగలవి లభింపవుగదా! నన్నుఁ బ్రయాణోన్ముఖుండనైయుండుమనె. అట్లుచేయకున్న నన్నాజ్ఞపెట్టు. నాకేల! ఎవఁడెంత చేసికొను నంతనుభవించు. కానిమ్ము. సమస్తము దైవాధీనము. "వినాశకాలే విపరీతబుద్ధి" యనుమాట నిజంబయ్యె. (అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీరస్తు.

# శ్రీ కన్యకాపరమేశ్వరీ విలాసము.

## షష్ఠాంకము.

రంగము—వైశ్యసభ.

వైశ్యులందఱు చేరుచున్నారు.

కుసు—మ. వణిగగ్రేసరులార ! చూచితిరె యీవైశ్యాన్వయానోకహం
బున కత్యంతమహాభయంబు వొదవెన్ మూలంబునం బుర్వువు
ట్టినరీతిం గులనాశనంబునకు యీడింభంగంబుగన్ ఘనం
బున శీర్షంబున మొత్తినట్లు మదిభూయిష్ఠమయ్యెంగదా !

గీ. ఘనకముద్ఘోరమద్రిరా ! గాఢరీతి
విరిగిపైఁబడ్డవిధమున శిరముమీద
పిడుగుపడువడువునఁ గడునడలువొడమ
నడుగుతడఁబడు బడలికవొడమునోడల.

సోమి—అయ్యో ! మీరట్లు వగచుటకుఁ గారణమావంతయైన లేదు. మీకువచ్చిన భయం బేమి ! మేమందఱమునుండ మీకేమి ? కార్యము నెమ్మదిగ నాలోచింతము.

కుసు—వైశ్యవరులారా ! రాజమహేంద్రివర పట్టణాధీశుండగు విష్ణువర్ధనాభిఖ్యుండు దిగ్విజయార్థమైవచ్చి మాచే సత్కారంబులంగొని కుదకిట్టి వికటంబగు కోరికఁ గోరె.

వరద—దూరంబుననుంచి మన్ననలఁజేయకఁ జేరువకేలరానిచ్చితిరి. రాజాకన్నునడతా ర్ష్యవరిక్కలౌవందురుగదా. ఎంతవెఱ్ఱిపని యొనర్చితిరి.

కుసు—కన్యకాంబనుగాంచి విరాళిఁజెంది తాళజాలని మోహంబున వివాహంబొనర్చు మని లేకున్న వైశ్యసంతతి నంతకు నంతికంబునకనిచి పంతంబున ననయ్యెంతిం జేకొందుననియూఁ గట్టిపట్టున నున్నవాఁడు.

సమాధి—హరహరా! ఎంతమాట. సర్వమంగళాలయ యగుసర్వమంగళాపరావతార నీకన్యకాంబను గన్నెత్తి చూచుటయే నిరయకారణము. అదిగాక.

మ. వినఁగోఁజూడఁగ నేరమెచ్చటనుఁ బృథ్వీనాథులౌ క్షత్రియుల్
వణిగంభోజముఖీకదంబముల నుద్వాహంచితప్రాప్తిఁగై
కొనుటల్ వింతలుగల్గుచుండెఁ గులముల్ గోత్రంబులుం బోవు ధో
రణిగన్పట్టెడు వైశ్యశేఖర కలిప్రారంభ దంభంబునన్.

కుసు—కావలసినంత ధనమిత్తుమంటిమి. క్షత్రియసుందరులఁదెచ్చి కాన్కగానొసంగెదమంటిమి. వినఁడయ్యె నేమిచేయఁగలము?

వీర—గీ. పిచ్చబట్టెనె కోమటి మచ్చెకంటిఁ
బెండ్లియాడెదనంచు నాభీలపౌరు
షంబుఁ జూపంగ? వాసవిన్ క్షత్రియగ నొ
నర్తుమెభయంపడి నృపుదుర్నయప్రవృత్తి.

ఎంతమాత్రము మదినొల్లము గట్టిగనియ్యమని చెప్పకపోతిరా?

కుసు—చెప్పితిని ప్రయోజనమేమి? అష్టాదశపురవరములంగల వైశ్యశ్రేష్ఠులనందఱిని నష్టమునొందించి నిష్ఠురగతి దాల్చి యష్టాపదయానమందు వాసవాంబ నునిచి గొంపోయెదనని గర్జోలు చేసిపోయినాఁడు.

సోమి—మీరట్లన మాకును వెఱపుఁగల్గుచున్నది. అందులకు మీరేమి ప్రతి చేసితిరి?

కుసు—మే మప్పుడుమాఱుమాటాడినమమ్మందఱినప్పుడేచంపికాంతఁజేకొనియుండును.

వరద—అట్లయిన మీరు తెల్విగనే సంచరించితిరి. ఎట్లు తప్పించుకొంటిరి?

కుసు—కన్నె నిత్తుమని ప్రియపూర్వకముగ నచ్చఁజెప్పి ముహూర్తపుగడువు నెల రోజులునిచి మెల్లఁగా నిజావాసంబునకనిచితిమి. అంతియగాక మనమునీతినిరాజుకడ కంపియుంటిమి.

సోమి—ఎందుకు?

కుసు—ఇట్టి దుర్నయపునడత మంచిదికాదని చెప్పి వివాహవ్యాఘాతంబు కల్పించి రమ్మని.

సోమి—వారువచ్చిరా?

కుసు—ఇంకను రాలేదు.

గీ. క్షత్రియోదిత భీమవాక్ప్రాయభిదురము
మన్మనోఘన కుదర సంపత్తినిపుడు

బిట్టులియఁజేసి నిట్టుల బెట్టిదంపు
బ్రిదులనివిశేష కార్పణ్య మదితగునొకొ.

ఆరాజన్నిట దుర్మార్గంబునకే తలంచియున్నాఁడు. వాఁడు మంచిత్రోవ నుత్సహించువాఁడుగాఁడు.

గీ. ఓగులో నోగుమూఁగునేలాగునైన
బాగులో బాగుసాఁగదే యోగమందు
దెబ్బతగిలినవ్రేలికే తిరిగి దెబ్బ
తగులునా గాదె యిదిసొంత తగులమిలను.

సేవ—అయ్యా! మన సునీతి భటరక్షితుండై రాజమహేంద్రవరము నుండి వచ్చియున్నాఁడు.

కుసు—సరే. రానిమ్ము. (భటులతో సునీతి ప్రవేశించుచున్నాఁడు.)

సునీతి—(కుసుమసెట్టింజూచి కంటఁ దడిపెట్టుకొనుచున్నాఁడు.)

కుసు—(తనలో) వీ రేగినపని నిష్ఫలంబైయుండనోపు. కొసరు వీరికేదో పరాభవముకూడ జరిగినది. మీఁగాలువాపు మొగమే చెప్పునుగదా! కాకున్న నీతనిముఖంబేల చింతాక్రాంతంబైయున్నది. భటులారా! మీరెవ్వరు? ఎందులకువచ్చియుంటిరి? మీరాజెప్పుడువచ్చు? వారికై కనిపెట్టుకొని యుంటిమిగదా? కలిసిరాకపోతిరా?

భటు—అయ్యా! ఈసునీతి మీతో వ్యళీకంబులు పలుకకుండ మమ్ము కాపుఁగా బంపఁగావచ్చినరాజభటులము. మా రాజుగారిపైఁ గొండెములు పలుక వీరినిద్రుంతుము. ఇదిమాపని.

కుసు—(తనలో) ఆహా వీరిపని స్ఫుటమైనదే వీరి నేమరంజేసినంగాని మనపని నెఱవేఱదు. గంగిసెట్టీ! (రహస్యముగా) నీవేగ మనవీట నున్నవారకాంతల నిటకురప్పింపుము. ఆటపాటలచే మా సెలవగునంతవఱకు రాత్రింబగళ్ళు నాహారనిద్రాదుల నేమఱునట్లు వీరినిమరులుకొల్పి మత్తులుఁ జేయుమని చెప్పుము. తక్షణముపొమ్ము.

గంగి—పోవుచున్నాఁడు.

కుసు—భటులారా! మీకొఱకు వంటలనాయత్తపఱపమని మాగంగిసెట్టితోఁ జెప్పియనిచినాఁడ. మీరందఱు సుఖంబుగ నిష్టమువచ్చిన రీతిని మృష్టాన్నంబులారగింపుచుండుఁడు. ఈసునీతి మాతోడ వ్యళీకంబులు నుడువుటకుఁ గారణము లేదు. అందువలనఁ జెడునదియు లేదు. మేమా రాజునకుఁ గన్యనీయుఁదలంపున నేయున్నారము. (వారాంగనలు ప్రవేశించుచున్నారు.)

వారా—దండము. స్వామి!

కుసు—కల్యాణమస్తు. ఏమిటకువచ్చినారు?

వారా—మీయింటఁ బెండ్లిగదా! సమయంబు తెలిసికొనఁగోరివచ్చితిమి. అయ్యా! యీసుందరాంగులెవ్వరు? (భటులవంకఁజూచి) మీసన్నిధానంబున వీరినెన్నండును జూచియుండలేదు వీరిరా రాజులుగసృష్టింపక భటులుగసృష్టించిన నా సురజ్యేష్ఠుని పెద్దతనంబు నింద్యమయ్యెఁగదా. సురలకుఁబెద్దయని చెప్పుటకంటె చిన్నయనుటతగుననితోఁచుచున్నది. అయిననేమి? కుక్షింభరత్వమునకే నౌకరీయైననేమి? రాజుమాత్రము ప్రజలనౌకరుకాఁడా? తప్పులేదు. (హావభావాదుల నిరీక్షించుచున్నారు)

[నాట్యంబుగావించుచున్నారు.]

భీమ—రామయ్యా! ఈ సెట్టియెట్లయినమనరాజునకుఁ గూఁతునీయందలంచియేయున్నాఁడు. మనమీకోమట్ల వెంటనంటియుంటు నేమిలాభము? వారివీట వారితోనుండిననేమి యుండకేమి? ఈ వారాంగనాశిరోమణులఁబోలినవారి మనవీటనెందైనఁ జూచియుంటిమా? మన మొకపనిచేయుట మంచిది.

రామ—అదేమో చెప్పుము. ఇది వృథాకార్యమనే తోఁచుచున్నది.

భీమ—మన మీరేయి కుసుమసెట్టి గంగిసెట్టి వేషంబులఁదాల్చి పురంబునఁదిరుగుదము. ఈ కోమట్లు నిజమనియెంచి మనతో రాజుపైనికొండెములేమైనఁ జెప్పెదరేమో చూచెదము. అట్లయిన వారినిదండింతము. రాజకార్యపరులై మనకువ్యతిరేకముగనుండని చో సుఖముగ నీ వారవనితల యాటపాటల రాత్రి గడుపుదము.

రామ—అట్లఁగావింతము. ఈ సెట్టివలయు రొక్కముసుగూడనడిగిన నిత్తునసెఁగదా! చెరిపదియూప్యంబులఁజేకొని యిష్టానుసారంబుగనుండము. మనకివియేటియిక్కట్టులు స్వర్గమునకేగినను విడియాకులు తప్పవన్నట్లు రాజధానివిడచివచ్చినను నిర్భయంబుగనుండవలదా? ఈవటెనుండి తప్పవుగదా!

భీమ—శ్రేష్ఠిగారూ! మాకు చెరిపదియూప్యంబులఁ గర్పునకిచ్చెదరా? పనిగలిగియుంటిమి.

కుసు—(తనలో) ఇదేసమయము వీరడిగినట్లిచ్చితినా వీనివదలి యావలకేగెదరు కార్యాలోచనఁజేసికొనవచ్చును (ప్రకాశముగా) అట్లనే-అనియిచ్చుచున్నాఁడు. వారకాంతలారా! ఇఁకచాలింపుఁడు.

వార—అయ్యా! శ్రేష్ఠిగారూ! సెలవుగొనెదము. వివాహంబునకుఁ దప్పకమమ్ముఁబిలిపింతురుగా!

కుసు—అట్లనే యొనరింతుము. మంచిదిపోయిరండు.

భటు—వారకాంతలనుద్దేశించి మీ దే గ్రామము?

వార—ఈగ్రామమే? మేము పోయివత్తుము. (పోవుచున్నారు.)

రామ—అయ్యా సెట్టిగారూ! మాకు భోజనసమయమైనది. మేమేగివచ్చెదము.

కుసు—మంచిదిపోయిరండు.

భటు—(సునీతితో) మేముమఱలివచ్చునంతలో మీరేమియు నీసెట్టితో మాట్లాడవలదు సుమా.

సునీ—మాట్లాడను. మాట్లాడను. త్వరగరండు.

రామ—పోవుచున్నారు. (వారిలో) ఈ రేయి నేను కుసుమసెట్టి వేషంబుం దాల్తు భీమయ్యా! నీవు గంగిసెట్టిరూపుం దాల్పుము. మనకువలయుదుస్తుల మన మెఱిఁగిన వారిండ్లకడ సంపాదింతము రమ్ము. అట్లు సేసిన నీకోమట్ల చిత్తవృత్తి నరసినవారమును యథేచ్ఛానుసారముగనున్న వారము నగుదుము.

భీమ—సరే. అట్లనే యొనరింతము. (పోవుచున్నారు)

కుసు—సునీతీ! నీవు చెప్పకయే నీవేగిన పనియొక్క పర్యవసానము నాకుఁ దెలిసినది. అయినఁ జెప్పుము.

సునీతి—ఏమి చెప్పను? అనేకవిధంబుల నాగమేతిహాసపురాణోక్తవచనంబులరీతుల నీతులవేనోళ్ళ సామదానభేదోపాయంబులనొక్కి వాక్రుచ్చితిని గాని నిష్ఫలంబయ్యె. విలయకాలదహనునికైవడి మండిపడి మాకుఁ గాళ్ళేతులకు సంకెలల్ వైచి యంధకారబంధురంబగుఁ గారయింట నుంచుఁడని భటులకుఁ దరవుఁజేసె.

కుసు—ఆహా! ఆవిపత్తునుండి యెట్లు తప్పించుకొంటిరి? నా విషయమై యెంతశ్రమపడితిరోయి?

సునీతి—రాయభారుల దండించుట కూడదని జాలిపుట్టఁగ దుడీనకేం బ్రార్థింప నెట్టకేలకు మీతోడనయుక్తప్రలాపంబులు పలుకకుండ నొట్టుపెట్టించుకొని యీభటుల మాతోడనుండఁబనిచె. ఎల్లుండి రాజియ్యోడకరుగుదెంచు. వివాహంబొనర్చితివా సరే లేకున్న మనలనందఱిమి తరుణిం గొంపోదునని శపథంబొనర్చినాఁడు. అతఁడు తేనేవచ్చునేమో తెలియదు. ఇఁక నాలోచన కేమియున్నది?

కుసు—సభ్యులారా! వింటిరా! ఇఁకఁ గార్యాలోచనకుఁ బ్రయత్నింపుఁడు. ఇప్పుడు మన మొనరింపవలసినదేద్ది?

శా. ఇంద్రాదిః కృతవైభవంబు హరిసంతేభప్రకాండంబుని
స్తంభాంభోనిధి మేఖలావలయ భూసామ్రాజ్య విస్ఫూర్తియుక్
సాంద్రామూల్యవినూత్నరత్నమయ ప్రాసాదౌఘముల్ సుందరుల్
చంద్రిచ్ఛందక జాలమెల్లతులయే సమ్యగ్యశోలక్ష్మికిన్॥
మత్త. ప్రాణమైనఁ బరిత్యజించెదఁ బైదలిన్ సుతరాముభూ ।
జాని కీయఁగ నాదు డెందము సమ్మతింపకయుండెనే
హాని పుట్టఁగనున్న నూరుభవాన్వవేయిలకిత్తు తిన్ ।
ప్రాణికోట్లకుఁ జావుదప్పదు నాకు నేటికిభీతిలన్॥
సీ. కామాంధుఁడై శచికాంతను గామించి నహుషుఁడగస్త్యశాపహతుఁడై ప
దభ్రష్టుఁడై యేహ్యదందశూకాకృతి నొందఁడే మందుఁడై కుందలేదే
శ్రీరాము రాణియౌ సీతామహాదేవియెడ నపచారంబు సెదనుబూని
సౌమిత్రిదోర్భృతశాతాసిచే విరాధుండిల్లఁడేకడుగండడంగి
ఔర! శచ్యావతార నీవారిఁగోరఁ
దీరునాయువు నిజమునందియము లేదు
అనుభవింపక తీఱునే యజానియాజ్ఞ
హరునికైనను మఱి హరిహరులకైన॥

భాస్క—ఇదివఱకుఁ గీర్తివంతులైయున్నారు. ఇప్పుడిట్టియాపద సంభవించె. ధన కాంతుచేఁ గోమటులు క్షత్రియునకుఁ గన్యనిచ్చిరను దుష్కీర్తి మీకురానై యున్నది. ఈయకున్న నిజముగ మనలనందఱిని నొక్కపెట్లునఁజంపి క్రోధావే శంబునఁ గన్యకాంబను జెఱఁగొనిపోవు. మనకు నెదిరించి పోరుసామర్థ్యంబులే దు. వేఱొండురీతి వాఁడొల్లఁడు.

విరూపా—రాజుతోఁగత్తిగట్టి సాధింపలేము, కన్యనీయలేము, కాన

గీ. ప్రాణమానంబులకు హాని పరగుపట్లఁ
బ్రాణమైనఁద్యజించి కాపాడవలెను
మానమును మానధనులకు మఱియు వేఱు
భద్రముండునె వెయ్యేళ్లు బ్రతుకఁగలమె?

కుసు—బాగుగ చెప్పితివి. అదే నాయభిప్రాయము.

భాస్క—రాజు వినక కన్యంగొంపోవ సమకట్టిన మనమందఱమును గన్యతో నగ్నిగుం డంబుల నుఱికవలసియున్నది. కుసుమశెట్టి! యదే నా యభిప్రాయము? కృ తనిశ్చయులైతిరా?

కుసు—నేనైతిని. ఇష్టములేనివారట్లు చెప్పవచ్చును.

వీరి—(తనలో) ఇదేమి నిష్కారణము చావుమనుచున్నాఁడు! ప్రాణముండినబలును కూరఁదిని బ్రతుకవచ్చును. (ప్రకాశముగా) అయ్యా! మేము చచ్చువారము గాము. కంఠంబునఁ బ్రాణములున్న నుప్పమ్ముకుని జీవించెదము. ఒకరింటసేవ రొనర్చి మూడురోజుల కొకతూరి తినినైనఁ బ్రతుకవచ్చును. మేముచావలేము. సాయంత్రమైనది మేమింటికేగెదము.

విరూ—అయ్యో వెడఁగులారా! ఈతనువులు శాశ్వతములుకావు. యదృశ్యం తన్న శ్యంబన్నమాట వినలేదా? కీర్తివిహీనుఁడై వెయ్యేళ్ళు బ్రతుకుటకంటెఁ గీర్తివంతుఁడై మూడుగడియలున్నను జాలును.

(సైన్యాధ్యక్షుండు ప్రవేశించుచున్నాఁడు)

సైన్య—(తనలో) ఈపురియందెచ్చటజూచినను నిశ్శబ్దముగనున్నది. పెండ్లిప్రయత్నం బేమియుఁగనుపించదు. రాజునకు గన్యనీయుతలంపు సెట్టికిలేదనియును బైపెచ్చు యేవిధమో విషమప్రయత్నంబులొనర్చుచున్నట్లు నీపురజనులవలనఁదెలియవచ్చినది. రాజుగారంపిన భటులెందునఁగానరారు. ఱేయికూడ పడినది. రాజు ఈపుదయమునకుసైన్యసమేతుండైవచ్చు. మహారాజునాజ్ఞ నెఱపవలసియున్నదిగదా. కుసుమసెట్టినివాసవాంబను వేలువేలుగృహంబులనుంచి పారిపోకుండఁ గాపు పెట్టవలసియున్నది. సెట్టినిబంధించి తెత్తునరే. ఆమెనెట్లు బంధింపగలను? నిష్ఠురకార్యంబు నాపాల్పడియె. అయిననేమిగాక. సెట్టింబట్టి బంధింతు. కన్యకాంబను గృహమువిడచి యేటకేనికేగకుండ భటులఁగాపుంతును. (ప్రకాశముగా) అజే! సలామ్! మారాజుగారగు విష్ణువర్ధనమహారాజుగారు వచ్చుచున్నారు. మీరెదురేగి కన్యనిచ్చి పాదంబులపైఁబడుఁడు మిమ్ములరక్షించు, లేకున్న బావుతప్పదు.

భాస్క—వినుచున్నారా సైనికునిమాటలు? ఇఁకనాలస్యముంజేయకుఁడు.

కుసు—వైశ్యవరులారా! కీర్తిఁగోరువారు వీరకంకణముల ధరియింపుడు. తక్కినవారు వీడువిడచియెటకేని నాత్మసంరక్షణార్థమై పారిపొండు. లేకున్నమాగతియేమి కునగు. తక్షణమచెప్పుఁడు.

కొంతమంది—అయ్యా! ఇదిగో మేమిప్పుడే మిమ్మువిడనాడిలేచిపోవుచున్నారము. ఎచ్చటికైననేగి చిల్లరదుకాణము పెట్టుకుని బ్రతికెదము. ఈకన్యకాంబమనకుల నాశనంబొనర్ప జన్మించిన మహామారిగాని వేఱుగాదు. కనినందుకుఁ దర్లం

డుశీలాభాగ్యము నొందవలయు నేగాని యనుభవింప మాకేల? ఆకీర్తి మీరేపొం దుఁడు. ఎచ్చటనైనఁ గట్టెలనమ్ముకొని బ్రతికెదము. (అనిచివ్వున లేచిపోవు చున్నారు) ఇదేమికన్నులు గన్పింపవు. కాళ్ళుసాగవు, అయ్యో! దైవయోగము! చావుతప్పించుకొన నెంచినను దప్పునట్లు లేదు. (అనిపోవుచున్నారు.)

కుసు—పోయెదరు వారుపోండు. భాస్కరాచార్యులు గారూ! తక్కిన మేమందఱము వీర కంకణముల ధరియించినారము. (అందరు ధరించుచున్నారు.)

భాస్క—అదే పౌరుషము. ముందుసంగతి నాలోచింపుదుము.

కుసు—గంగిసెట్టీ! మన నగరేశ్వరునాలయము చెంత నగ్నికుండంబులఁ దవ్వించి చింత నిప్పులచేఁ బ్రజ్వరిల్లఁజేయుము.

గంగి—అట్లనే సేసెకు. (అనిపోవుచున్నాఁడు)

కుసు—(వీరావేశంబున) భూమిపై నెవ్వరియు శాశ్వతము గాదు. కీర్తిమాత్రమా క్రమాకల్పస్థాయి. మనజన్మలు బవిత్రితం దవర దేహంబుల ననలునకు నాహుతియొ నర్తము.

భాస్క—ఉ. నీచధరాధినాధునకు నీవిటులోఁబడుకంటె నిద్దియా
లోచన మేలుగాదె ధరలో శిశు లెంతయు వీరులౌచు శౌ
ర్యాచరణంబులఁ జేసిరని యామిహిరాబ్జముగాఁగ మీయశం
బాచితమై దిగంతములందుఁ బ్రకాశముఁ జెందుఁగ్రిందుగన్॥

కుసు—మీమీ స్త్రీలనుగూడ కంకణంబుల ధరియింపఁజేయుఁడు. నేనిదే పోవుచున్నా ను. ప్రాతఃకాలము కుండంబుల కడకువత్తు. కుండంబులఁబడుటకింతయు నామనం బున జంకుకలుగదు. ఈపటిదినము మనయాయుష్కాలంబులకుఁ గడపటిరో జు. దేవతలు పుష్పవృష్టిఁగురియించుచున్నారు.

ఆకాశవాణి—శాబాస్. అదే పౌరుషము. కుసుమశ్రేష్టివంటివీరు లెందునఁ గానరారు.

(అందఱు పైనవలోకించి యచ్చెరువందుచున్నారు.)

అందఱు నిష్క్రమించుచున్నారు.

శ్రీరస్తు.

# శ్రీ కన్యకాపరమేశ్వరీవిలాసము.

## సప్తమాంకము.

రంగము-కుసుమశ్రెట్టిమందిరము.

కుసుమసెట్టి, భార్య, కన్యకాంబ ప్రవేశించుచున్నారు.

కుసు—ఆహా! తరుణీమణీ! మేమందఱముఁ జేసినయోచన వింటివా?

కుసుమాంబ—లేదు. అదెట్టిది? మీ మొగంబుఁ జూడ విన్నదనంబును దైన్యంబునుం గూడ కన్పట్టుచున్నవి.

కుసు—(కన్నులనీరునించి) మనమందఱ మగ్నిగుండంబులఁబడునట్లు వీరకంకణముల ధరించితి. (అని మూర్ఛవోవుచున్నాఁడు)

కన్య—ఏదియో యుపద్రవంబు పొడమినది. నా మూలమునఁ గల్గినదని యెఱుంగుదు. యోగం బిట్లు కాఁదలఁచియేయున్నది. అదివీరెఱుంగక యిట్లు పరిబలవిచారగ్రస్తులగుచున్నారు. (మూర్ఛఁ దేర్చుచున్నది.)

కుసు—శా. ఆహా! దైవమ యెట్లు ద్రోయుదును నేనగ్నిం బ్రియారత్నముం?
బాహుద్వంద్వము చేతఁబట్టి తనయన్ వైశ్వానరజ్వాలలన్
మోహంబింతయు మాని ద్రోయుదు నెటులన్? బుత్త్రిఁ గుండంబులో
స్వాహాయంచును వేల్తునెక్కరణి? దౌర్భాగ్యుండ నైతింగదున్.

ఉ. ఓనగరేశ్వరా! యిటులయుక్తమె సేయఁగ మమ్ము శ్రీపద
ధ్యానుల భక్తియుక్తులను దావక నామకథాసుధారసా
పానుల నిట్లు నిర్దయత వహ్నికి నింధనవర్గమట్లు గుం
డానఁబడంగఁజేయు వికటంబగు ప్రేమను జూపనెంచితే?

శా. అయ్యో దైవమ యెట్టిశాపమిది వైశ్యానీకమున్ సర్వమున్
గయ్యంబింతయుఁ బూనకే శిఖిశిఖోగ్రజ్వాలకుం గట్టఁగా
నెయ్యంబింతయు మీర నాహుతిగ సందేహింపకం గానిటుల్
ప్రియ్యం ద్రోయఁగ నుంటివే ఘటులపాపం బేమి సంధిల్లెనో,

అయ్యో ! బిడ్డా (కౌగలించుకుని) అనేకశపథంబులసల్పి యాగంబులనోనర్చి వ్రతములుపూని పెరిమిన్నిన్నుఁగంటిని.

ఉ. వాసవి! ముద్దుబిడ్డ! హిమవత్తనయా ! వరశక్తిసంపత్ప్రభూ
తా! సుగుణాంబుధీ! వరవిశాలనిరంతర సన్నుతాంచితో
ద్భావసరిజన్మసంకలిత ! పంకజనేత్రి ! విధాత నిన్ను సం
తాపిన కరాంబుయోని భయదజ్వాల దప్పులముంచ నెంచె నే?

భార్య—అనేకనోములునోచి నవమాసములుమోసి నిన్నుఁగంటి. ఒక్కపిల్లవుగిట్టితివని కడుగారాబంబునఁ బెనుచుకొను నిన్నెట్టు వహ్నిపాల్జేతును తల్లీ! ముద్దుబిడ్డా? నీమృదుగాత్రం బగ్నిపాల్జేయుటకా హాయందెన్నికొనెఁ దల్లీ ! మృదుతరంబగు పుష్పశయ్యపై నిదురించు నీమేను దావాగ్నికీలల నెట్లుసహించునమ్మా! ఎంతమాటవినవలసె. ఇంతకుముందు నా మేనుదోఁ అంగియుండిన నిట్టికఠోరవాక్యంబులు నా కర్ణంబులఁ బడ నేరవుగదా. అని గోలుగోలున నేడ్చుచున్నది.

కుసు. శా. కట్టా ! ముద్దులపట్టి ! యో విమలసత్కల్యాణ భాగోదయా !
యెట్టిపట్టున నిర్దయుండవగుచున్ హేతిన్ స్ఫులింగంబులన్
నెట్టన్ జేయుటువచ్చునమ్మ శివురాణింగొల్చి నిన్గంటినీ
చెట్టన్ ద్రోయఁగ నెవ్వరాదురు సుతా ! సీమంతినీరత్నమా !

ఆహా! ఆలుబిడ్డలను గుండంబునం ద్రోచిన పాతకికైన నాకిహపరంబులు గలుగునా ?

భార్య—శా. అమ్మా ! కన్యక ! సర్వసద్గుణకళావ్యాసంగ ! సచ్ఛీల ! నీ
కిమ్మాడ్కిన్ గడుచెట్టలబ్బునని నేనింతైన నెంచంగలే
దమ్మా కుండమునందుఁ బ్రాణములఁ బాయంగన్ విధాత్రుండునీ
నెమ్మోమందున వ్రాసెనే కటకటా ! నీ రేజపత్రేక్షణా!

(కూతురును మూర్ధాఘ్రాణము చేయుచున్నది)

కుసు. ఉ. అకటా యేటికి రాజ్యశంసుఁడిటులత్యాసక్తిచే నీపురీ
నికటాగ్రంబున కట్టెవచ్చె బహుళమాణిక్యాదులన్ సత్కృతుల్
ప్రకటంబౌగతి సత్కరించి మనయావస్త్యంబుఁ జాపంగ నే
టికిఁ దోఁతెంచితి నేల జూచెనిను పెండ్లిన్ జేయుమంచేల నీ
వికటంబౌగతి బాధపెట్టెఁ దుదకప్పిత్తార్చి పాలౌనటుల్.

భార్య—ఆహా ! దైవమా ! నీకంటికి మేము పెద్దగానోచితిమా ! ఇప్పుడు గుండంబున పాపంబునకు వత్తుమని నీతండ్రిచెప్పివచ్చె. తల్లీ యింక నెట్లుమన నేర్చుదాన. ఆ

మ్మా ఎంతపాపిష్టి జన్మమెత్తితిని. ఛీ! నాబ్రతు కెంతదుష్టమైనది. ఎంతపాతకురాలను. నాయట్టి కష్టాత్మురాలిభూమి నెందైనగలదా ? నానోములిట్లాఫలించెనా ? తల్లీ! ఒకసారి ముద్దిమ్మా. నీకగ్నిపాలగుమని విధాతవ్రాసెనా ? కన్నతల్లీ ! ముద్దుబిడ్డా ! పసిదాన! ఇంతచిన్నతనంబుననే నీకింతదురవస్థ యెట్లుతటస్థించెఁదల్లీ ! మానోములిట్లు పరిణమించెనా ? మా చేసినవ్రతము నుగ్రత మనుకొంటిమిగాని యిట్లు వ్యతిరేకమగునని యనుకొనలేదు, నిన్నుఁజూచి యెట్లుభరియించుదాన! అల్లుమోల! నేనుమాత్రముందునా ! ఇకికొంత మేలు ?

(అనిభూమిపై మూర్ఛచేవ్రాలుచున్నది )

కుసు—హా ! తనయా ! కన్యకాంబా ! పట్టీ! నాకడకొక్కసారిరమ్మా. అహా ! నగరేశ్వరా ! యేమిపాప మొనర్చినాము. నాయదృష్టమే నాసెయ్యూరికి బంధువులకు సంప్రాప్తించెఁగా. అయ్యో ! పాపము వారేలయగ్నిపాలయ్యెదరో ! వారి న్నివారింతుఁగాక దైవమా ! మాబ్రతుకులకు సమాప్తంబయ్యెనా ! నగరేశా ! యెట్టివిచిత్రచారిత్రి కల్పించినావు ? (మూర్ఛబోవుచున్నాఁడు)

కన్య—సేదదీర్చుచున్నది.

రంగము—పురవీధి.

(సైన్యాధ్యక్షుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

సైన్యా—ఈవీధిలో నెయ్యెడఁగూర్చుండెదు. ఈమేడయెవ్వరిదో.

ఈదారిని కుసుమసెట్టి గంగిసెట్టిని గూడివచ్చునని పురజనం డనుకొనుచున్నాఁడుగదా వారివప్పుడపట్టి సంకెళ్లువైచి యీగృహంబునఁగల గదియందుంచుదును.

(మార్గస్థుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

అయ్యా మీరెవ్వరు ?

మార్గ—నేను కోమటిని.

సైన్య—ఈమేడ యెవ్వరిది ?

మార్గ—మా పెద్దసెట్టియగు కుసుమశ్రేష్ఠిది.

సైన్య—మేడపై చివరగదిలో కూర్చుండియున్నవారెవరు ?

మార్గ—చూచి మా సెట్టికూతురు. కన్యకాంబ.

సైన్య—(తనలో) సరే. నాయదృష్టము మంచిది. ఈమె నిందుయుంచి యెటుకేని కేగకుండ నియ్యోడ నా యుద్ధపాణినై కాపుందు.

మార్గ—పోవుచున్నాఁడు.

(కుసుమసెట్టి గంగిసెట్టివేషములుధరించి చరించుచున్న రాజభటు
లిద్దఱుప్రవేశించుచున్నారు.)

సైన్య—సేవకా! కాచుకొనియుండుము. ఆవచ్చువారెవరో చూడుము.

సే—కుసుమసెట్టి! గంగిశెట్టివచ్చుచున్నారు.

సైన్య—ధ్వనిచేయకుము. నేనువారినాపుదును, వెంటనే సంకెలల్ దగిలింపుము. వారేమన్నను మానకుము. మాయోపాయంబులు పెక్కునేర్తురు.

సే—సంకెళ్ళను దయారుగ నుంచుచున్నాఁడు.

సైన్య—పట్టుకుని యాపుచున్నాఁడు.

భటు—ఇదేమి. ఇదేమి. సైన్యధ్యక్షా! మమ్మెవ్వరిఁగాభావించుచున్నావు.

సైన్య—మీరెవ్వరోయెఱుంగుదును. సేవకా! సంకెళ్ళువేయుము. అగుడు లేకున్న నీకత్తితో మీప్రాణంబులంగొందు. మీరేమిమాట్లాడవద్దు.

భటు—అయ్యా! మేముకోమట్లముగాము. మీభటులము. రామయ్య భీమయ్య యనువారలము.

సైన్య—చాలుచాలు మోసపుచ్చి పురికంపివేయ రాజునుగాను.

భటు—అయ్యో! ఇదేమి. మనముచెప్పినట్లు చేయుచుండుటలేదనిగాబోలు మనలను బంధించుచున్నాఁడు.

సైని—గదిలోనుంచి తాళమువేయుచున్నాఁడు. (వారనేకవిధంబుల మొఱలిడుచున్నారు.)

గౌరి—కన్యకాంబ నాయనుగ్రహంబున నీకుసుమసెట్టికిఁగల్గినది. పాపమునిష్కారణము నీకాంతామణిఁబట్టి యుండుచోఁబెట్టి కాపుండఁదలచినాఁడు. కుసుమసెట్టి శెట్టి యిక్కట్టు నొందకుండఁ గాపాడితి. కన్యకాంబ విగ్రహంబుదాల్చియున్న నన్నుంజూచి యిక్కరాకుండగు రాజభటుండు కవాటబంధంబుగావించి నాకొఱకిచ్చట ద్వారంబునఁ గాచియుండె నిందుండి సైన్యులుచేయు ప్రయత్నంబునకుభంగంబు గల్గకుండునటులఁజేసి యంతర్ధానంబునొందెదగాక.

సైన్య—అమ్మా! కన్యకాంబగారూ! నాప్రయత్నంబులేకయే నాయదృష్టవశంబున నిద్దుర్గుడఁ జిక్కితిరిగాన నిచ్చటనుండి మీ రెందులకేగకుండ మారాజాగారి యాజ్ఞయైనది. నేనిచ్చటఁ గాచియుండెద. మీరెందులకేగవలదు.

గౌరి—కని యూరకున్నది.

భటు—(తనలో) మేమీవేషంబులఁబూని సుమతివర్తనంబు రహస్యంబునరయఁగోరినందుకు మాకిట్టియాపత్తు వాఁడెమె. దుష్టపరిభవమునుగోల్పినవారి కెట్టియిక్కట్టులైనం బొడముగదా ! రాజుబుత్తెంచి మమ్ములనేమిచేయనున్నాఁడో ! ఎంతప్రార్థించినను యీసైన్యాధ్యక్షుండు వినకున్నాఁడు అయ్యో ! దైవమా ! ఎట్టివిపరీతమును బుట్టించితివి. సుమతికిఁ గాపుండెమన మనకిట్టి దురూహా రొట్లుఁగలిగె. 'బుద్ధిః కర్మానుసారిణీ' యన నిట్టిదేకాఁబోలును.

సైన్య—నేనిచ్చట వీరికిఁగాపుగ నుండెద.

(ఒకనుండి కత్తిఁదీసి చేఁబూని ఘోరాయిచ్చుచున్నాఁడు.)

(లోన గౌరి యంతర్ధానంబగుచున్నది.)

అందఱు నిష్క్రమించుచున్నారు.

## రంగము—కుండస్థలము!

వైశ్యులందఱు చేరుచున్నారు.

కన్య—(తనలో) నాతల్లిదండ్రులు నిన్నటిరేయిమొదలు కన్నీరుమున్నీరుగాఁ ధివిరామంబులేకుండ నేడ్చుచున్నారు. నిజవృత్తాంతంబు దెలిపిమఱియిందుఁబడెదఁ గాక (ప్రకాశముగా) జననీ జనకులారా ! మీరింతగానేల దుఃఖించుచున్నారు. విధి విధిదాట శేరికిశక్యమగు.

తల్లి—నిజముతల్లీ ! ఏమియు కార్యము లేదు కన్నకడుపుగాన దుఃఖంబుఁ బట్టఁజాలకున్నాము-

కన్య—శా. ఏలా బుద్ధి విహీనమానవుల సాదృశ్యంబుగా నీక్రియన్
జాలింబొందెదరింక మన్మథశరాసారాహతాత్ముండునై
బాలన్ సాహసవృత్తిఁ దెండను నృపున్ వైదగ్ధ్యమొప్పన్ మహా
కాలాభీలమదీయ శాపహరి తక్కఁ దంబు ఖండించెదన్ ॥
ఉ॥ మీకుఁ విచారమేల ? బలిమిన్ నృపుసేనలు దగ్గిరితినన్
జేకొనఁబూనవచ్చినఁ బ్రసిద్ధఘనాఘనఘోరనిస్వనా
స్తోకమదీయశాప పటుశుక్రనిసంజ్వరహేతి చేత స్వ
ర్లోకమువారు మెచ్చ భటలోకము భస్మముఁజేతువింతఁగాన్.
చం॥ జ్వలదనలోగ్రకుండమునఁ బ్రాణిచయంబును తూలికర్పణం
బలఘుకిరీయండనర్చి శివు నాత్మపదంబున నిల్పిదేహముల్

వెలయుబవిత్రతంబరఁగ విశ్రుతకీర్తివణిక్కులంబువా
రలకగు నాహిమాంశుమిహిరంబుగ భూజనులెల్ల మెచ్చఁగన్.

తల్లీ! దండ్రి? పగ పనేల? జగతింజావని మనుజుండుగలఁడా? సుజ్ఞానజ్యోతిచే మాయాంధతమసంబునణంచి ఖ్యాతినందుట యుత్తమమగు నీతిగాని తండ్రీ! యిట్లు వింతగఁ జింతించుట కేమికతము? నలపురుకుత్స చంద్ర నుతనందన రంతి దేవగయాంబరీషాదు లుట్టిఁగట్టుకొని యూగుచున్నారా? నాశపథంబువినుఁడు.

శా. కోపాటోపదురాగతుండు జడుడుం గ్రూరుండు దుష్టుఁడునై
పాపాత్ముండగు విష్ణువర్ధన ధరాపాలాధమాంతర్ముఖుం
డీపుణ్యాత్ములనిట్లు నేసెనుగదా హేతిప్రతీకాశమ
చ్ఛాపోక్తిన్ దలమూలు వ్రయ్యలగుచున్ జచ్చున్ విభీతాకృతిన్.

కుసు—తల్లీ! నీకిట్టిబుద్ధులెవ్వరుకఱపిరి? ఇంతవిద్య నెప్పుడు నేర్చితివి? ఇట్టి శేముషీకలాపజాలంబుచేఁ బౌరలుదానవు మాకుదక్కనైతివి గదా.

తల్లి—తల్లీ! నీమాటను మమ్ముఁబ్రాణంబుల నివశులగావించినవి, ఇట్టిబుద్ధియిట్టిచిఱుత బుడుతలయం దెందునుఁగానరాదు మహాద్భుతంబుగనున్నది.

కుసు—అమ్మా! నీవు మర్త్యకన్యవుగావు. మాయాకారంబుననున్న లక్ష్మివో గౌరివో సరస్వతివో శచివోగాని కేవలవైశ్యకన్యకలకేమి? ఇంతవిజ్ఞానమేమి? మృత్యువు సాన్నిధ్యంబున నిర్భీతియు ధైర్యాతిరేకంబును నిశ్చలజ్ఞానవైరాగ్యసంపత్తియు సమర్థ్యులకేగాని మర్త్యమాత్రులకుండఁ గల్గునా?

కన్య—(వైశ్యులంజూచి) విచారింపకుఁడు.

వైశ్య—మేమందఱముం బోయినను నీవుండిన వైశ్యాన్వయంబు నుద్ధరింతువుగదా?

కన్యకాపరమేశ్వరి నిజరూపంబుఁ దాల్చుచున్నది.

(వైశ్యులందఱు నద్భుత మొందుచున్నారు.)

కుసు—అన్నలారా! ఇదేమి? ఫాలాక్షు నిటలాగ్నిస్వరూపం బంగీకరించిన తెలుంగున విష్ణువర్ధనమహారాజుం బోరిగోనవచ్చిన మృత్యుదేవత కరణి వైశ్యాన్వయంబు రొయ్యెడ నాహుతిఁగొనఁదలంచిన మహాశక్తిపలె శుంభనిశుంభాది రాక్షసులఁగ పిమసంగిన భద్రకాళివిధంబునఁ గరవాల ముద్గర ఖడ్గ త్రిశూల శంఖచక్రచాప బాణంబు లెన్మిదికరంబుల రాజిల్ల విభీషణాకృతిగల్గి నిల్చిన యీమె మహాకా

శివయో శక్తియో లేక మాయయో తెలియకున్నది. కన్యకాంబ మాయమై ఒక మహోరూపంబు కన్పట్టుచున్నది. దేవీ ! నమస్కారము.

(అందఱుం గాళ్ళపైఁబడుచున్నారు.)

కన్య—వైశ్యులారా ! నేను భూతంబును గాను. పిశాచంబును గాను. మీయెడ నాకుం గల్గు నభిమానంబుచే నిజరూపంబుఁ దాల్చితిని. ఇఁక నా చరిత్రంబు వినిపింతు వినుఁడు. పూర్వము పితామహలోకంబుపై కుద్దవిడి నరుగుదెంచిన శతజింహ్వాభిధేయ పూర్వదేవుం గనిమనంగించి రమ్మని కాబేరినాజ్ఞాపింప నాతం డొల్లమికిం బంతతనంబునకుం గోపించి విరించి భూలోకంబునం బుట్టుమని శపించె. అతండే యీ కుసుమాఖ్యుండు. అంత జయంతునంపుమని పులోమజనజుండు వేడ నాయుమయు నిరాకరించె, ఆమెకు నిట్టిశాపంబు నే యిచ్చె. ఆమె నేనై జన్మించితి. పాతివ్రత్యదూష్యంబుగాకుండ వజుండు కన్యకామరణంబు ప్రాప్తించునట్లు వరంబొసంగె. ఇది నాకన్యత్వమృతికిం గారణము. అచటఁ గైలాసభూధరంబున సోమకాంతుండను వైశ్యవరుండు శచింగూర్చి తపంబుసల్పి వాసవాంబయను పుత్రికం గాంచె. చిత్రకంఠుండను గంధర్వరాజామెం గాంచి మోహించితినను వివాహంబుఁ గమ్మన నామె యొల్లదయ్యె. అతండు కుపితుండై కువలయంబునం బుట్టి వివాహంబు కాకయే కులంబువారితో నగ్నిం బ్రాణంబులఁ దొఱంగుమని శపించె. అదిమననిరయకారణము. అంత నామరణంబు కనిన గడియలోనఁ దల నూఱువ్రక్కలై ధరంగూలుమని ప్రతిశాపం బిచ్చితి. ఆగంధర్వుఁడే యీ విష్ణువర్ధనమహారాజు. అతండును స్వల్పకాలంబున నీల్గనైయున్నాఁడు. నేను సత్యలోకంబున కేగవలసియున్నది. ఇత్తరి గుండాచఁబడుటకోడి విడిపడి పారిపోయిన వైశ్యులు కులగోత్రంబులరి వేదబాహ్యులై మాంసాశనులై దేశంబున నన్నివాసియుం గానక చరింతురు. ఇష్టపడినవార లీయగ్నిని మృత్యువును బొందక వృద్ధిఁగల్గి వేదోక్తమార్గంబుఁ గల్గి యజనాధ్యయనదానాదికర్మనిరతులై లక్ష్మీపత్రులై రాజమాన్యులై నిరుపమానోద్యోగ నిర్వహణాప్త బిరుదాభిరామ యశోధారేయులై యొప్పెదరు. నేనిఁకఁ గన్యకాపరమేశ్వరీ నామంబున మిమ్మెప్డుఁ బ్రోచుచుందును. నా కతంబున మీకిట్టిదురవస్థ ఘటిల్లించినది గాన వైశ్యకులంబున నిఁక రూపవంతులు లేదనకుందురు గాక. మేనల్లునికిం గన్యనియ్యనివాఁడు నిరయగతుండగు. నన్నుఁ బూజింపనివానికి యశోభాగ్యంబు లుండనేరవు. నా భక్తులందఱు నిరంతరభాగ్యవిఖ్యాతులుగ నెగడెదరు. వైశ్యబాలకులు గడు పూనికతో మహోపకారంబు మీకుఁ గావించిన కతంబున వారిస్మృతవక సమ

స్తకార్యారంభములయందు ముందువారింగొలచి మఱి కార్యముల ప్రారంభింపుచుండుఁడు. లేనిచో విఘ్నంబగు. కలియుగంబున నానాటికి గృషిసాధుపాల్యవృత్తులకు భంగంబుగల్గి వాణిజ్యోద్యోగవృత్తులకుఁ బ్రాధాన్యంబుగలిగి మీకునిరంతరంబు లగ్గగు. సాధుక్తులకు నిహపరంబులకుఁ గొఱంత గలుగనేరదు. మీరెవ్వరు నీగుండంబునఁబడకుఁడు. నాతల్లిదండ్రులు మాత్రము పడక తప్పదు. మీకుశుభంబగు నేను బోయివత్తు. ఇది నిజలోకప్రాప్తి నొందుచున్నదాన. (గుండంబునకుఁ బ్రదక్షిణంబుఁ గావించుచున్నది.)

అగ్నిహోత్రుని స్తుతించుచున్నది.

సీ॥ తేజోమయాయసందీపిత దేవమూర్ధాభిషిక్తాయ తుభ్యంనమోస్తు
సర్వదేవముఖాయ సాధుసంస్తోత్రియ యజవాంచితాయ తుభ్యంనమోస్తు
పావనరూపాయ పవనప్రియాయ మహానుభావాయ తుభ్యంనమోస్తు
పంచభూతాద్యపరిభావనాయ రవిపరిభావనాత్మాయ తుభ్యంనమోస్తు
గీ॥ దివ్యసామర్థ్యయుక్తాయ తేనమోస్తు
దేవతావనమార్గాయ తేనమోస్తు
దీపితానంతసత్వాయ తేనమోస్తు
తీక్ష్ణకీలాకలాపాయ తేనమోస్తు.
సీ॥ వేదసంవేద్యాయ వేదసంభూతాయనైశ్వావరాయ తుభ్యంనమోస్తు
హేమాభదేహాయ సోమాతిసేత్రియ వహ్నిరూపాయ తుభ్యంనమోస్తు
సర్వభోజ్యాయపరిశస్తమూర్తిత్రియభాగభావ్యాయ తుభ్యంనమోస్తు
నిగ్రహానుగ్రహనిరతానుమేయాయ పావకాఖ్యాయ తుభ్యంనమోస్తు
గీ॥ ఆనతావనదీక్షాయ తేనమోస్తు
అర్చితాభీష్టదాయ తుభ్యంనమోస్తు
జ్ఞానిసంతానగమ్యాయ తేనమోస్తు
సంస్తుతామర్త్యకాయ తుభ్యంనమోస్తు.

(అని ప్రదక్షిణంబుసేసి గుండంబునం గూలుచున్నది. తలిదండ్రులుఁ బడుచున్నారు. అగ్నిదేవుండు పడనీక చేతులంబట్టుచున్నాఁడు. ముగ్గురు పుష్పకవిమానంబున నాకాశంబున కేగుచున్నారు. జనులాశ్చర్యమునం జూచుచున్నారు.)

సైన్య—అహా! కలయా యేమి! ఏమి వినోదంబయ్యో! ఈవినోదంబుఁజూచుచుఁ గుండంబులంబడ మఱచితిమి. అగ్నిచల్లారె. మహాద్భుతంబుగ నున్నది. కును సెట్టిభార్య ప్రతిక ముగ్గురుంబోయిరి.

కొడుకు — హా! తండ్రి! హా! జననీ! హా! సోదరీ! మమ్ము విడనాడి గుండానఁగూలితిరా? మమ్మేమిజేసిపోతిరి? సోదరీ! మాకుఁగూడ నిందుఁబడ నిచ్ఛ్యంబ్రసాదింపనైతివా? అన్నలయందుఁ జెల్లెండ్రకుఁ బ్రేమయెక్కుడందురే! మాయందదేది? తల్లిదండ్రులులేని యనాథలం జేసిపోతిరా! జననీజనకులారా! హా! సోదరీమణీ! ఇఁక ప్రియవస్తువులు తెచ్చి యేరికిత్తుము? తల్లిదండ్రులు లేని శిశుజీవంబు వృధగదా! చేతికడది నోటికడది యిడి ప్రేమమీర నాపత్నమయంబులయం దాహారనిద్రలఁ బరిత్యజించి మోహంబునం బెంచుచుఁ దల్లిదండ్రుల ఋణంబుదీర్పశక్యమా! నాసంపాదనఁ దృణమైన ననుభవింపకయె చెల్లితివా! తండ్రీ! అయ్యో చిన్నితమ్ములారా! మీకేదిక్కు? ఛీ! నాబ్రతుకేల కాల్పనా! నేనును బడెదను. (అని పడఁబోయి) యగ్నిదూఁజల్లారె. పడుటకు నామనంబొప్పకున్నది. ఎంతకఠినహృదయము! అటువంటి తల్లిదండ్రులు సోదరి పడినఁ దానుబడుటకు నా డెందంబొప్పకున్నదే. ఎంతటిదైవవశు.

(అని చతికిలఁబడుచున్నాఁడు.)

వైశ్య — విరూపాక్ష సెట్టీ! నీవిట్టిచింతఁబాల్పడుట యుచితమా! కుసుమసెట్టి పోయినను నీవుండుటంజేసి మాకుఁగొంత ధైర్యము కల్గుచున్నది. నీవుమాకిఁక బెద్దసెట్టివై మమ్ముపాలింపుము. ఇంద్రాణి నీసోదరి తండ్రికా బేరి ఇంక నేమికావలె. వారు భూమిపై లేకున్న నుండినవారే. ఎప్పటికైనఁ జావుతప్పనిదేకదా! పార్వకాలిక జీవనంబులు బడయుట కమనుష్యులము గాముకదా! ఎంతమంది తల్లిదండ్రులైరో ఇంక నెంతమంది కానైయున్నారో తెలియదు. ఈప్రపంచక నాటకమందు దైవంబను సూత్రధారుండొనర్చు మాయ జ్ఞానులకుఁ గోచరంబగుచు నేయున్నది. తెరమీదిబొమ్మలవలె నేడుగన్పించుచున్నవాఁడు రేపుగన్పింపడు నిన్నగన్గొన్నవాఁ డీపొద్దునఁ గాన్పింపఁడు. దైవేచ్ఛకు మాటొడ్డఁగలమా? మేమురాజాధిరాజులమనిన మృత్యువు జడియునా? యముని కందఱు సమానులే. నీకునచ్చినకొలఁది గ్గోరంతయును లేదు. నీతండ్రియు సోదరియు వియచ్చరులు. వారిచ్చట నుండువారుకారు. వారు దివంబున కేగుకాలంబు తటస్థిపఁ బోయిరి. నీతల్లిగారును భర్తయర్ధాంగియగుటచేఁ బోకఁదప్పదయ్యె. విచారింపకుము. (ఏదోరణభేరి మ్రోగుచున్నది అందఱువాలకించుచున్నారు)

(రాజు ప్రవేశించుచున్నాఁడు.)

రాజు — (తనలో) నేనిల్లువెడలుతఁజేఁ గాక ఘూకంబులు ద్వారంబునఁ గూయసాగె. గోమాయుఋతంబును వినవచ్చె, సభాస్థానంబునఁ బలలాస్త్రమయరక్తంబు వర్షిం

చె. రాత్రినుప్తిఁజెందినవేళ నొకమహాశక్తి ఘోరాకృతిగల్గి యెన్మిదికరంబుల నసి కృపాణాదుల ధరించి వికటాట్టహాసంబునొనర్చుచు విలయకాలమృత్యుప్రకరణి నచ్చేరి దురాత్మా! వివాహంబునకుఁ బయనంబుగమ్ము. నీకవసానకాలంబాసన్నంబైనది యని కిరీటంబు కాలందన్ని కరవాలంబున శిరంబుఁ దున్రిశ్చవేసినట్లు కలఁగని లేచితి. ఇది యన్నియుంబరికింప నెద్దియో యరిష్టంబగునని యెంచి తనమీదవచ్చిన కల మఱియొకరిని జెందునని యెంచి వాశరంబుచే కుసుమాఖ్యుని కిట్టియాపద కల్గునని యెంచి వైశ్యతనయం బెండ్లాడుకోరిక మనంబునం దీరికలెత్త నరిగ ముహూర్తసమయంబునకు వచ్చితి. వైశ్యాధ్యక్షుండు నూపనా మేడకడకేగి లోఁజూడ నొకచోఁ గుసుమసెట్టి గంగిసెట్టివేషంబులఁ బూనియున్న నాభటులుండిరి. మఱియొకచో వీక్షించిన నందు వైశ్యాధ్యక్షుండుంచిన కన్యకాంబ లేదు. ఇది మహా విచిత్రముగనున్నది. ఈకలకలంబుఁగని యిటకరుదెంచితి.

చ. వెలవెల బాఱెఁబట్టణము విట్కులరుల్ గనుపింపవేమొకో!
పలపలరోదనంబు నలువం గతిమేము వణిజ్జవాలి! వ్యా
కులమెదఁ గల్గుచుండె నిదిగో జననీజనకాళిఁ గూర్చిచిం
తిలుచుందురంతరీతి జగతీస్థలివ్రాలిన వారిఁజూడఁగన్.

చేరి కనుగొనియెద (అనిపోయి) అహో! విలయకాలాఖిల పరేతరాట్పుర నికటస్థ జాజ్వల్యమాన వైతరణీ ప్రవాహసన్నిభంబగు నగ్నికుండంబులు గన్పించెడు. చెంత బాలకులు రోదనంబు సల్పుచున్నారు. ఇదేమొకో! అరసెదఁగాక.

ఉ॥ బాలకులార! యీక్రియ నేపాంథయార్తిని గూరఁగారణం
బేల! కటా ధనద్వ్యధకు నెవ్వరు కారకులిత్తఱిన్ మహా
ఖిల విదిక్త సంజ్వలిత భీమవిభావసుకుండపంక్తు యే
లీలనుగల్గె నూరుజకులీనుఁడ నాకెరుగంగఁ జెప్పవే.

అయ్యా! వెక్కివెక్కి యేల యేడ్చుచున్నారు?

పిరూ—అయ్యా! మీరార్చువారా! తీర్చువారా?

ఉ॥ చండమదాతిరేకుఁడును క్షత్రియగోత్రవ నీకుతార తు
ల్యుండగు విష్ణువర్ధనుఁడు లోలుఁడై సుతవైశ్యకన్యకన్
బెండిలిఁజేయుమంచు వెఱపించుచునుద్ధతిఁ జూపనున్నఁదా
గుండముఁడందు ప్రవేశ్యజనకుండు ప్రియాత్మసుతానుయుక్తుఁడై.

(ఏడ్చుచు) అవిష్ణువర్ధన భూపాలకాధముండు దుష్టాత్ముడు మహాపాపి, వైశ్యకన్యనీయుమని యన్యాయవృత్తిచే నిరపరాధులగు నాతల్లిదండ్రుల సోదరిం గటకటా యగ్నిపాల్జేసె. కన్యకాపరమేశ్వరి శాపంబునం దలనూఱు వ్రయ్యలై భూమి పడియుండెడు.

రాజు—అహో! నావలనఁ గానయ్యెడు దారుణకృత్యంబునకు భీతిలి యీపుణ్యాత్ములగ్నిం బ్రాణంబులందొఱంగిరి. కన్యకాంబయు లోకాంతంబు నొందె. ఇదేమి నా శిరంబు మొత్తినట్లయ్యె.

(అని నేలఁగూలుచున్నాఁడు.)

వైశ్య—ఓహో! వీఁడేకాఁబోలు నాదురాత్ముండగు రాజు. అద్దేవిశాపంబుననే కాఁబోలు హతుండయ్యె. నిజంబుగ నద్దేవి యిందాణియగు మన పుణ్యవశంబున మనయింటఁ బుట్టినది. (అద్దేవింగూర్చి దండంబులొసంగుచున్నారు. రాజశరీరంబును గుండంబునం బడద్రోయుచున్నారు.)

విరూపాక్షుసెట్టి! ఆదురాత్ముండగు భూపాలకాధముండునుం జచ్చె. మనమింటికేగుదము పద. చచ్చినవారితో మనముంబోవగలమా పోదముపద.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

(రాజభటులు నేగుచున్నారు.)

## రంగము—వైశ్యసభ.

### వైశ్యులందఱుఁ జేరుచున్నారు.

విరూపా—వైశ్యవరులారా! ఈవిచిత్రంబు వింటిరా?

వైశ్య—అదేమొ సెలవిండు.

విరూ—నిన్నటిదినంబున నాతల్లిదండ్రులు సోదరీసహితంబుగ దివంబున కేగిరిగదా! రాత్రి నాసోదరి మహాతేజోవిలాసంబు మైగ్రాల వాల్గుకరంబుల శంఖచక్రగదా ఖడ్గంబు లతిశోభాయమానంబులై రాజిల వియచ్చర సుందరీ కదంబంబు లిరుగెలంకుల నూడిగంబులుసేయ త్రిభువనమోహనాకారం బంగీకరించికనులకు మిఱుమిట్లుగొలుప స్వప్నంబున నాయెదుట సాక్షాత్కరించె.

వైశ్య—సాక్షాత్కరించి యేమనియె మహాత్మా? సెలవిమ్ము.

విరూ—అయ్యా! కనుపించి తానీ గ్రామపురోభాగంబున నొక్క దేవతానిర్మాణంబగు నాలయంబునఁ గన్యకాపరమేశ్వరి నా నవతరించితిననియు భక్తిచేఁ బ్రతిదినంబును ధూపదీప నైవేద్య నీరాజనంబులఁ బూజింపుచుండుఁడనియుఁ బ్రతివత్సరంబును శివరాత్రిమొదలుత్సవంబు సేయింపుఁడనియు నాజ్ఞాపించి యంతర్ధానంబయ్యె.

వైశ్య—మనమచ్చటికేగి చూచి వచ్చెదము వత్తురా!

విరూ—మంచిది కనుగొనెదము గాక.

(అందఱునరుగుచున్నారు.)

## రంగము:—కన్యకా పరమేశ్వరి యాలయము.

విరూ—ఇదేమివింత. లక్షోపలక్షలు జనులిచ్చట గుమికూడియున్నారు.

జను—అయ్యా! ఈయాలయంబిచ్చోట నెప్పుడుం జూడగాంచినది లేదు. గడచినరాత్రి మాకందఱికి నిటులనే స్వప్నంబైనది. చూడరాగా నిద్దేవి యిందవతరించి యున్నది.

2 జను. అంధులు, బధిరులు, వికలాంగులు, రోగులు, ననేకులువచ్చి నిద్దేవిందర్శింప వారందఱికి నవరోధంబులు మాని సుఖంబుగ నున్నవారఁట.

విరూ—ఏమి యిద్దేవిమహాత్మ్యము? మనమామె యాజ్ఞానుసారంబుగ నెరవేర్పకున్న మనకు నాయుర్భాగ్యంబు లుండవు నిజము. గంగిసెట్టీ! ప్రతిసంవత్సరంబును శివరాత్రికుత్సవంబు జరుగుననియు వచ్చి వేడుకఁ జూడుఁడనియు మహాజనులందఱు వినఁ జాటింపుము.

గంగి—అట్లనే మహాత్మా! (అని యట్లు చేయుచున్నాఁడు.)

విరూ—(కులస్త్రీలతో లోనికిఁజని శ్రీకన్యకాపరమేశ్వరిని దర్శించి కానుకలర్పించి స్తుతించుచున్నాఁడు.)

### దండకము.

శ్రీమన్మహాదేవదేవేశ్వరీసన్నుతే, సర్వదేవేశ చూడామణీ దివ్యకాంతిచ్ఛటాపూరితాత్మీయపాదాంబుజాతద్వయే, నిర్ద్వయే, దేవి, శక్తిత్రయీనామాలభూతే, కృపాం దేహి, యచ్ఛక్తియుక్త్యా ప్రపంచస్థితింమాధవ, స్సృష్టికృత్యం సదాపద్మభూ,

సంహృతిం పార్వతీశశ్చ కుర్వంతి తత్తావకీన ప్రభావాత్ మాహాత్మ్యముద్యత్సమర్థాన మాదృగ్జనాస్తోతు, మాద్యంతశూన్యే, భజామ్యద్య, తేకీర్తిరద్యాపిలోకైకదీపాయితా, త్వత్ప్రభావో మనోలగ్న ఏవైహ, సర్వత్రకించిన్న వాత్వద్వినా, పంచభూతాత్మికా చంద్రసూర్యప్రకాశోన్నతా త్వం, త్వమేవామరాధీశదిక్పాలపాలీ, సమస్తం త్వయి, త్వం సమస్తే విభాసి, త్వదీయం నజానంతిమూఢా హి, జానంతి తత్త్వం బుధా, స్తవత్ప్ర పాదాబ్జ ఫలప్రాపితా స్తత్తదైశ్వర్యమానం దమపూర్వారుజాభక్తియుక్తా, భవన్నామసంకీర్తనాచ్ఛాకినీ ఢాకినీ భూతమారీపిశాచగ్రహావేశబాధాజ్వరానంత పీడానివృత్తి శ్చిరాయుస్సదారోగ్య సామ్రాజ్యభోగప్రవృత్తి ర్భవేదేవసత్యం, భవద్భక్తసంగస్యసర్వాతిశాయిత్వమేవైతి, శ్రీకన్యకాంబాసమాఖ్యే చిరంపాహినశ్శాశ్వతే తేనమస్తే నమస్తే నమస్తేనమః.

(అందఱు నమస్కరించి పూజాద్రవ్యశేషమును గైకొని దేవళంబు వెలువడుచున్నారు).

[అందఱు నిష్క్రమించుచున్నారు].

## భరతవాక్యము.

### మంగళమహాశ్రీవృత్తము.

ఏలుదురు గావుత మహీంద్రులంజగంబున సమిద్ధతరధర్మగతితోడ
న్మేలొదవుగాతధరణీ సురులకావులకు మేదినికి మేదురసుఖంబుం
గాలమునవర్షమిడుం గావుతంబురందరుండు కాశ్యపినిసస్యములెసంగు
న్బాళివిడనాడుచు శుభంబుంగను దేశములు ప్రాణులకు నాయువులు హెచ్చున్ ॥

---

గద్య — ఇది శ్రీమద్పెండాడపురీనివాస భోగేశ్వరేశ్వరశాశ్వతకరుణాకటాక్ష
వీక్షణ పరిపాదితమృదులకవితాధురంధర భారద్వాజ సగోత్రపవి
త్రాపస్తంబసూత్ర కాల్లకూరికులకలశార్ణవ రాకాకైరవమిత్ర
భోగరాట్కవి కుమారాగ్రేసర సాంబశివరాయ కవివర
ప్రణీతంబగు శ్రీకన్యకాంబా విలాస
ప్రకరణము సర్వము
సమాప్తము.